అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :10 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 12 - సెప్టెంబర్- 2025

## భారత్, మారిషస్ ఒకే కుటుంబం
## ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం

- వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో ప్రధాని మోదీ భేటీ
- ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని



ఢిల్లి : భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ- వాటి కలలు, గమ్యాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని వ్యాఖ్యానించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషన్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్.. ఇండియా కూటమిలో ప్రకంపనలు!



- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్ష కూటమికి ఎదురుదెబ్బ
- ఎన్డీఏ అభ్యర్థికి సంఖ్యాబలం కన్నా 14 ఓట్లు ఎక్కువ
- ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందన్న ఆరోపణలు
- జరిగిందంతా దేశం చూసిందన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- మనస్సాక్షితో ఓటేశారంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు

ఢిల్లి : ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి

# రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!
## ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

- రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలపై సీఆర్పీఎఫ్ తీవ్ర ఆందోళన
- భద్రతా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నారని ఆరోపణ
- ఈ విషయంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసిన కేంద్ర బలగాలు
- రాహుల్ తీరుతో భద్రతకు పెను ముప్పు వాటిల్లుతుందని హెచ్చరిక
- జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నా సమాచారం ఇవ్వడం లేదని వెల్లడి



ఢిల్లి : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల సందర్భంగా భద్రతా నిబంధనలను తరచూ ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం



2లో..

- ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక
- పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం
- అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం
- ఈ నెల 24న 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్'లో పురస్కార ప్రదానం

# నీకు నీతి ఎక్కడిది...
# కేటీఆర్‌పై సీతక్క ఫైర్

- మీ పార్టీలో అప్పుడు చేర్చుకున్న వాళ్లకు ఏం జీన్స్ ఉన్నాయని ప్రశ్నించారు.
- రాజీనామా చేయకుండానే మీ పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారని
- ఫిరాయింపులపై కోర్టుకు వెళ్లే అర్హత మీకు లేదని అన్నారు.



మిగతాది 2లో

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. జీన్స్ అనేది పుట్టుకకు సంబంధించింది అని మరి మీ పార్టీలో అప్పుడు చేర్చుకున్న వాళ్లకు ఏం జీన్స్ ఉన్నాయని ప్రశ్నించారు. నాడు రాజ్యాంగ ఉల్లంఘన చేసి కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న నువ్వు

## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది..
## మంత్రి పొంగులేటి ఫైర్

- 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు.
- కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



హైదరాబాద్,: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మిగతా..2లో

## నిఫ్టీ సరికొత్త మైలురాయి... 25,000 దాటిన సూచీ!

- వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- చరిత్రాత్మక 25,000 మార్కును అధిగమించిన నిఫ్టీ
- అమెరికా టారిఫ్ ల షాక్ నుంచి పూర్తిగా కోలుకున్న సూచీలు
- బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు
- డాలర్‌తో పోలిస్తే బలహీనపడిన రూపాయి... 88.40 వద్ద స్థిరపడ్డ మారకం




ఢిల్లి : భారత స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు కూడా లాభాల జోరును కొనసాగించాయి. గురువారం ట్రేడింగ్‌లో సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా, నిఫ్టీ చరిత్రలో తొలిసారి కీలకమైన 25,000 మైలురాయిని దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. ఉదయం కాస్త బలహీనంగా ప్రారంభమైనప్పటికీ, ఆ తర్వాత పుంజుకుని లాభాల్లోకి మళ్లాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి మిగతా..2లో


## మరోసారి భారీ వర్షాలు.. హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి.



హైదరాబాద్: నగరంలో మరోసారి వర్షం మొదలైంది. ఇవాళ(గురువారం) నగరంలోని పలు చోట్ల ఇప్పటికే కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, సికింద్రాబాద్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్?, ప్యాట్నీ, తార్నాక, ఎల్బీనగర్, పాతబస్తీ ప్రాంతాల్లో వర్షం పడింది. ఉదయం నుంచీ ఉక్కపోత వాతావరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నగరవాసులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించింది. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో మిగతా..2లో

## నేపాల్ టూ ఏపీ.. సహాయక చర్యలు సక్సెస్!



- విమానంలో బయలుదేరిన తెలుగువారు
- వారి ఆనందం చూసి తృప్తి కలుగుతోంది
- మంత్రి నారా లోకేశ్ ట్వీట్?

అమరావతి : మంత్రి నారా లోకేశ్?చొరవతో నేపాల్‌లోని తెలుగువారు ఖాట్మాండు విమానాశ్రయం నుంచి ఏపీకి బయలుదేరారు. ప్రత్యేక విమానంలో 144 ఏపీ వారిని ప్రభుత్వం తీసుకువస్తోంది. అక్కడి నుంచి మొదట ప్రత్యేక విమా నం విశాఖకు చేరుకోనుంది. విశాఖలో 104మందిని, తిరుపతిలో 40 మందిని దించనుంది. ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం చేసింది. విమానాశ్రయంలో తెలుగువారికి స్థానిక ఎమ్మెల్యేలు స్వాగతం పలక నున్నారు. విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. తమను తీసుకు వస్తుండగా విమానంలో తెలుగువారు లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. మిగతా..2లో

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు
## జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

- లిక్కర్ స్కాంలో ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి
- కీలక డాక్యుమెంట్లు బయటపడే అవకాశాలు
- సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు జరుగనున్నట్లు తెలుస్తోంది.



మిగతాది 2లో

అమరావతి : లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాల్లో సోదాలు జరుగనున్నట్లు తెలుస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3-స్నేహా హౌస్, బంజారా హిల్స్-రోడ్ నెంబర్ 2 - సాగర్ సొసైటీ, కాటేదాన్-రాజేంద్రర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్1లో సిట్ సోదాలు జరుగుతున్నాయి. విశాఖలోని వాల్తేర్ రోడ్- వెస్ట్ వింగ్?లో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు. హైదరాబాద్-విశాఖల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నాయి.

ఏకకాలంలో హైదరాబాద్ - విశాఖలో సోదాలు

హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ రోడ్ నెంబర్-3 స్నేహా హౌస్

బంజారా హిల్స్ రోడ్ నెంబర్-2 సాగర్ సొసైటీ

కాటేదాన్ - రాజేంద్రర్ నగర్


ఖైరతాబాద్ కమలాపురి కాలనీ ఫేజ్-1

విశాఖ - వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్

సునీల్ రెడ్డి కంపెనీలు: సునీల్ రెడ్డికి చెందిన 10 కంపెనీలకు చెందిన 5 కార్యాలయాలపై సిట్ దృష్టి సారించింది. ఇందులో సునీల్ రెడ్డి హైదరాబాద్?లోని 8 కంపెనీలకు 4 కార్యాలయాలు, విశాఖలోని రెండు కంపెనీలకు 1 కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు.

ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ గ్రీన్ స్మార్ట్ ఇన్ఫ్రాకాన్ గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ శేఖర్

## నేపాల్‌లో చిక్కుకున్నవారిని సురక్షితంగా తీసుకొస్తాం



- నేపాల్‌లోని తెలుగు వారి కోసం ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- వారి రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశం

అమరావతి : నేపాల్?లో చిక్కుకున్న వారిని తిరిగి స్వస్థలానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈరోజు అనంతపురంలో సూపర్? సిక్స్?-సూపర్? హిట్? కార్యక్రమానికి వెళ్లాల్సిన లోకేశ్?, ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని నేపాల్?లో చిక్కుకున్న వారిని తీసుకువచ్చేందుకు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

మొదటి పేజి తరువాయి

## నిఫ్టీ సరికొత్త మైలురాయి... 25,000 దాటిన సూచీ!

సెన్సెక్స్ 123.58 పాయింట్లు పెరిగి 81,548.73 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 32.40 పాయింట్లు లాభపడి 25,005.50 వద్ద ముగిసింది. రోజులో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్న సెన్సెక్స్, ఒక దశలో 81,642 గరిష్ఠ స్థాయిని తాకింది. కొన్ని రోజుల క్రితం భారత్‌పై అమెరికా అనూహ్యంగా 50 శాతం టారిఫ్‌లు విధించడంతో నిఫ్టీ 24,400 స్థాయికి పడిపోయిన విషయం తెలిసిందే. "ఆ పతనం నుంచి మార్కెట్ క్రమంగా కోలుకుంది. దేశీయ ఆర్థిక వ్యవస్థపై తక్కువ ప్రభావం ఉంటుందన్న అంచనాలు, అమెరికా విధానాలకు భారత ప్రభుత్వం వ్యూహాత్మకంగా స్పందించడం, జీఎస్టీ వంటి కీలక సంస్కరణలు ప్రకటించడం వంటి కారణాలు మార్కెట్ పుంజుకోవడానికి దోహదపడ్డాయి" అని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. సెక్టార్ల వారీగా చూస్తే నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ సూచీలు లాభపడగా, ఆటో, ఐటీ రంగాలు నష్టపోయాయి. సెన్సెక్స్ బాస్కెట్‌లో ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఏషియన్ పెయింట్స్ షేర్లు రాణించాయి. మరోవైపు, ఇన్ఫోసిస్, టైటాన్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి.

### బలహీనపడిన రూపాయి

ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి విలువ క్షీణించింది. డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, మిశ్రమ ఎఫ్ఐఐ ప్రవాహాల కారణంగా రూపాయి 0.35 శాతం బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 88.40 వద్ద ముగిసింది. "అమెరికాలో వెలువడనున్న సీపీఐ ద్రవ్యోల్బణ గణాంకాలు డాలర్, రూపాయి కదలికలపై ప్రభావం చూపవచ్చు. ముడి చమురు ధరలు తక్కువ స్థాయిలో ఉండటం రూపాయికి పాక్షికంగా మద్దతు ఇస్తోంది" అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది తెలిపారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్..
## ఇండియా కూటమిలో ప్రకంపనలు!

ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారితీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. "మనస్సాక్షితో ఓటు వేసిన ఇండియా కూటమి ఎంపీలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ఆయన పేర్కొనడం విపక్షాలను ఇరకాటంలో పడేసింది. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం రాహుల్ గాంధీ వ్యూహాలకు, కూటమి ఐక్యతకు పెద్ద సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## మరోసారి భారీ వర్షాలు..
## హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ కేంద్రం

రహదారులపై నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. యూసఫ్?గూడ, మధురానగర్?, అమీర్?పేట్?, ఎస్ఆర్? నగర్?, ఎర్రగడ్డ, సనత్? నగర్?, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్? పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే నాలుగు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ ఇవాళ (గురువారం) వర్షం కురిసింది. ఆదిలాబాద్?, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్?, నిజామాబాద్?, రాజన్న సిరిసిల్ల, జయశంకర్? భూపాలపల్లి, మహబూబాబాద్?, సిద్దిపేట, మెదక్?, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు
## జగన్ సన్నిహితుడు సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

ఫౌండేషన్ గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్ గ్రీన్ కార్ట్ మీడియా వయోలేటా ఫర్నిచర్స్ గ్రీన్ స్మార్ట్ జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్ గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ ఇలా 10 కంపెనీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ లిమిటెడ్, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలు రన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు చేస్తుండడంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు మధ్యంతర బెయిల్? గడువు ముగియటంతో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో లొంగిపోయారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేసేందుకు మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బెయిల్ గడువు ముగియటంతో ఈ రోజు మిథున్‌రెడ్డి జైలులో లొంగిపోయారు. మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిథున్‌రెడ్డి జులై 20 నుంచి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. 'బిగ్‌బాస్' జాంబియాకు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడ మెటల్, మైనింగ్, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో సుమారు 400 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టారని దర్యాప్తులో బయటపడింది. ఈ డబ్బు హవాలా మార్గాలు, డొల్ల కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సమాచారం. వైఎస్సార్సీపీ హయాంలో ఒక్కో కేసుకు 150 నుంచి 600 రూపాయల వరకు ముడుపులు వసూలు చేసి దాదాపు రూ.3,500 కోట్లు సొంతం చేసుకున్నారని సిట్ తేల్చింది. ఆ మొత్తంలో కొంత స్థిరాస్తి వ్యాపారాలు, ఎన్నికల ఖర్చులు, మరికొంత జాంబియా, దుబాయ్, యూకే, అమెరికాలకు తరలించినట్లు గుర్తించింది. జాంబియాలో ఒక నేత కుటుంబ సంస్థ రాగి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసిందని, అందులో మద్యం ముడుపుల సొమ్ము వాడినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్‌కెసిరెడ్డి, వెంకటేశ్‌నాయుడు తదితరులు జాంబియా, టాంజానియా, జింబాబ్వేల్లో మైనింగ్ ప్రాజెక్టులు ప్లాన్ చేసినట్లు సిట్ కనుగొంది.

## నేపాల్? టూ ఏపీ.. సహాయక చర్యలు సక్సెస్!
### రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీ.. ఉత్తర్వులు జారీ

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్? ట్వీట్?చేశారు. ఖాట్మాండు నుండి విశాఖపట్నం, తిరుపతికి ప్రత్యేక విమానంలో 144 మంది తెలుగువారు చేరుకుంటారని అన్నారు. నేపాల్‌లో ఉన్న తెలుగువారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలు ఫలించాయన్నారు. గత 36 గంటలుగా వారిని క్షేమంగా తీసుకురావడానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. తెలుగువారి ముఖాల్లో కనిపించిన ఆనందం, ఊపిరి పీల్చుకున్న తృప్తి ఈ ప్రయత్నాల విజయాన్ని తెలి యజేస్తున్నాయని లోకేశ్?వెల్లడించారు. ఈ సహాయ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆర్టీజీఎస్, ఎన్ఆర్టీ, ఏపీ భవన్ బృందాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి నిరంతర సేవలతోనే ఈ విమాన ప్రయాణం సాధ్యమైందన్నారు. ఇంకా నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు వారిని ఆదుకోవడానికి ఏపీ భవన్ 24/7 హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంది. ప్రపంచం ఎక్కడ ఉన్నా, మీకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలుస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్' వేదికగా కేటీఆర్‌కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పురస్కారం కేటీఆర్‌కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నీకు నీతి ఎక్కడిది... కేటీఆర్‌పై సీతక్క ఫైర్

ఇవ్వాళ కోర్టుకు వెళుతున్నావా. కేటీఆర్ నీకు నీతి ఎక్కడిది అని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండానే మీ పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారని అన్నారు.

## హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం.. మ్యాన్ హెూల్‌లో పడిపోయిన చిన్నారి.. చివరికి!?

తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిని మీ పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇవ్వలేదా అని అడిగారు. మీకు దమ్మంటే అప్పుడు మీ పార్టీలో జాయిన్ అయి ఇప్పుడు పదవిలో ఉన్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయమను అంటూ సవాల్ చేశారు. ఫిరాయింపులపై కోర్టుకు వెళ్లే అర్హత మీకు లేదని అన్నారు. 2014, 2018లో భయపెట్టి, బెదిరించి టార్చర్ చేసి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీలను మీ పార్టీలోకి తీసుకోలేదా అని నిలదీశారు. యూట్యూబ్‌లు పెట్టుకుని పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించిన మాత్రాన తమకు ఏమీ కాదన్నారు. మీరేం చేశారో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు.

## భారత్, మారిషస్ ఒకే కుటుంబం- ఇకపై లోకల్ కరెన్సీలో వాణిజ్యం

మొదటి పేజి తరువాయి

స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోదీ పేర్కొన్నారు.

### సార్వభౌమాధికారానికి చారిత్రక విజయం!

భారత్ ఎల్లప్పుడూ హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా నిలుస్తుందని చెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోదీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు.

### అత్యున్నత పురస్కారం అందుకున్న మోదీ

రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీకాలంలో భారత్?కు ఆయన రావడం ఇదే తొలిసారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని



సందర్శించనున్నారు. అయితే మోదీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోదీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు.

### ఈ విషయం తెలుసా?

అయితే మారిషస్?లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పంపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను విరాళంగా ఇచ్చింది. 2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఈఎన్‌టీ ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రైనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.

## రాహుల్ గాంధీ గీత దాటుతున్నారు!: ఖర్గేకు లేఖ రాసిన సీఆర్పీఎఫ్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు గురువారం ఒక లేఖ రాసింది. రాహుల్ గాంధీ భద్రత విషయంలో అనుసరించాల్సిన పద్ధతులపై ఇందులో స్పష్టమైన సూచనలు చేసింది. రాహుల్ గాంధీకి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను సీఆర్పీఎఫ్ కల్పిస్తోంది. అత్యంత కట్టుదిట్టమైన ఈ భద్రతా వలయంలో ఉన్నప్పటికీ, ఆయన తన విదేశీ ప్రయాణాల వివరాలను భద్రతా సంస్థలకు ముందుగా తెలియజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అధికార వర్గాలు ఆరోపించాయి. ఇటీవల ఆయన ఇటలీ, వియత్నాం, దుబాయ్, ఖతార్, యూకే, మలేషియా వంటి దేశాల్లో వ్యక్తిగత, రాజకీయ పర్యటనలు చేశారు. ఈ పర్యటనలకు వెళ్లే ముందు ఆయన భద్రతా సిబ్బందికి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. సీఆర్పీఎఫ్‌తో పాటు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కూడా ఈ విషయంపై రాహుల్ గాంధీకి నేరుగా ఒక లేఖ రాసి, దీనిని 'తీవ్రమైన అంశం'గా పరిగణించాలని సూచించింది. 'యెల్లో బుక్' ప్రోటోకాల్ ప్రకారం, ఉన్నత స్థాయి భద్రత పొందే వ్యక్తులు తమ ప్రయాణ వివరాలను, ముఖ్యంగా విదేశీ పర్యటనల షెడ్యూల్‌ను అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) బృందానికి తప్పనిసరిగా అందించాలి. దీనివల్ల ఆయా దేశాల్లో అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడానికి వీలుంటుంది. అయితే రాహుల్ గాంధీ ఈ నిబంధనను పదేపదే ఉల్లంఘిస్తున్నారని, ఇది ఆయన భద్రతా వ్యవస్థను బలహీనపరుస్తుందని సీఆర్పీఎఫ్ తన లేఖలో పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరింది. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దేశంలోని కీలక నేతల్లో ఒకరైన రాహుల్ గాంధీ భద్రత విషయంలో కేంద్ర బలగాలు నేరుగా పార్టీ అధ్యక్షుడికి లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.



ఈ లేఖలపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

## బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుంది.. మంత్రి పొంగులేటి ఫైర్

మొదటి పేజి తరువాయి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి బీసీ విజయోత్సవ బహిరంగ సభ విజయవంతం కోసం జనసమీకరణ ఏర్పాట్లపై చర్చించామని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్లతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. బహుజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

### కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు: బీర్ల ఐలయ్య




గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా ఎందుకు ఇవ్వలేదని తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. ఆలేరు నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని తెలిపారు. ప్రజా పాలనతో, బీర్ల ఫౌండేషన్ సహకారంతో పేదలకు ప్రోత్సాహం ఇస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు పట్టుబట్టలు, పొట్టేలు బహుకరిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ(గురువారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా ఇస్తున్నామని మాటిచ్చారు. 2007లో వర్టూర్ గ్రామంలో దళిత వాడల్లో మాజీ సీఎం కేసీఆర్ పల్లెనిద్ర చేశారని గుర్తుచేశారు. అప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని పేదలకు కేసీఆర్ చెప్పారని.. కానీ తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ధ్వజమెత్తారు. పేదలను కేసీఆర్ నట్టేట ముంచారని మండిపడ్డారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఉండేవని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## సాన్నిహిత్యం పెంచని సాహచర్యం

### ఆంధ్ర పాలకుల కథలి తెలంగాణ వ్యథ-11

తెలుగు భాష సాధించిన ఇంకొక విజయం గురించి చెప్పుకోవడం అవసరం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు మద్రాస్ హైకోర్టులో తెలుగుకు ప్రాచీన భాషగా గుర్తింపు ఇవ్వాలని కేసు వేశాడు. చంద్రబాబుకు భాష మీద చాలా ప్రేమ ఉందని పొరపాటు పడకండి. అది ఎందుకు చేశాడంటే, ప్రతి విషయంలో తమిళులతో ఆంధ్రవారికి పోటీ ఉంటుంది పాత సోదర వైరం ఉండనే ఉందిగా! అప్పటికే 2000 సంవత్సరాల చరిత్ర కలిగిన తమిళ భాషకు ఆ హోదా వచ్చింది మరి. అయితే ఆంధ్ర నాయకులు తెలుగుగా చెప్పుకొని నన్నయను (11వ శతాబ్దం) ఆదికవిగా, అనువదింపబడిన మహాభారతాన్ని మొదటి తెలుగు సాహిత్య గ్రంథంగా కోర్టుకు వివరాలు సమర్పించడంతో వాదనల తర్వాత కోర్టు ఈ కేసును కొట్టివేసింది. నన్నయ్య పుస్తకం వెయ్యేండ్ల కంటే తక్కువ కాలంలో రాసినది అనీ, పైగా అది అనువాదమనీ ఆ కేసు ఓడిపోయాడు బాబు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమయ్యాక కేసీఆర్ ఆ కేసును తిరగదోడి, ప్రమాణాలుగా తెలంగాణలోని సాహిత్యం, 2000 ఏండ్ల నాటి తెలుగు శాసనాలు, పద్య కవితలను సమర్పించడంతో మద్రాస్ హైకోర్టు తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చింది. హోదా వచ్చింది తెలంగాణ తెలుగుకు, ఆంధ్రుల భాషకు కాదు. అసలు ఆంధ్రులు తెలుగు, ఆంధ్రం ఒకే భాష అని కథలల్లి ఉమ్మడి రాష్ట్రాన్ని రాజకీయంగా సాధించారు. కానీ, సామాజిక సమానత్వం గాని, ఈ ప్రాంత సాహిత్యానికి గౌరవం గాని చూపలేదు. తెలుగు సాహిత్యంలో 22 ప్రక్రియల్లో తెలంగాణ కవులు మొట్టమొదటగా కవిత్వం వెలువరించారు. కానీ, ఆంధ్ర సాహిత్య చరిత్రకారులు తెలంగాణ సాహిత్య చరిత్రను అణచివేసి, ఆ 22 ప్రక్రియల్లో ఆంధ్ర కవులే ప్రప్రథమంగా రాశారని అబద్ధాలు రాశారు. అంతేకాదు, ఈ ప్రాంతంలో తెలుగు అసలు పెరగలేదన్నారు. నన్నయ్య ఆదికవి అని చెప్పుకొనే ఆంధ్రభాషకు 1,000 ఏండ్ల చరిత్ర ఉంటే, తెలంగాణ తెలుగు మూడో శతాబ్దానికి పూర్వం నుంచే ప్రజల భాషగా ఉన్నట్టు ఆధారాలున్నాయి. అంతేకాదు, తెలుగులో ఆదికవి నన్నయ్య కాదుబీ ఆయన కంటే 150 ఏండ్లకు ముందే వేములవాడకు చెందిన మల్లియ రేచన 'కవిజనాశ్రయము' అనే గ్రంథాన్ని రచించాడు. కనుక తెలుగు ఆదికవి మల్లియ రేచన అవుతాడు. ఆంధ్రులు నన్నయను గౌరవించదలచుకుంటే వారి భాష ఆంధ్రమే అని ఒప్పుకొని, నన్నయను ఆంధ్ర భాషకు ఆదికవి అని పిలుచుకోవచ్చు. ఆంధ్ర రాజకీయ నాయకులు, చరిత్రకారులు ఇంత వివక్ష చూపుతుంటే వారి ప్రాంతాలకు చెందిన వారి మీడియా-వార్తా పత్రికలు, దూరదర్శన్, యూట్యూబ్ మాధ్యమాలు.. 1956 నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా, 2014 నుంచి స్థానికులకు, స్థానికులతో ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేక శక్తుల లాగానే పనిచేస్తున్నాయి. 2009లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన వెలువడగానే ఖంగుతిన్నారు వీరందరు. మోసపూరిత రాజకీయాలలో భారతరత్న ఇవ్వదగిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, ఆయనకు తగిన సహచరుడైన అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య కలిసి అత్యద్భుతమైన నాటకంతో కాంగ్రెస్ పార్టీ కేంద్ర పెద్దలను బెదిరించి 15 రోజులలోనే కేంద్ర ప్రభుత్వం తాను అత్యున్నత సభ పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను వెనక్కి తీసుకునేట్టు చేయగలిగారు. ఇక తర్వాత ఐదేండ్లు తెలంగాణలో తిష్ఠ వేసుకొని వ్యతిరేక వార్తలు రాసే ఆంధ్ర వారి మాధ్యమాలకు అడ్డూ అదుపూ లేకపోయింది. ఉన్నవీ, లేనివీ వండి వార్చి వడ్డించారు. శ్రీశ్రీ అన్నట్టు విష పుత్రికలు అన్న బిరుదును సార్థకం చేసుకున్నారు. ఈ మాధ్యమాలు 2023 డిసెంబర్ నుంచి ఎలా ప్రవర్తిస్తున్నాయో అందరూ చూస్తున్నారు కాబట్టి, ఇంకా వీటి గురించి ఎక్కువ రాయనక్కర్లేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 'ఇక్కడ బతుకడానికి వచ్చిన వారితో మాకు సమస్యలు లేవు. ప్రాంత వ్యతిరేకులతోనే ఆ సమస్య. 1956 తర్వాత వచ్చినవారిని కూడా 'సెటిలర్స్ అనవద్దు' అని



కొత్త ప్రభుత్వం చాలా హుందాగా ప్రకటించింది. అయితే ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వారిలో ఇక్కడి సమాజం, ప్రాంత సంస్కృతి నచ్చిన వాళ్లూ ఉన్నారు. ఆంధ్ర నాయకుల ప్రభుత్వం మళ్లీ ఇక్కడ రావాలని అనుకుని ఆ రకంగా స్థానిక ప్రభుత్వాన్ని పడదోయాలని చూసేవాళ్లూ ఉన్నారు. అయితే ఈ పరిస్థితిలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండి తెలంగాణకు మంచి చేసిన, చేయాలనే తపన, చేసే ప్రజ్ఞ ఉన్న ప్రతినిధులనే ప్రతి ఎన్నికల్లో ఎన్నుకుంటే 2014 నుంచి 23 దాకా జరిగిన అభివృద్ధిని కొనసాగించవచ్చు. ఆంధ్ర వాళ్లు విశాలాంధ్ర భజన చేస్తున్న రోజుల్లోనే కాక, అంతకుముందు నుంచీ తెలంగాణ ప్రజలకు ఆంధ్రులు అంటే విముఖత ఏర్పడటానికి చాలా బలమైన కారణాలున్నాయి. 1920-30 సంవత్సరాల మధ్యనే తెలంగాణలో వివిధ ప్రాంతాలు చూసి ఆంధ్రులకు ఇక్కడ వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి వంటివి పండించుకోవడానికి అనువైన నల్లరేగడి భూములు కంటపడ్డాయి. కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువుల వల్ల నీటి వసతి సమృద్ధిగా ఉండింది. ఇక వారు తెలంగాణ ప్రాంతంలోని వైరా (ఖమ్మం), నిజాంసాగర్ (నిజామాబాద్), లక్నవరం, పాకాల (వరంగల్), ఘనపూర్ (మెదక్), కడెం (ఆదిలాబాద్) తదితర ప్రాంతాలకు వచ్చి భూములు కొనుక్కొని, ఖాళీగా ఉన్నవి ఆక్రమించి వ్యవసాయం మొదలుపెట్టారు. వీరిలో అత్యధికులు కృష్ణా, గుంటూరు జిల్లా వాసులే. అయితే వలస వచ్చామన్న సోయి లేకుండా స్థానిక ప్రజలతో అహంభావం, ఆధిపత్య ధోరణితో వ్యవహరించారు. వివిధ సందర్భాల్లో ప్రజలను, వారి ఆచారాలను, సంస్కృతి, భాషను అవహేళన చేయడంతో తెలంగాణ ప్రజలకు ఆంధ్ర వారి మీద మంచి అభిప్రాయం ఏర్పడలేదు. ఇక్కడి స్థానిక రైతులకు వ్యవసాయం చేయడం రాదని, వారు మంచి భాష మాట్లాడరని, తెలంగాణ వారంతా తెలివి తక్కువవారు, బద్ధకస్తులు, సోమరిపోతులు, తాగుబోతులని నోటికి వచ్చినట్టు మాట్లాడేసరికి ఆంధ్ర వారి మీద ఏ మాత్రం మంచి అభిప్రాయం కలిగే అవకాశం లేకుండా పోయింది. అప్పటిదాకా వందల సంవత్సరాల పాటు భారతదేశంలోని ఇతర ప్రాంతాల వారు వేలల్లో ఇక్కడికి వచ్చి స్థిరపడినా, వారు స్థానిక ప్రజలతో స్నేహంగా మెలిగారే తప్ప, ఎవరూ ఆంధ్ర వారిలాగా ప్రవర్తించలేదు. వీరు మాత్రం ఒక్క శాతం కూడా తెలంగాణ సంస్కృతిలో కలవకపోగా, నిరంతరం హేళన చేస్తూనే ఇక్కడ తిండి తిన్నారు, ఇక్కడి గాలి పీల్చారు, ఇక్కడే బతుకుదెరువు తెల్లార్చుకున్నారు. ఇక్కడి పండుగలలో స్థానికులతో కలువకపోగా వారి నివాసాలు కూడా వీరికి దూరంగా గుంటూరు పల్లెలని, రెడ్డిగూడెంలని ఏర్పాటు చేసుకొని బతికారు. ఈ అనాదరం, ఒంటెత్తు గుణాలు, వారిపై స్థానికులలో వ్యతిరేకతను బలంగా పెంచాయి. కొన్ని కారణాల వల్ల ఉస్మానియా యూనివర్సిటీలో చదువలేని విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీలో డిగ్రీ కోర్సులు ప్రవేశం ఇవ్వాలని వైస్ ఛాన్సలర్ కట్టమంచి రామలింగారెడ్డిని అభ్యర్థించగా, ఆయన 'నిజాం రాష్ట్రం నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రవేశం ఇవ్వను' అని నిరాకరించాడు. ఆ విద్యార్థులకు నాగపూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆదరించి నాగ్‌పూర్, జబల్‌పూర్ కాలేజీల్లో సీట్లు ఇచ్చాడు. వారిలో తెలంగాణ ముఖ్యమంత్రిగా, భారతదేశ ప్రధానమంత్రిగా అత్యుత్తమ పాలన అందించిన పీవీ నరసింహారావు గారు కూడా ఉన్నారు. ఇదీ ఆంధ్ర 'సోదరుల' ప్రేమ తెలంగాణ వారి మీద! అంతేకాదు, రజాకార్ల బాధ పడలేని కొన్ని కుటుంబాలు సరిహద్దు ప్రాంతాలైన ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లాయి. సోలాపూర్, నాగ్‌పూర్, బొంబాయి, పుణె మొదలైన మహారాష్ట్రలోని పట్టణాలకు, కిందవైపు విజయవాడ, గుంటూరు, కృష్ణా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు ఇంకొందరు వెళ్లారు. కా నీ, వీరికి ఎదురైన అనుభవాలు ఘోరమైనవి. ఇం టి అద్దెలు పెంచేసి, పాలు, పెరుగు ధరలు పెంచేసి వారిని దోచుకున్నారు. అద్దెకున్న వారి నగలను, వస్తువులను దోచుకున్నారు. దాస్తామని చెప్పి తీసుకొని తిరిగివ్వలేదు. నైజాం ప్రజలు సంపన్నులని హోటళ్లలో, లాడ్జీలలో ధరలన్నీ పెంచేశారు. కానీ, మహారాష్ట్ర వైపు వెళ్లినవారిని అక్కడి ప్రజలు ఆదరించి, రూములు ఫ్రీగా ఇచ్చి, వారిని సొంత మనుషుల్లా చూసుకున్నారు. హైదరాబాద్‌లో పరిస్థితులు చక్కబడ్డాక తిరిగి వచ్చిన కుటుంబాలు వారి అనుభవాలు కథలుగా చెప్తుంటే మహారాష్ట్ర ప్రజల మానవీయతకు మురిసిపోయినవారు, ఆంధ్రుల ప్రవర్తనకు నిర్ఘాంతపోయారు. ఇదీ ఆంధ్ర వారి మంచితనం వేరే వారి పట్ల! ఇట్లా ఆంధ్ర వారి సంస్కారం కొద్ది కొద్దిగా రుచి చూసి వారితో ఒకే రాష్ట్రంగా కలిసి బతుకటానికి తెలంగాణ ప్రజలు చాలా భయపడ్డారు, వ్యతిరేకించారు. వారి భయాలు 57 ఏండ్ల ఏడు నెల ల్లో బలపడ్డాయే కానీ ఏ మాత్రం వారి పట్ల సౌహార్ద్రత పెంచుకోవడానికి వీలుపడలేదు. ఆంధ్ర రాజకీయ నాయకులు గాని, తెలంగాణకు ఉద్యోగాల వల్ల, వ్యాపారాల కోసం వలస వచ్చిన జనాలు గాని తమ పట్ల తెలంగాణ సామాన్య ప్రజలకు కలిగిన ఏహ్యాభావం తగ్గించుకోవాలని ఏ మాత్రం ప్రయత్నించలేదు. రాజధాని కట్టుకునే చేవలేక, ఆర్థికంగా రాష్ట్రాన్ని బలపరుచుకునే సత్తా లేక కలవడం కోసం నాటకాలాడి, కలిశాక వాళ్ల నిజస్వరూపం చూపిన వీరి మీద ఎప్పటికీ తెలంగాణలో మంచి అభిప్రాయం కలుగదు. (ద వాంక్విష్డ్ కేమ్ అండ్ యాక్టెడ్ యాజ్ విక్టర్స్) ఓడిపోయి వచ్చినవాళ్లు విజేతల్లా ప్రవర్తించారు. కలవడానికి ఎన్ని నాటకాలు ఆడారో వచ్చే వ్యాసంలో!

# ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బోయిన్ పల్లి హాస్మంత్ పేట్ లోని ప్రభుత్వ పాఠశాలలో 22న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహింస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తలపెట్టగా స్థానిక కార్పోరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పాల్గొంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం తో పాటు ఈనెల 26వ తేదీన ఎంఎంఆర్ గార్డెన్ లో ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయసు పైబడిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోయినపల్లి 119 డివిజన్లో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వీరనారి చిట్యాల ఐలమ్మ కు విప్లవ జోహార్లు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** మండల కేంద్రమైన స్థానిక రామిశెట్టి పుల్లయ్య భవనం నందు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎర్రుపాలెం గ్రామ శాఖ కార్యదర్శి దూదిగం బసవయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ రైతాంగ విప్లవానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆనాటి దొరలు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఆమెను అణగదొక్కే ప్రయత్నం చేశారు. కానీ కమ్యూనిస్టుల సహాయంతో ఐలమ్మ దొరల అనుచరులను రోకటి తబండతో తరిమి తరిమి కొట్టింది. అదే తెలంగాణ సాయుధ పోరాటానికి నాందిపలికింది. బలహీనుల చేత కర్ర పట్టించిన ఈ వీర నారి 1985లో40 సంవత్సరాల క్రితం కన్నుమూసినా, ఆమె పోరాట స్ఫూర్తి ఇంకా ప్రజల్లో జ్వలిస్తుందన్నారు.కాని తెలంగాణ సాయుధ పోరాటం తో సంబంధం లేని ఆరెస్సెస్, బీజేపీ వంటి కుట్టిల శక్తులు ఈ మహోన్నత ఉద్యమాన్ని నీరుగార్చి,మతాలకు అంటగట్టి కించపరచడం వంటి దిగజారు రాజకీయాలకు తెర లేపేరన్నారు.రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గామాసు జోగయ్య షేక్ నాగుల మీరా, నాగులవంచ వెంకటరామయ్య, కుర్ర వెంకటరామయ్య, రాములు ఆశీర్వాదం, జనార్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాబు రెడ్డి, తదితర్లు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళి అర్పించారు.

# తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల త్యాగం మరువలేనిది

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల బరిలో ఉంటా

ఎన్నికల సమయానికి 5 లక్షల నుండి 8 లక్షల మందిని కలుస్తా

బిఆర్ఎస్ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగేంద్ర అసోసియేట్స్ చైర్మన్ రాజేందర్ గౌడ్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల త్యాగం మరువలేనిదని బిఆర్ఎస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగేంద్ర అసోసియేట్స్ చైర్మన్ నాగేందర్ గౌడ్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నాగేంద్ర అసోసియేట్స్ చైర్మన్ రాజేందర్ గౌడ్ నాగేంద్ర అసోసియేట్స్ కార్యాలయం నుండి అమరవీరుల స్తూపం దగ్గరకు తమ అనుచరులతో వెళ్లి అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేందర్ గౌడ్ మీడియా ముఖంగా మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ గ్లాడియేట్ ఎన్నికల బరిలో కచ్చితంగా ఉంటానని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్నగర్, హైదరాబాద్ లలో ఉన్న గ్రాడ్యుయేట్స్ ను ఎన్నికల సమయం నాటికి సుమారు 5 లక్షల నుండి 8 లక్షల మందిని స్వయంగా కలిసి వారి గురించి తెలుసుకుంటానని అన్నారు. గతంలో భవిష్యత్తులో సమాజ హితం కోసమే పని చేస్తానని అన్నారు. మేధావులను కలిసి వారి సలహాలు తీసుకొని గ్రాడియట్స్ ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తిని, భవిష్యత్తులో గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ వచ్చింది ఒకటైతే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలా అభివృద్ధి చందాలో ఆలోచించాలని అన్నారు.

# నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరుపై సమీక్ష






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమబద్దీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్దీకరణ ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు అండగా అధికార యంత్రాంగం








నాళాలు కబ్జా చేసి వాటిపై వాటర్ ప్లాంట్ ఏర్పాటు.

పట్టించుకునే పరిస్థితి లేదంటూ స్థానికులు ఆందోళన.

**అక్షర విజేత ఖమ్మం:-** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద ఎక్కువ కావడంతో దిగువ ప్రాంతానికి వరద నీరు చేరి ఇల్లు కోతకు గురవుతున్నాయి ఎన్నో మార్లు అధికారులకు వారి గోడు చెప్పుకున్న వినిపించుకునే పరిస్థితి లేదంటూ బాధితులు ఆవేదన. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 58వ డివిజన్ లోని దొరన్న కాలనీలో వరుసగా కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి ఆ ప్రవాహం ఇండ్ల మీదకి రావడంతో ఇంటి పునాదుల మట్టి కొట్టుకుపోయి పునాదులు కోతకు గురవుతున్నాయయి,అయితే ఎన్ని మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదు పైనుంచి వర్షపు నీరు నాళాల ద్వారా ఒంపుకు ప్రవహించడంతో అక్కడి ఇండ్లు కోతకు గరవుతున్నాయని బాధితుడు తన గోడు వెల్లగ్రక్కాడు. కొంతమంది మురుగునీరు ప్రవహించే కాల్వను కబ్జా చేసి దానిపై కాంక్రీట్ తో స్టాండర్డ్ పిల్లర్లు ఏర్పాటు చేసి నాలాలపై వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఎటువంటి అనుమతులు లేకుండా డబ్బులు సంపాదించుకుంటున్న అక్రమార్కులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండడంతో అదునుగా భావించిన అక్రమార్కులు నాలాలను కబ్జా చేస్తున్నారు. 12/4/2025 మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దొరన్న కాలనీలో సైడ్ కాలువలు (స్మార్ట్ వాటర్ లైన్స్) , డ్రైనేజీలు ఏర్పాటు చేయడం కొరకు శంకుస్థాపన చేయగా రాజకీయ నాయకుల అధికారుల అండదండలతో ఇక్కడ ఉన్న స్థానికులు కొంతమంది ప్రభుత్వ భూమిని, నాలాలను కబ్జా చేసిన భూములు పోతాయని భయంతో ఆ ప్రాజెక్టును సైతం మొదలుపెట్టకుండా అడ్డుపడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే వరద ప్రవాహం పెరిగి వారి ఇల్లు కొట్టుకపోయే పరిస్థితి ఉన్నదని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సకాలంలో చర్యలు తీసుకోకపోతే గత సంవత్సరం కురిసిన వర్షాలకు ఎంతో మంది అభాగ్యులు తమ ఇంటిని, కూడు, గుడ్డ, వరదల్లో కొట్టుకుపోయి అనేక రకాల ఇబ్బందులకు తలెత్తిన పరిస్థితి విధితమే మా పరిస్థితి కూడా అలాంటి పరిస్థితి ఎదురవక మునుపే ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు ఇకమీదటైనా అధికారులు స్పందించి ఎటువంటి నష్టం వాటిల్లకు ముందే తగు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు







కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సిరన్ పల్లిలో లబ్ధిదారులతో భేటీ

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం సిరన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్దిదారులను కలిసి, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా, 69 గ్రౌండింగ్ అయ్యాయని, 12 ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24 మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్దిదారులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకూడదని అన్నారు. లబ్దిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే, ఇసుక ఉచితంగా సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ నవీపేట ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కొత్తగా మంజూరీలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. సాదా బైనామా అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, క్షేత్ర స్థాయి విచారణ నిర్వహిస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్ వెంకటరమణ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఎంపీడీఓ నాగనాథ్, సిరన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిలు తదితరులు ఉన్నారు.

# ఎన్నో ఏళ్ళుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం







కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మోండా డివిజన్ వెస్ట్ మారేడ్పల్లి ఎల్.శంకర్ నగర్ లో 40 లక్షల 50 వేల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు నిర్మాణం, మారేడ్ పల్లి శ్మశాన వాటికలో 8 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఫెన్సింగ్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో పాటు కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్లుగా కాలనీలా బస్తీల సమస్యలను పట్టించుకోకపోవడంతో సమస్యలు పేరుకుపోయాయని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాజకీయాలను పక్కనపెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలను ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిష్కరించడంతో కాలనీ, బస్తీ వాసులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలపడంతో మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను అభివృద్ధి చేయడాన్ని నా బాధ్యతగా స్వీకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్,నందికంటి రవి, ధనలక్ష్మి , వరలక్ష్మి, శేఖర్ ముదిరాజ్, బాబూరావు మరియు స్థానిక కాలనీ, బస్తీల వాసులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అధికార పార్టీ వైఫల్యం వల్లే యూరియా కొరత

వ్యాపారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిజెపి పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ వైఫల్యం కారణంగానే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారులతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తుందని రాష్ట్ర బిజెపి నాయకులు జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ఆరోపించారు. గురువారం బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి బిజెపి పార్టీ నాయకులతో కలిసి వికారాబాద్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలో ఏనాడు యూరియా కొరత ఏర్పడకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకునేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యాపారులతో కుమ్మక్కై రైతులకు సక్రమంగా యూరియా సరఫరా చేయలేని పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత యూరియా సరఫరా అయిందో రాష్ట్రంలో ఎంత వరకు రైతులకు సరఫరా చేశారో తెలియజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం రాష్ట్రానికి సరిపడా ఎరువులు సరఫరా చేసినప్పటికీ వ్యాపారులతో కొమ్ముకై ఎక్కువ ధరకు అమ్ముకుంటున్న రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు శివరాజ్ గౌడ్ చేవెళ్ల బిజెపి పార్లమెంట్ ఇన్చార్జ్ అమరేందర్ రెడ్డి, సుధాకర్ ఆచారి నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోపాల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్





**అక్షర విజేత ,మహాదేవపూర్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని ఈ సందర్భంగా నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు మీరు ఇచ్చే బిక్ష కాదు అది మీరు గుర్తుపెట్టుకోవాలి రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడు . రేవంత్ రెడ్డి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏబీవీపీ ఒకటే చరిస్తుంది విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, మణికంఠ, వరుణ్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో విఫలమైన పబ్లిక్ సర్వీస్ కమిషన్

**నైతిక బాధ్యత వహిస్తూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి**

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంచన్ పల్లి సురేష్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ యువ నాయకులు మంచన్ పల్లి సురేష్ డిమాండ్ చేశారు గ్రూప్ వన్ పరీక్షల్లో అవకతవకలు జరిగిన దానికి నైతిక బాధ్యత వహిస్తూ టి ఎస్ పి ఎస్ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళా అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యమని అన్నారు. 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టి ఎస్ పి ఎస్ షీల్డ్ కవర్లో పేర్కొందని అన్నారు. ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారనీ, తెలుగు లో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారనీ దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ అన్నారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయనీ, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2 హాల్టికెట్స్ గతంలో 2011 ఇచ్చినం అని హైకోర్ట్ కి తెలిపిన కమిషన్ ఆ రోజు సమాఖ్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మెన్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని పోరాడమని గుర్తు చేశారు. ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్ 1 అభ్యర్థులకు అన్యాయం జరిగిందనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టింపులకు పోకుండా హైకోర్ట్ డివిజన్ బెంచికి, సుప్రీంకోర్టు కి వెళ్లవద్దని అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం యువజన విభాగం నాయకులు ఎండి జుబేర్, వరుణ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చింతమడక గ్రామస్తుల ఆహ్వానం స్వీకరించిన కవిత










**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను ఆమె తండ్రి కేసీఆర్ స్వగ్రామమైన చింతమడక గ్రామస్తులు కలిసారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గ్రామస్తులు, ఈనెల 21న జరిగే ఎంగిలిపూల బతుకమ్మ పండుగకు రావాలని కవితను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, గొప్ప ఉద్యమకారుడిని కన్న గొప్ప ఊరు మా చింతమడక, ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి బతుకమ్మకు ఆహ్వానించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. తాను చింతమడక నుంచి ఎంతో నేర్చుకున్నానని, చిన్నతనంలో అక్కడ బతుకమ్మ ఆడిన రోజులు ఇంకా కళ్లముందు తిరుగుతున్నాయని గుర్తు చేసుకున్నారు. అంతేకాక, గ్రామస్తుల ఈ ఆహ్వానం తనకు ధైర్యాన్ని ఇచ్చిందని, చింతమడకతో తన అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని కవిత స్పష్టం చేశారు.

# సామాన్య ప్రజలకు ఒక న్యాయం అధికారులకు ఒక న్యాయం?



మేళ్లచెరువు శ్రీకాంత్ ఏదు లాపురం





**అక్షర విజేత ఎదులపురం మున్సిపాలిటీ:-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారుల రాజకీయ స్వార్థంతో కూడుకున్న ఆగడాల మితిమీరిపోతున్నాయి. పేదవాడినైన నేను ఇల్లు కట్టుకుంటుండగా నా ఇంట్లో నీటి సౌకర్యం,బోరు లేనందున మున్సిపల్ అధికారులను నీళ్ల ట్యాంకు పెట్టమని అడిగాను అందుకుగాను నన్ను వెయ్యి రూపాయలు చెల్లించమనగా చెల్లిస్తాను అని చెప్పాను. ఇంతలో శ్రీనివాస్ అనే అధికారి ఈ ట్రాక్టర్ పంచాయతీ పనులకే తప్ప సొంత పనులు ఉపయోగించేది కాదు ఇవ్వము అని తేల్చి చెప్పారు. అందుకు గాను నేను ఎంత బ్రతిమాలి వేడుకున్నా కుదరదని నిర్మొహమాటంగా చెప్పి నేడు మున్సిపల్ వర్కర్ ఇంట్లో కార్యక్రమానికి ఏమి చెల్లించకుండానే ఉచితంగానే ట్యాంకర్ పంపడం జరిగింది. ఇది ఎం న్యాయం నేను ప్రశ్నిస్తే బెదిరిస్తున్నావా బ్లాక్మెయిల్ చేస్తున్నావా నువ్వు ఎన్ని చేసినా నన్ను ఏమి చేయలేవు ఏం చేసుకుంటావో చేసుకో ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అని పొగరుగా సమాధానం ఇవ్వడం జరిగింది. అధికారులు అంటే అందరికీ సమానంగా న్యాయం చేయాల్సిన మీరు నాలాంటి పేదలను చిన్న చూపు చూసి నన్ను అవమానపరచడమే కాక అశ్రద్ధతో సమాధానం చెప్పి మున్సిపల్ అధికారులు,వర్కర్లకు ఒక విధంగా నాలాంటి సామాన్యులకు ఒక విధంగా వర్గ వివక్షత చూపుతున్న మున్సిపల్ అధికారి శ్రీనివాస్ పై చట్టపరిమల చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయగలరని మున్సిపల్ కమీషనర్ ని వేడుకుంటున్నాను.

# ఇందిరమ్మ ఇండ్లు వీలైనంత త్వరగా నిర్మించుకోండి

**భూమి పూజ కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్.**





**అక్షర విజేత కామేపల్లి:-** ఇందిరమ్మ ఇండ్లను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నిర్మించుకోవాలని, బిల్లులు కూడా అంత త్వరగా మీ అకౌంట్లో జమవుతాయని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్మిస్తున్న పలుఇందిరమ్మ ఇండ్లకు మల్లి బాబు యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాజకీయాలు వర్గాలకతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మంజూరు చేసి, ఇండ్లను నిర్మించడం కార్యక్రమం కొనసాగుతూ ఉందని, దానిలో భాగంగా కామేపల్లి మండలంలో 470 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని, అంతకుముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఖజానా ఖాళీ చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని పట్టించుకోకుండా స్వార్థంతో ఖజానాను లూటీ చేసినప్పటికీ, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం తో పాటు కొన్ని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, రైతులకు ఉచిత విద్యుత్తు కార్యక్రమం, గృహ అవసరాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ కార్యక్రమం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించిందని, ముఖ్యంగా మన ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ కల్పించినందుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మేకల లక్ష్మీనారాయణ బొమ్మగాని వెంకన్న గంట శ్రీను బొమ్మగాని నాగేంద్రబాబు, బత్తుల వీరబాబు గొడుగు రమేషు వేముల నరసింహారావు,, వేముల నాగ శంకర్ మొగిలి శ్రీను, శీలం పుల్లయ్య,డేరంగుల తిరపయ్య, తురక, బిక్షం బత్తుల రాంబాబు బండి లక్ష్మీనర్సు, తిరుమల కొండ బాబు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇండ్ల లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఆర్.కృష్ణయ్య



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ విధానం తొలగించాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంక్షేమ సంఘము జాతీయ నేత ఆర్.కృష్ణయ్య తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 30 పై చిలుకు శాఖల్లో సుమారు రెండు లక్షల మంది అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంతో మధ్య వర్తులు లబ్ది పొందుతున్నారని ఆయన ఆరోపించారు. ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న వారికి ప్రభుత్వం నేరుగా జీతాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. జీతాలు ఆలస్యంగా ఇవ్వడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. సరైన సమయంలో జీతాలు ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధ చేస్తామని స్పష్టం చేశారు. సుమారు 10 నెలలుగా జీతాలు రాకపోవడంతో పలువురు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇదే విధానం కొనసాగితే అవుట్సోర్సింగ్ లో పనిచేసే వారందరూ ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందన్నారు. విద్యా, సంక్షేమ శాఖలో జీతాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మోడల్ స్కూల్ లో ఏడు నెలలుగా జీతాలు లేవని కొన్ని వివరాలు వెల్లడించారు. మరోవైపు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో విద్య వైద్య ఆరోగ్య సంక్షేమ తదితర శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు. నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా జీ. వెంకటేష్ నేషనల్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా జీ.వెంకటేష్ ను నియమిస్తూ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఆయన ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదురవుతున్న సమస్యలను కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సకాలంలో ఉద్యోగులకు జీతాలు చెల్లించడం, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం ముందు డిమాండ్ పెట్టారు. రాబోయే రోజుల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు.

# ఉప్పల్ లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి..**






**అక్షర విజేత ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఉప్పల్‌లోని గణేష్‌నగర్‌లో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కాలనీలోని అపురూప హైట్స్ సమీపంలోని ఎడిఫై స్కూల్ ప్రాంగణంలో బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్‌ను ఏర్పాటు చేశారు. బౌలింగ్ మిషన్ కిడ్స్ జోన్ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రోపరేటర్స్ చైతన్య మురళి అమూల్య, సల్ల ప్రభాకర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి వివిధ స్కూల్లో కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

**అధికారాలు పట్టవా.. ఆంక్షలు నిబంధనలు ఎవరికి.. సామాన్య ప్రజలకకా.. ధనికులకు ఒక లెక్క.. సామాన్య జనానికి ఒక లెక్క.. జవహర్ నగర్ మున్సిపాలిటీ తీరు..**

**జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సేల్లర్ అక్రమ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోకపోవడం విచిత్ర పరిస్థితి..**






**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు, పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ఎన్ని పిర్యాదులు వచ్చినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు. జవహర్ నగర్ మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ప్రధాన రహదారికి ఆనుకుని యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా సెల్లార్ తీస్తున్నరు దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయలు గండి పడుతుంది, వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇదంతా అధికారుల కను సన్నల్లోనే జరుగుతుందని ప్రజల నుండి సర్వత్రా విమర్శలు వస్తున్న పట్టించుకోకపోవడం విచిత్రం మున్సిపాలిటీ పరిస్థితి పేదవానికి ఒక లెక్క డబ్బున్న వారికి ఒక లెక్క అని ప్రజలు వాపోతున్నారు.

# ట్రాఫిక్ పోలీసుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం

**300 మందికి పైగా సిబ్బంది లబ్ధి**





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల కోసం ప్రత్యేకంగా ఉచిత ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహించబడింది. హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో గురువారం సిటీ న్యూరో సెంటర్‌లో నిర్వహించారు. శిబిరంలో రక్తపోటు, బరువు తనిఖీ, ఈసీజీ, ఆర్‌బీఎస్, సీరం క్రియాటినిన్, హీమోగ్లోబిన్, ప్లేట్లెట్ కౌంట్, టోటల్ డబ్ల్యూబీసీ కౌంట్ వంటి పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 250%-%300 మంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించే ట్రాఫిక్ పోలీసులు తమ ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదు, కఠినమైన విధుల్లో నిమగ్నమై ఉండటం వల్ల వ్యాయామానికి సమయం దొరకకపోవచ్చు, అందువల్ల ఏటా కనీసం ఒకసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో ఏసీపీ ట్రాఫిక్ ఎన్. శంకర్ రాజు కూడా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. విజయవంతంగా శిబిరాన్ని నిర్వహించిన ఏసీపీ శంకర్ రాజు, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. మధు బాబు మరియు సిబ్బందిని డీసీపీ రాహుల్ హెగ్డే అభినందించారు.

# వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి కౌలు రైతు మృతి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వ్యవసాయ బావిలో స్నానానికి వెళ్లి కౌలు రైతు మృతి చెందిన సంఘటన మోమిన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై అరవింద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా మొమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామానికి చెందిన మ్యాథరి రాములు (58) బుధవారం తాను కౌలుకు తీసుకున్న పొలంలో వ్యవసాయ పనులు ముగించుకొని స్నానం చేయడానికి బావిలో దూకాడు. బావిలో నిండుగా నీళ్లు ముళ్లపోదలు ఉండడంతో స్నానం కోసం బావిలో దూకిన రాములు పైకి రాలేకపోయాడని, గమనించిన కుటుంబ సభ్యులు ఇరుగు పొరుగు వారిని పోగు చేయగా ఫలితం లేకుండా పోయింది. మృతురాలి భార్య యశోద ఫిర్యాదు మేరకు గజ ఈత గాళ్ళ సహాయంతో గురువారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు మర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ అరవింద్ తెలిపారు.

# బీజేపీ మోండా డివిజన్ కొత్త కమిటీకి అభినందనలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం మండల స్థాయి కమిటీకి ఇటీవల నియమితులైన సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా 150 వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక మాట్లాడుతూ, కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ అన్నారు. బీజేపీని ప్రజలకు మరింత దగ్గర చేయడంలో ఈ కొత్త కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతున్నానని తెలిపారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధి, బలపరిచే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు కీర్తి పురస్కారం



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు 2024 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేస్తున్న వారికి ఈ పురస్కారాన్ని అందచేస్తారు. వురిమళ్ల సునంద ఉపాధ్యాయురాలిగా పని చేస్తూనే సాహిత్యంలో రాణిస్తున్నారు. కవయిత్రిగా, రచయిత్రిగా, బాలసాహితీవేత్తగా విశేష కృషిగావిస్తున్నారు. తను పని చేసే ప్రతి పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ సాహిత్యంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఏటా తన సోదరి వురిమళ్ల పద్మజ పేరుతో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తున్నారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను 2019లో స్థాపించి లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక నగదు పురస్కారాన్ని అందచేస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఇటీవలనే భద్రాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఇటు ఉపాధ్యాయ రంగంలోనూ, అటు సాహిత్య రంగంలోనూ విశేష కృషి గావిస్తున్న వురిమళ్ల సునందకు తెలుగు పురస్కారం లభించింది. ఈ మేరకు తెలుగు యూనివర్శిటీ ప్రకటించింది. ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే ఉత్సవంలో పురస్కారాన్ని సునంద అందుకోనున్నారు. జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, కవులు, రచయితలు సునందకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ని పరామర్శించిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘం



**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ అశ్ర శ్రీనివాస్ రెడ్డి వారి తండ్రి దశదినకర్మలకు ముఖ్ది కుంట్ల లో హాజరై నివాళులర్పి స్తున్న ఏదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ %ం% పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. విజయ్, ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ల శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్. శంకర్, కిషన్ నాయక్, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ల శ్రీనివాసులు, ఎస్.వెంకటేశ్వర్లు, మాధవరావు, సంజీవరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సీజన్ షాపింగ్‌కి హాట్ స్పాట్‌గా హై లైఫ్ ఎగ్జిబిషన్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పండుగ సీజన్‌కు కావలసిన దుస్తులు, ఆభరణాలు, హోమ్ డెకర్ వస్తువులు ఇలా అన్నీ ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 19,20,21వ తేదీలలో హైటెక్స్ వేదికగా ఈ ప్రదర్శన జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా బతుకమ్మ, దసరా, దీపావళి, నవరాత్రి ఉత్సవాల కోసం కావలసిన ప్రతి వస్తువూ ఇక్కడ లభిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఐ లైఫ్ ఎగ్జిబిషన్ సందర్భంగా పలువురు మోడల్స్ కొత్త వస్త్రాలను ప్రదర్శించగా, ఓటిటి బిగ్ బాస్ ఫేమ్ స్రవంతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫ్యాషన్ డిజైనర్‌గానే కాకుండా పట్టు వస్త్రాలకు తనకిష్టమైన ప్రత్యేకమైన ఇష్టం ఉందని బిగ్ బాస్ ఫేమ్ స్రవంతి తెలిపారు. తన దగ్గర దాదాపు వెయ్యి చీరలు ఉన్నాయని ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు.

# మంజీరా నీటి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే వివేకానంద్ కి వినతిపత్రం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్-2 సంక్షేమ సంఘం సభ్యులు గురువారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని కలిసి కాలనీలోని పలు వీధుల్లో నెలకొన్న మంజీరా నీటి సరఫరా సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్‌లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు %ం% కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**అక్షర విజేత, దుండిగల్ :-** గురుపూజోత్సవం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దుండిగల్ తాండ%1 మరియు తాండ-2 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అంకితభావం, సేవా దృక్పథం నేటి తరం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తోందని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాధ్యాయుల సేవలు అపారమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలి

నైతిక బాధ్యత వహిస్తూ చైర్మన్ రాజీనామా చేయాలి.

బిఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గ్రూప్-1 లో 1700 కోట్ల రూపాయల స్కామ్ కాంగ్రెస్ దొంగలు చేశారని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో పోస్టును రూపాయలు 3 కోట్లకు అమ్ముకుంటూ, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపుల దగ్గర నుంచి హాల్‌టికెట్ల జారీ, పేపర్ల మూల్యాంకనం వరకు ప్రతీ దశలోనూ కాంగ్రెస్ మార్క్ అవినీతి ఒక పక్కన రైతన్నకు యూరియా దొరకని పరిస్థితి, మరో పక్కన యువతకు ఉద్యోగాలు దొరకని పరిస్థితి నిరుద్యోగుల భవిష్యత్తును బజార్లో అమ్ముకున్న ఈ 'స్కాంగ్రెస్' ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తెలంగాణ యువత సిద్ధమవుతుంది. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హదావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడడం వల్ల నిర్లక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. అభ్యర్థులకు 28 కేంద్రాల్లో సెంటర్లు కేటాయించగా కోటి ఉమెన్స్ కాలేజీలో మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా రెండు సెంటర్లలో 71 మంది ఎంపికయ్యారు. మిగిలిన 26 సెంటర్లలో 139 మంది ఎంపికయ్యారు ఇది ఎలా సాధ్యం? ముఖ్యంగా 563 ఉద్యోగాలలో కేవలం 9 శాతం మంది మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఉన్నట్లు టిజిపిఎస్సీ షీట్ కవర్లో పేర్కొని, ఇంగ్లీష్ లో 12,381 మంది పరీక్ష రాస్తే 508 మంది ఎంపికయ్యారు. తెలుగులో 8,694 మంది పరీక్ష రాస్తే కేవలం 56 మంది మాత్రమే ఎంపికయ్యారు. దీనివల్ల తెలుగు మీడియం చదివిన అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు రీ కౌంటింగ్ అప్లికేషన్ చేసుకుంటే వాళ్లకు మార్కులు తగ్గాయని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆ రోజు సమైక్య రాష్ట్రంలో నాటి కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని పోరాడినం, ఇప్పుడున్న కమిషన్ అదే విధానాన్ని అనుసరించటం వల్ల గ్రూప్-1 అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి గ్రూప్-1 పరీక్షలను రద్దు చేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని నిట్టు జగదీశ్వర్ డిమాండ్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు బిజెపి కైవసం చేసుకోవాలి

తెలంగాణ విమోచన దినోత్సవం న ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేయాలి.

బిజెపి సమావేశం కార్యకర్తలకు పిలుపు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో వైష్ణవి గార్డెన్ లో గురువారం మండల అధ్యక్షులు గోరెంల శేఖర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, సేవాపక్షం పక్వాడ కార్యక్రమ ఇంచార్జ్ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 న బిజెపి నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సేవా కార్యక్రమాలు, స్వచ్ఛ భారత కార్యక్రమాలు రక్తదాన శిబిరాలు, చెట్లు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునివ్వడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి మండల పరిధిలోని అత్యధిక సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి, వార్డ్ మెంబర్ స్థానాలను కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీహరి, బుగ్గా రెడ్డి, దోర్నాల నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి శ్వేతా శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బాల్ రాజు, రాములు, సంతోష్, శ్రీనివాస్, రాజు, సాయి, బబిలీ రెడ్డి, మహేష్, అర్జున్, అశోక్, శివ కుమార్, మహేందర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# లోక యుక్త నుంచి కలెక్టర్ కు నోటీసు

లోకాయుక్త కు చేరిన వనపర్తి మున్సిపాలిటీ పంచాయతీ.

లోకాయుక్త కు తప్పుడు నివేదిక ఇచ్చిన కమిషనర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** గత ప్రభుత్వంలో ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తూ వనపర్తి మున్సిపాలిటీలో స్వీపింగ్ మిషన్ కొనుగోలు, రోడ్ల వెడల్పు సందర్భంగా అద్దెకు తీసుకున్న జెసిబిలు, ట్రాక్టర్ లు, వాడిన సందర్భంగా అక్రమాలు జరిగినట్లు లోకాయుక్తకు ఫిర్యాదు చేయగా వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సమగ్ర నివేదిక ఇవ్వకుండా తప్పుడు నివేదిక ఇవ్వడాని లోకాయుక్త వనపర్తి జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు నోటీసు పంపారని. వనపర్తికి చెందిన ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు మంద్ల దేవన్న నాయుడు తెలిపారు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు లోకాయుక్తకు పంపిన ఎల్. ఆర్ ఆర్.ఓ.పి. నెంబర్%ఇ%1/2025-26 తేదీ 08/07/25 నిజాం హైదరాబాద్ కి పంపిన నివేదికలో వాస్తవాలు తెలపలేదని నామమాత్రపు వివరాలు సంక్షిప్తంగా తెలిపి గత ప్రభుత్వం రాజకీయ నాయకులు అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని దేవన్న నాయుడు ఆయన చెప్పారు ఈ విషయమై ఆడిటర్ ద్వారా విచారణ చేయించి ఇంజనీరింగ్ అధికారులపై కమిషనర్, చైర్మన్ పై ,చర్యలు తీసుకోవాలని లోకాయుక్త ముందు కోరుతానని ఆయన తెలిపారు ఈనెల 16 లో విచారణ ఉంది. తెలిపారు.

# ఆహారంతోనే ఆరోగ్య.. జ్ఞాపక శక్తి

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణ

ధ్యాన వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మోడాల చంద్రశేఖర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఆహారమే అన్నింటికి మూలం. దాంతోనే ఆరోగ్య మానసిక ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పని చేస్తుంది. అని ధ్యాన వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మోడాల చంద్రశేఖర్ అన్నారు. ఆయన గురువారం గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, వ్యక్తిత్వ వికాసం, చదివే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇష్టం, ఏకాగ్రత, చదువడం వినడం, పరిశీలన, అవగాహన, పునః పరిశీలన, నిర్ధారణ, నిర్ణయం, భద్రపరచడం, జ్ఞాపక శక్తి సూత్రాన్ని అభ్యాస, ప్రయోగపూర్వక పద్ధతిలో వివరించారు. మన మెదడులో షార్ట్ టర్మ్ మెమోరి, లాంగ్ టర్మ్ మెమోరీలు కలిపించిన రూపంలో ఉంటాయి. ఆ మేరకు ఒక విషయాన్ని మనం ఎంతమేరకు చదివి వినే చెప్పిన సూత్రాన్ని ఆచరిస్తామో, అంతమేరకు, ఆ విషయాన్ని భద్రపరుచుకుంటుంది. వాటితోపాటు అన్ని పనుల సక్రమ నిర్వహణకు, సమతుల పోషక శాఖాహారాన్ని తినాలి. ధ్యాన జీవన విధాన జ్ఞాన నీతి నియమాలే విలువల నియమాలను ఆచరిస్తూ, యోగాతో మనసును, ఆసనాలతో శరీరాన్ని ఉత్తేజం చేసుకుని, చురుకుదనంతో పని చేయించాలి. అప్పుడే చదివిన విన్న విషయాలను మళ్ళీ ఎప్పుడు కావాలంటే అప్పుడు గుర్తు చేసుకోవచ్చు. మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన సేవలను అభినందిస్తూ, జీహెచ్ ఎం రంగస్వామి, ఉపాధ్యాయులు ధర్మరాజు, రాందేవ్ రెడ్డి, పీడీ సురేందర్ రెడ్డి, విద్యార్థుల పాల్గొని సన్మానం చేశారు.

# నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైన కల్లేటి సంగమేశ్వర్



**అక్షరవిజేత,పానన్నపేట :** నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి టేక్మాల్ మండల ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్ హెచ్ఎం కల్లేటి సంగమేశ్వర్ ఎంపికయ్యారు. అందోల్ నియోజకవర్గం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నేడు శుక్రవారం జోగిపేట (సంగుపేట) లక్ష్మీదేవి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహ, డిఇఓ ప్రముఖులు హాజరవుతున్నారు. అందోల్ నియోజకవర్గం ఉత్తమ టీచర్ పురస్కారానికి ఎంపికైన కల్లేటి సంగమేశ్వర్ మంత్రి దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోబోతున్నారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.

# మూడోసారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం సేవించి వాహనాలు నడిపి జైలుకు వెళ్లిన వారిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. ఒక వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో మూడవసారి పట్టుబడగా అతనికి ఏకంగా 10 రోజుల జైలు శిక్ష విధించారు. దీనికి సంబంధించిన వివరాలు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ కథనం ప్రకారం ఎలా ఉన్నాయి. ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ బుధవారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 16 మందిలో ఒకరికి 10 రోజుల జైలు శిక్ష విధించగా మిగిలిన 15 మందికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందికి ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి నూర్జహాన్ ఎదుట హాజరుపరచగా 15 మందికి 21,500 జరిమానా విధించారు. బోర్గం (పి) గ్రామానికి చెందిన చామకూర లక్ పతి అనే వ్యక్తి మూడుసార్లు మద్యం తాగి దొరకడం వలన అతనికి పది రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ను వెలువరించారు. పది రోజుల జైలు శిక్ష పడిన లక్ ప్రతి ని రిమాండ్ కు తరలించారు.

# "ఫ్రెండ్లీ" పోలీస్ ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి

యూరియా కోసం క్యూలో నిలబడ్డ రైతులకు నీళ్ల బాటిల్స్ అందించిన సిఐ.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యూరియా కోసం వచ్చిన రైతులతో మమేకమై ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి పనిచేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ కోఆపరేటివ్ బ్యాంకు దగ్గరకు గురువారం యూరియా కోసం చుట్టుపక్కల రైతులు క్యూ లైన్ లో నిలబడగా ఆ రైతులతో ముచ్చటిస్తూ తాను కూడా ఒక రైతు బిడ్డనే అని మాట్లాడుతూ వారికి నీళ్ల బాటిల్స్ పంపిణీ చేసి వారితో కలిసి టీ తాగి, ఒక రైతు మారి వారి సాధక బాధకాలు తెలుసుకొని ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై సూర్య తేజ, కానిస్టేబుళ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులచే ట్రైకోడర్మా విరిడే మాస్ మల్టిప్లికేషన్ ప్రదర్శన



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మండలంలోని పొత్తూరు గ్రామంలో గురువారం రైతులకు ట్రైకోడర్మా విస్తృత పెంపకం విధానం పై సమగ్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రత్యేక సన్నాహాలు చేసి, అవసరమైన పదార్థాలు జాగరీ ద్రావణం,తేమ కలిగిన మాధ్యమం,గని సంచులు ఉపయోగించి ట్రైకోడర్మా తయారీ ప్రక్రియను చూపించారు.ట్రైకోడర్మా వాడకం వలన పంటల్లో వచ్చే వేరు తెగులు, విల్ట్, ఆకు తెగులు వంటి ఫంగల్ వ్యాధులు ఎలా నివారించబడతాయో మరియు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని రైతులకు వివరించారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయ కళాశాల విద్యార్థినులు దివ్య, శ్రేయ, అక్షిత, పూజిత, తరుణి, వసుంధర అవగాహన కల్పించారు.

# గాలిపెల్లిలో ఘనంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ప్రారంభ సభ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు 11నుండి 17 వరకు నిర్వహింపటం జరుగుతుంది. దానిలో భాగంగా 30 బండ్లతో ర్యాలీ మండల కేంద్రం నుండి గాలిపెల్లి గ్రామం వరకు ఎర్రజెండాలు, నినాదాలతో గాలిపెల్లి ముద్దుబిడ్డ మాజీ పార్లమెంట్, శాసన సభ్యులు కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్తూపానికి పూలమాలలు వేసి ఆయన విగ్రహ ఆవరణలో సభ ఏర్పాటు చేసుకోవటం జరిగింది. మండ అనిల్ కుమార్ మండ అనిల్ కుమార్ సభ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ ప్రభువుల అణిచివేత దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, మట్టి మనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం. బాంచన్ దొర కాల్మొక్త అన్న వెట్టి మనిషి దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో" అంటూ బందూకులు పట్టిన కమ్యూనిస్టు పోరాటమది. హైదరాబాద్ సంస్థాన రాజు ముస్లిం అయినప్పటికీ జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాములు దాదాపు 90 శాతం హిందువులే. నిజాం నవాబుకు గులాములుగా వ్యవహరించడమే గాక నిజాంను మించిన దౌర్జన్యాలతో అనేక మందిని ఊచకోత కోయడం, మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగింపు చేయడం, బతుకమ్మలు ఆడిపించడం, మానభంగాలు చేయడం లాంటి క్రూరమైన నేరాలను చేసిన జమీందార్లు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లలో హిందువులు, ముస్లిములు ఉన్నారు. అదే విధంగా నిజాం రాజు ముస్లిం అయినప్పటికీ పేద ముస్లిముల జీవితాలలో ఎటువంటి మార్పులేదు. తెలంగాణలో భూస్వామ్య ముస్లింలు కేవలం 2000 కుటుంబాలే కాగా పేద ముస్లింలు లక్షలాది మంది ఉన్నారు. అందులో 20 లక్షల మంది హైదరాబాద్ నగరంలో కడుపేదరికంలో ఉండేవారు. ముస్లింలలో తెలగు, షేక్ సింధులు, గ్రామసేవకులు లాంటి అతి స్వల్ప ఆదాయాలతో కూడిన అట్టడుగున ఉన్నటువంటి పనులు, ఇతర మెకానిక్, హోటల్‌లో పనిచేయడం, పండ్లర్లు వేయడం, టెలర్లుగా, కూరగాయలు, పండ్లు అమ్ముకొనే వారిగా అతి తక్కువ ఆదాయాలతో కూడిన ముస్లింలు లక్షలాది మంది ఉండేవారు. గ్రామాలలో సెంట్ భూమి కూడా లేని వారు కూడా ఉన్నారు. విసునూరు రాంచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప రెడ్డి ఇంకా అనేక సంస్థానాధిపతులు హిందువులే. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు కూడా చిత్రహింసలకు గురికాబడ్డారు. షేక్ బందగీ ని విసునూరు రాంచంద్రారెడ్డికి చెందిన గుండాలు చంపివేశారు. ప్రఖ్యాత జర్నలిస్టు షోయబుల్లా ఖాన్‌ను హైదరాబాద్ నడిబజారులో రజాకార్లు క్రూరంగా చంపారు. ఈనాటి ఖమ్మం జిల్లా అనాటి వరంగల్ జిల్లాలో రజబ్ అలి లాంటి యోధులు నిజాం రాచరికానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. డాక్టర్ రాజ్‌బహదూర్ గౌర్ తో కలిసి మఖ్దూం మొహియొద్దీన్, (ప్రొ)అల్లంకుంద్ మీర్, జవ్వాద్ రజ్వీ,(స్టార్టింగ్ మ్యూజియం అనాటి లెక్చరర్) (ప్రొ) ఖయ్యూంఖాన్ లాంటి అనేక మంది ముస్లిం విద్యావేత్తలు నిజాం రాచరికపాలనకు వ్యతిరేకంగా కామ్రేడ్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. మహ్మద్ రఫీ ఉస్మానియా యూనివర్సిటీలో నిజాంకు వ్యతిరేకంగాజాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. నిజాం వ్యతిరేకపోరాటంలో అగ్రగామిగానున్న అల్లా ఉద్దీన్ ను నిజాం ముకలు చంపివేయడం జరిగింది. ఇలా ఎంతోమంది ముస్లింలు నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. చిత్రహింసలకు, హత్యలకు గురైనారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ముగ్గురు రణసేనానులలో మఖ్దూం మొహియొద్దీన్ ప్రఖ్యాత కవి మరియు విప్లవకారుడు. గతంలోని కాంగ్రెస్ పార్టీ మరియు కెసిఆర్ లాంటి వారు సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ధైర్యంగా ఎందుకు జరపలేక పోతున్నారో సమాధానం చెప్పాలి. అనాటి ఖాసిం రజ్వీ నాయకుడుగా ఉన్న ఈనాటి ఎం.ఐ.ఎం. నేతలకు ఆగ్రహం కలుగుతుందనా? లేక మరేదైనా కారణం ఉన్నదా అనే సమాధానం చెప్పాలి. దీన్ని అసరాగా తీసుకొని ఈనాటి బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ లు అనాటి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తూ తాము రాజకీయంగా తెలంగాణలో బలపడటానికి ఈ ఘటనను ఉపయోగించుకుంటున్నాయి. అనాటి తెలంగాణ పోరాటంలో, అలాగే దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎటువంటి పాత్ర లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ లు తెలంగాణ పోరాటంలో తమ పాత్ర లేదని ఒప్పుకుంటూనే గత పోరాటాన్ని స్మరించుకోవడం తప్పుకాదని విచిత్ర వాదనలు తీసుకొస్తున్నారు. నిజంగా వారిలో నిజాయితీ ఉంటే గతంలో బిజెపి హయాంలో పెండిరగ్‌లో ఉన్న తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు ఎందుకు మంజూరు చేయలేదు? గత పోరాటాలను, త్యాగాలను న్యాయబద్ధంగా స్వీకరిస్తే తప్పులేదు. కానీ రాజకీయ కుట్రతో పోరాట స్వరూపాన్నివక్రీకరించి లబ్దిపొందడానికి ప్రయత్నం చేయడమే పెద్ద తప్పు, ఘోరమైన నేరం..ప్రారంభంలో పేర్కొన్నట్లుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం పేద, బడుగు, బలహీనవర్గాలు సమిష్టిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఫ్యూడల్ ప్రభువుల అణిచివేతలకు, దోపిడీలపై జరిపిన పోరాటం,ఈ పోరాటంలో హిందువులు, ముస్లింలు అన్నదమ్ముళ్ల పాల్గొన్నారు. ఈ పోరాటానికి మతం రంగు పులమడమంటే రానున్న తరాలకు తెలంగాణ వీర చరిత్రను అందకుండా చేసే కుట్ర ఇందులో దాగివున్నది. కానీ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ఉచ్చులో పడకుండా తెలంగాణ ప్రజల పోరాటాలను, సాంస్కృతిక, సామాజిక ఉద్యమాలకు ప్రేరణ ఇచ్చిన అనాటి తెలంగాణ సాయుధ పోరాట ఫలితమైన విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి. తెలంగాణ సాయుధ పోరాట గాథలు స్మరించుకొని అసువులు బాసిన వీరుల, కమ్యూనిస్టుయోధుల త్యాగాలను భావి తరాలు అందిపుచ్చుకునేలా ధైర్యంగా, అధికారికంగా విలీన దినోత్సవాన్ని జరపాలి. (తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న కమ్యూనిస్టు యోధులను అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నల్లమల్లు గిరిప్రసాద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మందికి పెన్షన్ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను.) తెలంగాణ పోరాట చరిత్రను రాష్ట్ర పాఠ్యాంశాలలో, అలాగే చిత్తశుద్ధి ఉంటే బిజెపి కూడా కేంద్ర పాఠ్యాంశాలలోను చేర్చాలి. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన త్రిమూర్తులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూంమోహియొద్దీన్ ల విగ్రహాలను ట్యాంక్ బండ్‌పై ఒకే చోట ఏర్పాటు చేయాలి. దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ లాంటి వీరుల విగ్రహాలను ముఖ్య కూడలిలో ఏర్పాటు చేయాలి. అలాగే ఇల్లంతకుంట మండల కేంద్రంలో బద్దం ఎల్లారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, కేవీ అనసూర్య, కడారి రాములు, మీసం లక్ష్మణ్, మంద అనిల్ ,మండల కార్యదర్శి తిపిరెడ్డి తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు సావనపల్లి మల్లేశం,భూమిరెడ్డి, పెండల అధిత్య, బందారి చందు, రైతులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ఆనంద్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, రామేశ్వర్, సురేష్ లు అన్నారు. బుధవారం మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆవిష్కరించి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్... స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే ఆనందుకు లేదని, స్థాయిని మరిచి ఆనంద్ మాట్లాడుతున్నారని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీని బదలాం చేయాలని బిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటై యూరియా కొరత సృష్టించి అధికార కాంగ్రెస్ పార్టీని బదిలాం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి స్పీకర్ అయ్యారని నియోజకవర్గానికి వస్తే పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. గతంలో ఆనంద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీతో నేను కార్యక్రమం చేశారని, ఆ కార్యక్రమంతో గ్రామ ప్రజలకు ఇలాంటి ఉపయోగం చెందేది కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను నెరవేరుస్తుందన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ కెసిఆర్ ఆయంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక మండలానికి 700 పైచిలుకు కొత్త రేషన్ కార్డు మంజూరయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహాలక్ష్మి పేరుతో రాష్ట్ర మందట మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రెండు లక్షల వరకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఇలాంటి మరెన్నో పథకాలను రేవంత్ సర్కార్ అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేసవిలోనే పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేర్పించి విద్యా వ్యవస్థను మార్పు తీసుకువచ్చారన్నారు. ఇన్ని రోజులు పార్టీ కార్యాలయం గుర్తుకు రానిది స్థానిక ఎన్నికలు సమీపించడంతో పార్టీ కార్యాలయాలు తెరిచి ప్రజలకు ఏదో చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్తే ప్రజలు అమాయకులు కారని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుండెకు హత్తుకుంటున్నారని రాబోయే స్థానికేల్లల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ నేతలకు కనీసం డిపాజిట్లు దక్కవ్ అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బె షరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పరి నాగేష్, మన్నే సురేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పసియోద్దిన్, గణేష్ సురేష్, మొరంగపల్లి సురేష్, జగదీశ్వర్, సంజీవరెడ్డి, దివాకర్, సర్వేశ్, ఈశ్వర్, మహేష్, పాండు, గోపాల్, రవీందర్ రెడ్డి, శౌకత్, వినోద్ శర్మ, పాండు నాయక్, మక్బూల్, ఆంజనేయులు గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా అమరులకు నివాళులు

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు సిపిఐ కమ్యూనిస్టులు మాత్రమే

## మిట్టపల్లి వెంకటస్వామి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి



**అక్షరా విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట స్వామి ఆవిష్కరించారు. వారు ప్రసంగిస్తూ దేశముకులు జమీందారులు భూస్వాముల రజాకా వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం బాంచన్ అనే ప్రజలచే బంధుకులకు పట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది ఇందులో భాగంగా పది లక్షల ఎకరాలు భూమి పంచడం జరిగింది 3000 గ్రామాలను విముక్తి చేయడం జరిగింది ఈ సాయిధ పోరాటంలో రజాకార్ల తుపాకీ గుండులను నెహ్రూ పటేల్ సైన్యాలకు ఎదురండి పోరాడిన ఘన చరిత్ర కమ్యూనిస్టులది ఇందులో 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారు అలాగే ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు మాజీ శాసనసభ్యులు కస్తాల రామకృష్ణ, రామకృష్ణ శాస్త్రి, బాశెట్టి గంగారాం, ఎక్స్ ఎమ్మెల్సీ పోతుగంటి పోశెట్టి, గుండా సదాశివ్, వెన్నెల ఎల్లయ్య, జి కిషన్ రావు, తదితరులు నాయకత్వం వహించారు ప్రపంచ చరిత్రలో సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించబడినది అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బి పూర్ణిమ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య టౌన్ పార్టీ అసిస్టెంట్ కార్యదర్శి బొల్లం తిలక్, గుండా చంద్ర మాణిక్యం బికేఎంయూ జిల్లా కార్యదర్శి, బొల్లం సోనీ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు అధ్యక్షులు, అక్కపెల్లి బాపు బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు, రత్నం రాజం జిల్లా సమితి సభ్యులు, బెల్లంపల్లి టౌన్ కౌన్సిల్ సభ్యులు ఉప్పుల శంకర్, శనిగారపు రాజేందర్, బొంకూరి రామచందర్, కే రాజమల్లు, పి స్వామి దాస్,గోలేటి రాయలింగారు,గుండా ప్రశాంత్, బూర్ల సమ్మయ్య,జూపాక కొమురయ్య,కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నాం



## బిసి డిక్లరేషన్ అమలు చేస్తాం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసి డిక్లరేషన్ అమలు చేస్తామన్నారు. కామారెడ్డి లో నిర్వహిస్తున్న బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ గురువారం బీబీపేట్, దోమకొండ, బిక్నూర్ ,మండల కేంద్రాలలో ముఖ్య నాయకులతో జరిగిన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్నామంటే కార్యకర్తల పది సంవత్సరాల పోరాటం, వారి కష్ట ఫలితమే ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే వాగ్దానాలు ఇచ్చామో అవి నెరవేరుస్తున్నామన్నారు. బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ మా నివాసంలోనే జరిగిందని కామారెడ్డి పట్టణంలోనే డిక్లేర్ చేశారన్నారు. అమలు విజయోత్సవ సభ కూడా కామారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఈ సభను కనివిని ఎరగని రీతిలో విజయవంతం చేసి బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు చేయాలన్నారు. రాహుల్ గాంధీ 4,వేల కి.మీ ,పైగా పాదయాత్ర చేసి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకుని, తెలంగాణ ప్రజలకు కావలసిన పథకాలను రూపొందించి అందిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది పార్లమెంట్ లో ఆమోదింప చేయడానికి ఢిల్లీలో ధర్నా చేసామని బిజెపి అసలు రంగు బయట పెట్టాం అణగారిన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిరుపేదల ఓటు హక్కును తొలగిస్తోందని, దేశ సంపదను అంబానీ, అదానీ వంటి ఉన్నత వర్గాలకు దోచిపెడుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15 న నిర్వహించే సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలి బీసీ బిల్లు తీర్మానం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళ్తున్నామన్నారు. సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు. నీతి, నిజాయితితో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు.



కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకణబద్ధులై సభకు తరలిరావాలని కోరారు. కేటీఆర్ సోషల్ మీడియాను అడ్డంగా చేసుకొని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నాడు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు పేదలకు ఇల్లు ఇవ్వలేదు రుణమాఫీ చేయలేదు డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వలేదన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని ఎన్నెన్నో కొత్త పథకాలు తీసుకువస్తూ మహిళా క్యాంటీన్లు మహిళలకు బస్సులు, పెట్రోల్ బంకులు, ఇలా అనేకమైన పథకాలు తీసుకువచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తున్నాం ఉచిత కరెంట్ అందిస్తు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేస్తున్నాం ఒకేసారి 9,000 కోట్ల రూపాయలతో రైతులకు రైతు భరోసా అందించాం 50,000 మంది ఉద్యోగాలు ఇచ్చాం యూరియా అందించే బాధ్యత కేంద్రానిది మేము కూడా చాలా ప్రయత్నాలు చేస్తున్నాం ఎలాంటి కొరత పడకుండా రైతులకు సరిపడా యూరియాను అందిస్తున్నామన్నారు. అందరు సోషల్ మీడియా వేదికగా యూరియా కొరత సృష్టిస్తున్నారు అన్నారు. కొందరు కులం పేరుతో రాజకీయాలు చేస్తూ మన మధ్య గొడవలు సృష్టిస్తున్నారు. దేవుడు గుడిలో ఉండాలి మతం భక్తి గుండెల్లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసీలకు రిజర్వేషన్ పట్ల హర్షం



## శెట్టి రంగారావు కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత ఖమ్మం:-** బీసీ 42 % రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆమోదం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు హర్షం వ్యక్తం చేసారు..స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియచేసిన శెట్టి రంగారావు.. రానున్న కాలంలో బీసీ లందరు ఐక్యంగా వుండి ఈ రిజర్వేషన్ లను వుపయోగించుకోవాలని కోరారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యోగులు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం ప్రతి సంవత్సరం జిల్లా,రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించే క్రీడా పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఉద్యోగులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు తెలిపారు.ఖో ఖో క్రీడా లో సి హెచ్ ఆనంద్, ఫిజికల్ డైరెక్టర్ టేకుమాట్ల, కబడ్డీ క్రీడకు సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ తాడిచర్ల, వాలీబాల్ క్రీడకు కే జ్యోతి ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్, మహా ముత్తారం, కే మమత ఫిజికల్ డైరెక్టర్, జెడ్ పి హెచ్ ఎస్, పెద్దాపూర్, జి విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్, జి పూర్ణిమ ,ఫిజికల్ డైరెక్టర్, జడ్.పి.హెచ్.ఎస్, మహాదేవపూర్ గర్ల్స్, కే మమత ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ పెద్దాపూర్, అథ్లెటిక్స్ క్రీడకి గాను సిహెచ్ సరస్వతి ఫిజికల్ డైరెక్టర్, హెచ్ రమేష్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అజామ్ నగర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, చెస్ క్రీడకు బీ.కొమలత, ఎస్ జి టి, ఎం పి పి ఎస్ కేశవాపూర్, స్పందన ,ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ ఎల్కేశ్వరం. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఉద్యోగులకు క్రీడా శాఖ తరుపున అభినందనలు, జాతీయ స్థాయి లో జిల్లా కి క్రీడా లలో మంచి పేరు తేవాలి అని ఆకాక్షించారు.సి హెచ్ రఘు, జిల్లా యువజన క్రీడల శాఖ, జయశంకర్ భూపలపల్లి జిల్లా కోరారు.

# రీజియన్ వ్యాప్తంగా ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ ఉద్యోగులు

## భద్రాచలం డిపోలో ఆందోళనను పరిష్కరించండి,తగ్గించిన మస్టర్లను పునరుద్ధరించండి

## ఆర్టీసీ యాజమాన్యానికి రీజనల్ జేఏసీ డిమాండ్



**అక్షర విజేత ఖమ్మం:-** భద్రాచలం డిపో కార్మికుల ఆందోళన,సమస్యలను వెంటనే పరిష్కరించాలని,తగ్గించిన మస్టర్ల ను పునరుద్ధరించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రీజియన్ వ్యాప్త ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జెఎసి) ఆధ్వర్యంలో కార్మికులు అందరూ "ఎర్రబ్యాడ్జీలు" ధరించి విధులకు హాజరయ్యారు. గురువారం ఉదయం మొదటి షిఫ్టు నుండి రీజియన్ లోని ఖమ్మం,కొత్తగూడెం, మధిర,సత్తుపల్లి,భద్రాచలం,మణుగూరు, ఇల్లెందు డిపోలలో భద్రాచలం డిపో డ్రైవర్ ఉద్యోగుల ఆందోళన పరిష్కరించాలంటూ వారికి సంఘీభావంగా ఆందోళనలో పాల్గొన్నారు.రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర, రీజియన్,డిపో కమిటీల నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఖమ్మం డిపోలో జరిగిన ఆందోళనలో జెఎసి నాయకులు పిట్టల సుధాకర్ బూదాటి శ్రీనివాసరెడ్డి నిమ్మటూరి సత్యం,బత్తినేని హనుమంతరావు,పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ల రోశయ్య, బేతంపూడి బుచ్చిబాబు,నరసింహ చారి,పద్మా,జ్యోతి,సంధ్యారాణి, ఉమారాణి,నాగవీర,భాస్కర్,లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ ల రద్దుకై కార్మిక వర్గము ఉద్యమాలు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నల గడ్డ మల్లికార్జున్ పిలుపు



**అక్షర విజేత గజ్వేల్:** కార్మిక హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఇందుకోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ పిలుపునిచ్చారు. గజ్వేల్ లోని స్థానిక ప్రైవేటు గార్డెన్ లో జరిగిన రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశానికి హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు వారి హక్కుల కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసిందన్నారు. దీనితో కనీస వేతన హక్కు చట్టం,సమాన పనికి సమాన వేతన చట్టం,బోనస్ చట్టం,గ్రాట్యుటి,పెన్షన్,పనిభద్రత, సెలవులు ఇతర సౌకర్యాలు లేకుండా చట్టాల వల్ల కార్మికుల హక్కులు పూర్తిగా హరించివేసిందన్నారు. కార్మిక సంఘాల భేరసారాల శక్తి తగ్గించడమే కాకుండా కార్మిక సంఘాల ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తుందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు ఉద్యమించాలని అన్నారు. భవిష్యత్ పోరాటాలకు కార్మిక వర్గం తరపున మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణంలో డిసెంబర్ 2025 లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై,బడా పెట్టుబడిదారుల యాజమాన్యాలపై ఉద్యమాలు పోరాటాలు చేయడానికి కార్మికుల హక్కులు సాధించుకోవడానికి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలను జయప్రదం చేయడానికి ప్రతి కార్మికుడు కదిలి రావాలని కోరినారు. ఈ సమావేశంలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య,కార్యనిర్వాహక అధ్యక్షులు దువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, వెంకట్రావు, ఎస్.రవికుమార్, ఎస్.కె.సాజిద్,అల్వాల చంద్రశేఖర్ రెడ్డి, ఎ.శ్రీనివాస్,ఎ.స్వామి,జి మల్లయ్య,కె.రాజగోపాల్, యూనియన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివగంగా ఆలయ అభివృద్ధికి లక్ష 16 వేల రూపాయలు ఇచ్చిన శివకుమార్



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మహేశ్వరం లో రాజరాజేశ్వరి దేవి సన్నిధిలో గుడి అభివృద్ధికై ప్రధాన అర్చకులు వీరేష్ పంతులు,ఆధ్వర్యంలో దుబ్బచర్ల వాస్తవ్యులు శివకుమార్,ఒక్క లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరిగినది కావున వారి పైన వారి కుటుంబం పైన శ్రీ శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని దేవస్థానం కమిటీ తరపున కోరుచున్నాము ఓం నమశ్శివాయ ఓం శ్రీమాత్రే నమః


# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును కలిసిన గుడాల శేఖర్ గుప్త



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు గుడాల శేఖర్ గుప్త గురువారం హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును,మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్త మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు తో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావును మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని జర్నలిస్టులు ప్రజా సమస్యల మీద వార్త కథనాలు రాస్తూ ప్రజలకు అండగా ఉండాలని, నిష్పక్షపాత వార్తలు రాసిన సమాజ హితం కోసం పనిచేయాలని జర్నలిస్టుల సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉందని రామ చందర్ రావు తెలిపారని అన్నారు.

# 14న 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ

### ముఖ్య అతిథిగా హాజరు కానున్న జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్.




**అక్షర విజేత ఖమ్మం:–** వర్ధమాన రచయిత నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ, పరిచయ సభ ఈ నెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో జరుగుతుందని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వనజీవి రామయ్య జీవిత చరిత్ర ను నరేష్ జిల్లా పుస్తకంగా మలిచినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయిత, విమర్శకులు సైదులు ఐనాల, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, ప్రముఖ సామాజిక వేత్త కడవెంటి వేణుగోపాల్, ప్రముఖ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవి నయీమ్ పాషా, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి జాఫర్ మతీన్, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, సాహిత్య పోషకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఐదు లక్షల ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం ధర్మారం (బి ) గ్రామానికి చెందిన మేకల నిహారిక ఏవి కాలువ లోపం (అట్రియోవెంట్రిక్యులర్ కెనాల్ డిఫెక్ట్) అనే గుండె కింది గదులను వేరుచేసే సెప్టంలోని లోపం వల్ల దీర్ఘ కాలంగా బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చేరడంతో ఈ విషయాన్ని ధర్మారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి తెలపగా వెంటనే స్పందించి నిహారిక వైద్యం కోసం ఐదు లక్షల ఎల్ఓసి ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అందజేశారు.

# రైతులకు యూరియా కష్టాలు కన్నీళ్లు..

### కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల అవస్థలపై చర్యలు తీసుకొని ప్రభుత్వం

### రైతులను ఆదుకోని ప్రభుత్వం గద్దె దిగాలి

### రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్

**అక్షర విజేత, తాండూరు :** రైతులకు సరిపడా యూరియా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క బస్తా యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆరోపించారు.గురువారం పెద్దేముల్ సొసైటీ ముందు రైతులు వర్షంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిల్చున్న ఫోటోలను,వీడియోలను సోషల్ మీడియాలో చూసి చలించి పోయారు.ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన లో రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఉపయోగించే యూరియా కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో రైతులు క్యూలైన్ లో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తే ప్రస్తుతం ప్రభుత్వం రైతులను యూరియా కోసం క్యూలైన్ లో ఒక్క యూరియా బస్తా కోసం వర్షం లో నిలబెట్టడం సిగ్గుచేటని అన్నారు.పెద్దేముల్ సొసైటీ బుధవారం 225 బస్తాల యూరియా వస్తే ఆ యూరియాను తమ పంటల కోసం తీసుకెళ్లడానికి వేల మంది రైతులు సొసైటీ ముందు పడిగాపులు కాయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి పరాకాష్టా అని అన్నారు.గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కూడా రైతులకు యూరియా కష్టాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయడానికి కూడా చేతకావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను, రైతులకు అందని యూరియా కష్టాలను చూసి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ సరిపడ యూరియా అందేలా చర్యలు తీసుకొని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# రాజు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుని అంతిమయాత్రలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కీర్తిశేషులు దయ్యాల రాజు,అకాల మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా హుటా హుటిన కొత్తూరు గ్రామం చేరుకొని రాజు, మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ రాజు, లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలి







### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి

### అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**అక్షర విజేత ఖమ్మం :** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ- వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారుఅటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు



### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహత్తర ఘట్టం

### సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించిన బాగం






**అక్షర విజేత ఖమ్మం :** చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ జాతి క్షమించదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ పోరాటంలో బిజెపికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సందర్భంగా గురువారం పాత బస్టాండ్ సమీపంలోని సాయుధ పోరాటయోధుడు, సిపిఐ అగ్ర నాయకులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు -వేసి వార్షికోత్సవాలను హేమంతరావు ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి -ఆవిష్కరించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత -నిజాం స్వాతంత్ర రాజుగా ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని హేమంతరావు తెలిపారు. నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అమరులయ్యారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారని సాయుధ పోరుకు పిలుపు నిచ్చిన వారిలో మగ్ధం -మోహినుద్దీన్ కూడా ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున తెలంగాణ మరో కాశ్మీర్ -రగులుతూనే ఉండేదన్నారు. తెలంగాణకు సంబంధించి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్న విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే -వైఖరితో ఉండటం దురదృష్టకరమన్నారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను -నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలను తెలంగాణ పోరాట స్ఫూర్తితో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కొండపర్తి గోవిందరావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి -శివరామకృష్ణ. తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి -సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, ఎస్ కె సైదా, మోహన్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాటలకు స్టెప్పులేస్తే జైల్లో పెడతారా?

### ఇదెక్కడి పోలీసింగ్ సీపీ గారూ?

### కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న నిజామాబాద్ సీపీ

### బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేసీఆర్ పాటలకు స్టెప్పులేస్తే జైల్లో పెడతారా?. ఇదెక్కడి పోలీసింగ్ సీపీ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నిలదీశారు. నిజామాబాద్ సీపీ కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఉన్న అభిమానంతో డీజే పెట్టి డ్యాన్స్ లు వేశారని, మళ్ళీ సారే రావాలి, కేసీఆరే రావాలి అని యువకులు కేరింతలు కొట్టారని ఆయన పేర్కొంటూ ఇది ఏ చట్ట ప్రకారం నేరం?. కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న మీకు కేసీఆర్ పాటకు నృత్యం చేయడం ఘోరంగా కనిపించిందా? అని ఆయన నిజామాబాద్ సీపీని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గణేష్ నిమజ్జనం రోజు తీసిన వీడియో చూపించి ఇందులో చట్టఉల్లంఘన ఎక్కడుందో సీపీ చెప్పాలన్నారు. కేసీఆర్ పాటలతో 10 డీజేలు పెట్టారని పది అక్రమ కేసులు పెట్టడాన్ని ప్రజాపాల నంటారా? అని ఆయన ధ్వజమెత్తారు. ఇది అంబేద్కర్ రాజ్యాంగమా? లేక కాంగ్రెస్ రాజ్యాంగ మా?, హింసాత్మక ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలు బతికే స్వేచ్ఛ లేదా అని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుడు రోహిత్ పై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. పోలీసు శాఖ కాంగ్రెస్ కు అనుబంధ విభాగంగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కనుసన్నల్లో పని చేస్తున్న నిజామాబాద్ సీపీ అకృత్యాలకు అడుపులేకుండా పోయిందన్నారు. గన్ మెన్లను తొలగించి తనకూ రక్షణ లేకుండా చేశారని, రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న తాను ప్రజా సమస్యలపై ఫోన్ చేసినా సీపీ లిఫ్ట్ చేయకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ అండదండలతో తెల్లార్లు పేకాట క్లబ్ లు జోరుగా నడుస్తున్నాయని, వీటికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎక్కడ పడితే అక్కడ మట్కా, జూదమాడు తున్నారని. విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని. 20ఏండ్లు నిండిన యువకులంతా గంజాయి మత్తులో ఊగుతుండ్రు. నల్లమట్టి స్మగ్లింగ్ సాగుతోందని,వాటిని అరికట్టకుండా కేసీఆర్ ను అభిమానించే వారిపై కేసులు పెట్టడం మీ పోలీసుశాఖకు సిగ్గు అనిపించడం లేదా? అంటూ జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి తొత్తులుగా మారిన కొందరు పోలీస్ అధికారుల అరాచకాలపై ప్రజలు ఉద్యమించాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతల సేవలో తరిస్తున్న పోలీసు అధికారుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నామని, వచ్చేది కేసీఆర్ ప్రభుత్వ మేనని వారు ఎక్కడున్నా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జీవన్ రెడ్డి హెచ్చరించారు. రోహిత్ నిర్బంధంపై ఎన్ హెచ్ ఆర్ సీ, జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా పోలీసుల చట్టవిరుద్ధ చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వస్తామని ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐపీఎస్ అధికారుల నిర్వాకంపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు పిర్యాదు చేస్తామని జీవన్ రెడ్డి వెల్లడించారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తాం



### గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లోఎమ్మెల్యేగండ్రసత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధిపనులకుజిల్లాఅడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధిపనులకుశంకుస్థాపనలు గణపురంమండలంరంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి బంగ్లాపల్లి నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకురూ.20లక్షలు,సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లేఅంతర్గతరోడ్లనిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవనప్రమాణాలుమెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకుచర్యలుతీసుకుంటామనిపేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రజల ప్రేమ, సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేస్తాం!

వార్డు వార్డుకి సిసి రోడ్ల, అండర్ డ్రైనేజీ మంజూరు.
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.
ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.
పేదోడి కంచంలో సన్నబియ్యం
ప్రజా ప్రభుత్వంలో కడుపునిండా సన్న బియ్యం





**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ పట్టణ కేంద్రంలోని 5వ వార్డులో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులతో కలసి పర్యటించి,పట్టణ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులు తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగిన జనహిత యాత్ర అన్ని విభాగాల అధికారులతో కలిసి ప్రజల వినతులను స్వీకరించి,కొన్ని సమస్యలు అక్కడి అక్కడే పరిష్కరించడం. రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అన్నారు. దేవరకొండ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయాలనే ధృడ సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వార్డులలో నూతనంగా సీసీ రోడ్ల, అండర్ డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ప్రతి వార్డులో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన చెంద వద్దని తెలిపారు ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి వార్డులలో రోడ్లు వేయడం,రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. 1.00కోటి రూపాయల నిధులతో ఎల్ఐసి ఆఫీస్ నుండి దేవి టాకీస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన 2.00కోట్లు రూపాయల టీ యూ ఫ్ ఐ సి డి నిధులతో కోర్టు నుండి పేట చెరువు వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. 1.04 లక్షల రూపాయల అమృత్ 2.0 నిధులతో తుల్చమ్మ కుంట సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది 65 లక్షల రూపాయల టీ యూ ఫ్ ఐ సి డి నిధులతో కట్టేమిల్లు నుండి తాటికోల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. పట్టణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి, పిల్లల భవిష్యత్తు కోసం విద్యా వాతావరణం బలోపేతం చేయడమే మా ప్రధాన లక్ష్యం ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు,అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఖాతాదారుల సహకారం, ఆదరణతో గాయత్రి బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**అక్షరవిజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో 2000 సంవత్సరములో గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ను స్థాపించి నేటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయికల్ పట్టణ పట్టణంలోని గాయత్రి బ్యాంకు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రాయికల్ శాఖ కార్యాలయంలో గురువారం సిబ్బంది కేకును కట్టి చేసి సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్యాంకు 25 సంవత్సరాల వార్షిక మహోత్సవ కార్యక్రమంలో రాయికల్ శాఖ ఇంచార్జ్ సోమ మధు మాట్లాడుతూ మా గాయత్రి బ్యాంకు సీ.ఈ.వో వనమాల శ్రీనివాస్ దూరదృష్టి,అంకితభావం, అహర్నిశల శ్రమ, కృషి,పట్టుదల తో ఒక చిన్న నిరాడంబరమైన ప్రారంభం నుండి నేడు 66 శాఖలతో ?35 వేల కోట్ల పైగా వ్యాపార పరిమాణంతో గాయత్రి బ్యాంకు ను తెలంగాణలో అగ్రగామిగా సహకార బ్యాంకుగా తీర్చిదిద్దిన సీ.ఈ.ఓ శ్రీనివాస్ కు కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ,రాయికల పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకుంటున్నారని, వినియోగదారులకు 'సేవింగ్ మరియు కరెంటు ఖాతాలను తక్షణమే తెరిపిస్తూ మా యొక్క సేవలను






అందిస్తున్నామని రుణాలపై ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలులేవని, "డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీరేట్లను" అందిస్తున్నామని తెలిపారు రైతులకు వ్యాపారులకు ఖాతాదారులకు బంగారు అభరణాలపై, ఆస్తి తనఖా లపై రుణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఖాతాదారులకు 'గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా' సౌకర్యాన్ని అందిస్తున్నామన్నారు. ఖాతాదారులకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను సత్వరమే అందించడానికి సిద్ధంగా ఉన్నామని మధు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవి బ్యాంకు సిబ్బంది గంగుల రాము,తునికి సుష్మ జక్కుల రాజేష్, ఎం.డి. అసిపుద్దీన్, లక్క మహేష్, కల్లెడ నితిన్, కలమడుగు మల్లేష్, గంగాధర్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులను తీవ్ర గా గాయపరిచిన కేసులో ఒక్కొక్కరికి 5 సం.రాల జైలు శిక్ష 1,000/-జరిమానా

**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం బాపూజీ తండా కు చెందిన క్రాంతి కాంతమ్మకు సుమారు 20 సం.రాల క్రితం గరిడేపల్లి మండలం లుంబా తాండకు చెందిన గూగులోతు బాలుతో వివాహం కాగా వారికి ఇద్దరు పిల్లలు. 2015 సం.రంలో బాలు అనారోగ్యంతో చనిపోగా కాంతమమ్మ లుంబా తాండలోనే ఉంటూ తన పిల్లను పెంచుకొచుండగా, అదేసమయంలో అదే తాండకు చెందిన గూగులోతు బాబు తండ్రి కొట్య పరిచయం అయినాడు. ఇద్దరు చనువుగా ఉంటుండగా, అట్టి విషయం తెలిసి కాంతమ్మ తమ్ముడు బాణోతు శివ ఏ సేవ్య పలుమార్లు హెచ్చరించిన వివనందున వారిద్దరిని చంపాలనుకున్నాడు. అదే విషయం తన బామ్మర్దులు గూగులోతు శంకర్, గూగులోతు బాలు, మేనమామ గూగులోతు చెన్నా కు చెప్పినాడు. తేదీ 10.03.2018 రోజున ఉదయం కాంతమ్మ బాబు బండి ఎక్కి గరిడేపల్లి ఎక్కడం శంకర్, చెన్నా చూసి శివకు అదే విషయం చెప్పినారు.

అదే రోజు సాయంత్రం నలుగురు కల్మల్ చెరువు గ్రామంలో మద్యం సేవించి, శివ, శంకర్, బాలు చెన్నాను వారి వచ్చేది చూసి చెప్పమని ముగ్గురు బండిపై సీత్లా తండా కల్వర్ట్ వద్ద కాపు కాయగా, అదే రోజు రాత్రి 10-30 గంటల సమయంలో గూగులోతు బాబు గరిడేపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ లో డ్యూటీ ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా కల్మల్ చెరువు రోడ్ వద్ద కాంతమ్మ ఎక్కించుకొని వెళ్తుండగా, కల్మల్ చెరువు గ్రామంలో చెన్నా వీరి రాకను గమనించి శివకు ఫోన్ చేసి చెప్పినాడు. బాబు, కాంతమ్మ ఇద్దరు సీత్లా తండా బ్రిడ్జ్ వద్దకు రాగానే శివ, శంకర్, బాలు ముగ్గురు రోకలి బండలతో, క్రికెట్ స్టిక్స్ తో బాబు కాంతమ్మపై దాడిచేసి బాగా కొట్టి గాయపర్చగా బాబు తప్పించుకొని పొలాల్లో దాచుకోగా, కాంతమ్మ అపస్మారక స్థితిలో పడిపోగా వెంటనే నేరస్తులు అక్కడ నుండి పారిపోగా, అది చూసి గూగులోతు నాగేందర్ పిర్యాధీ అగు గూగులోతు లుంబా కు ఫోన్ చేసి చెప్పగా, వెంటనే అట్టి ప్రదేశానికి వెళ్ళి గాయపడిన బాబు, కాంతమ్మను చికిత్స నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లి అక్కడ నుండి బాబును చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హాస్పత్రికి తరలించి పిర్యాధు ఇవ్వగా గూగులోతు లుంబా పిర్యాధీ మేరకు అప్పటి ఎస్ ఐ వై.సైదులు సీర్. నెంబర్. 49/2018 యు/ ఎస్ 307,341 ఆర్/ డబ్ల్యు 34 ఐపీసీ ప్రకారముగా కేసు నమోదు పరిచి సాక్షులను, బాధితులంను విచారించి చార్జ్ షీట్ కోర్ట్ లో సమర్పించినారు.

సాక్షుల విచారణ అనంతరం పై నలుగురిపై నేరారోపణ రుజువైనందున ఈ రోజు అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ డి ఆర్ . రాధాకృష్ణ చవాన్ ఒక్కొక్కరిపై 5 సం. రాల జైలు శిక్ష తో పాటు 1000/- జరిమాన విధించారు.జరిమానా చెల్లించని సమక్షంలో తల నెల రోజుల సాదారణ శిక్ష అనుభవించాలని సూచించినారు.

ఇట్టి కేసును జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు, కోదాడ డి.ఎస్.పి హుజూర్ నగర్ సీఐ సూచనల మేరకు ఎస్సై నరేశ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ.సిలువేరు వెంకటేశ్వర్లు సహకారంతో కోర్ట్ కానిస్టేబుల్స్ అగు బొడ్డుపల్లి సైదులు, రాము లకు ఉన్నతాధికారుల సూచనలు వివరించి ముద్దాయిలకు శిక్ష పడే విదంగా విధులు నిర్వహించినారు.


# కొత్తగూడెం మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ దశదినకర్మ లో పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఇటీవల యాక్సిడెంట్ అయ్యి చికిత్స పొందుతూ చనిపోగా అతని దిశా దినకర్మలో పాల్గొని మాట్లాడుతూ ప్రసాదు లేని లోటు ఎప్పటికీ తీరద ని ప్రసాదు ఎన్నో మంచి కార్యక్రమాలు ఊరు కోసం చేశాడని ప్రసాద్ ఎప్పుడు పార్టీ కోసం చురుగ్గా పనిచేసేవారు అని కొత్తగూడెం ప్రజలకు ఎలాంటి సమస్య లేకుండా ఎల్లవేళలా కాపాడుకుంటూ వచ్చారని అలాంటి ప్రసాద్ కి ఇలా జరగడం చాలా బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి కొత్తగూడెం టిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు

# కదులుతున్న రైలు ఎక్కబోతు కాలు జారిపడ్డ ప్రయాణికుడు

**అక్షర విజేత కృష్ణ :** కదులుతున్న రైలు ఎక్కబోతు ప్రమాదవశాత్తు కాలు జారిపడి రెండు కాళ్లు కట్ అయిపోయిన సంఘటన గురువారం కృష్ణా రైల్వే స్టేషన్ లో జరిగింది. కృష్ణా రైల్వే పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ కృష్ణ రేల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుండగా రాయచూరు జిల్లా నివాసి లక్ష్మణ్ వయస్సు 60 సంవత్సరాలు గా గుర్తించారు. అనంతరం చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అని తెలిపారు



# స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

ప్రజలతో ప్రేమగా మమేకం కావాలి
బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ కుటుంబం దోపిడీ
మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**అక్షరవిజేత,పాపన్నపేట :** స్థానిక ఎన్నికల్లో తమ సత్తాను చాటాలని బీజేపీ శ్రేణులకు మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం రఘునందన్ రావు పిలుపునిచ్చారు. పదేళ్లపాటు బంగారు తెలంగాణ పేరుతో కేసీఆర్ కుటుంబం దోచుకొని, ఆస్తుల కోసం కుటుంబ తగాదాలు మొదలయ్యాయన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో గురువారం జరిగిన సేవాపక్షం మండల స్థాయి కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. సమావేశ అనంతరం ప్రజల నుండి ఆర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరించారు.మరికొన్నిటిని తన నిధులతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అంటే డబ్బుతో కాదు ప్రజల్లో ఉండి వారి ప్రేమను గెలవాలని సూచించారు. జనం గుండెల్లో చోటు సంపాదించిన వాడే నిజమైన నాయకుడన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తనను ఓడించేందుకు ప్రత్యర్థులు కోట్లు ఖర్చు చేసి ఓటమి పాలయ్యారని విషయాన్ని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎన్నో దేశాల్లో నాయకుడు సరిగా లేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు.నరేంద్ర మోదీ 11 ఏళ్లపాలనలో దేశంలో 25కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. మండలంలో తొమ్మిది గ్రామాల్లో సీసీ రోడ్లు, 15 గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.మరిన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.యువనాయకులు ప్రజలకు తెలిసేలా కేంద్ర పథకాలు వివరించాలని బీజేపీ నాయకులకు పిలుపునిచ్చారు. మోదీ నాయకత్వంలో ప్రపంచం గర్వించేలా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.సేవా పక్షం అనే పేరుతో సెప్టెంబరు 17నుంచి అక్టోబరు 2వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.కార్యకర్తలు తమకు తోచిన స్థాయిలో రక్తదానం, పేదలకు సరకులు పంపిణీ, రోగులకు పళ్లు, పేదలకు అన్నదాన శిబిరాలు నిర్వహించి మోదీపై తమ అభిమానం చాటాలన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సంతోష్ చారి, నాయకులు బికొండ రాములు, లక్ష్మణ్,నాగభూషణం తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు యూరియా కష్టాలు

రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్



**అక్షర విజేత, తాండూరు :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క బస్తా యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆరోపించారు.గురువారం పెద్దేముల్ సొసైటీ ముందు రైతులు వర్షంలో యూరియా కోసం క్యూ లైన్ లో నిల్చున్న ఫోటోలను,వీడియోలను సోషల్ మీడియాలో చూసి చలించి పోయారు.ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన లో రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంటలు పండించుకోవడానికి ఉపయోగించే యూరియా కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో రైతులు క్యూలైన్ లో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తే ప్రస్తుతం ప్రభుత్వం రైతులను యూరియా కోసం క్యూలైన్ లో ఒక్క యూరియా బస్తా కోసం వర్షం లో నిలబెట్టడం సిగ్గుచేటని అన్నారు.పెద్దేముల్ సొసైటీ బుధవారం 225 బస్తాల యూరియా వస్తే ఆ యూరియాను తమ పంటల కోసం తీసుకెళ్లడానికి వేల మంది రైతులు సొసైటీ ముందు పడిగాపులు కాయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి పరాకాష్టా అని అన్నారు.గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు కూడా రైతులకు యూరియా కష్టాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయడానికి కూడా చేతకావడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను, రైతులకు అందని యూరియా కష్టాలను చూసి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ సరిపడ యూరియా అందేలా చర్యలు తీసుకొని దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జాతీయ ఉపాధి హామీ పథకం వర్తింపు



నార పోగు సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు

**అక్షర విజేత ఖమ్మం:-** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రతి లబ్ధిదారులు వారి ఇంటి పని వారే కూలిపని చేసుకుంటూ ఉన్నట్లయితే ఉపాధి హామీ పథకం వర్తిస్తుంది. ఈ పథకాన్ని సంబంధిత అధికారుల ద్వారా లబ్ధి పొందవలసిందిగా తెలియపరచడమైనది.

# కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్లే గ్రూప్-1 పరీక్ష లో అవకతవకలు

సిట్టింగ్ జ్యూడీషియల్ కమీషన్ ఏర్పాటు చేయాలి
తాండూరులో బీఆర్ఎస్వీ నాయకుల డిమాండ్

**అక్షర విజేత,తాండూరు :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్ష దొంగలను గుర్తించి.. కఠిన చర్యలు తీసుకోవాలని తాండూరు బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీను పిలుపు మేరకు గురువారం తాండూరు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు జోగుల ఎబినేజర్ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా నాయకులు దత్తాత్రేయ రావు తదితరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తాండూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లోని విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే గ్రూప్-1 పరీక్షలలో అవకతవకలు జరిగాయని విమర్శించారు. ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువత ఆశలను వమ్ము చేసిందని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీఓ నెం.29ను రద్దుచేయాలని అన్నారు. మళ్లీ గ్రూప్1 పరీక్షలకు నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. హైకోర్టు ఆదేశించిన విధంగా సిట్టింగ్ జ్యూడీషియల్ కమీషన్ ఏర్పాటు చేసి.. గ్రూప్1 దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మోసపూరిత కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.




# ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జడ్పీహెచ్ఎస్ చేల్పూర్ విద్యార్థులు



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన69వఎస్ జె ఎఫ్ మండల స్థాయి క్రీడల్లో జెడ్పిహెచ్ఎస్ చేల్పూర్ విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరిచిబహుమతులు గెలుచుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ తెలియజేశారు. కబడ్డీ ఖో ఖో,వాలీబాల్ అండర్-14, అండర్-17 క్రీడల్లో మొదటి, ద్వితీయ బహుమతులు గెలుచుకొని ఎస్ జి ఎఫ్ మండల స్థాయిఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకుని పాఠశాల కీర్తిని చాటారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఫిసికల్ డైరెక్టర్ ఎం. సాంబరాజు ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

జిల్లా అటవి అధికారి వికాస్ మీనా









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అటవి అధికారి వికాస్ మీనా, డివిజన్ అధికారి సుధాకర్ రావు, ఆర్మూర్ డివిజన్ అధికారి భవానీ శంకర్ లు అటవి శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో అమరులైన అధికారులకు నివాళ్ళర్పించారు. నిజామాబాద్ జిల్లాలో అటవి భూములను కాపాడే ప్రయత్నంలో అసువులు బాసిన ఎఫ్ఆర్ వో గంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగాక్షేమాలను తెలుసుకున్నారు. జాతీ సంపద అయిన అటవి ప్రాంతాన్ని, వన్యప్రాణులను, ఉత్పత్తులను కాపాడే ప్రయత్నంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ వోలు సంజయ్ గౌడ్, రాధికా, గంగాధర్, శ్రీనివాస్, రవీంధర్ లతో పాటు అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాలలో ప్రత్యేక క్యాంపు






**అక్షర విజేత గజ్వేల్ :** బేగంపేట హైదరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ద్వారా యూనిట్2,యూనిట్5 విద్యార్థులు మర్కూక్ మండలం లోని ఎర్రవల్లి,మరియు జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల గ్రామాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నారు.వారం రోజులపాటు సెప్టెంబర్ 11వ తేదీ నుండి సెప్టెంబర్ 17వ తేది వరకు రెండు గ్రామాల్లో స్వచ్ఛభారత్,హరితహారం మరియు గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తారని గురువారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ డి.సరిత,డాక్టర్ బి.ప్రసన్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో వాలంటీర్లతో ముచ్చటించి పలు సూచనలు చేశారు.చైర్మన్ వెంకటేష్ సభ్యులు కాంట్రాక్టర్ బాలచంద్రం,కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఎర్రవల్లి ఫంక్షన్ హాల్ లో వసతులను అందించి వాలంటరీలను వృద్ధులోకి రావాలని ప్రోత్సహించారు.ఈ క్యాంపుకు మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి,ఇటికాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్,పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు అని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు తెలిపారు.

## భారత్‌పై చైనా ట్రేడ్‌వార్



వాణిజ్య రంగంలో చైనా విస్తరణవాదం భారత్‌కు తలనొప్పిగా మారింది. ఇండియా మార్కెట్లను ఆక్రమించుకోవడంతోపాటు పారిశ్రామికరంగాన్ని తమపై పూర్తిగా ఆధారపడేలా చేసుకోవాలనేది చైనా లక్ష్యం. దీంతో భారత్ తన విదేశాంగ విధానంలో మార్పులు చేసి 'చైనా ప్లస్ వన్' విధానాన్ని అవలంబిస్తూ ఆ దేశంలోని కంపెనీలను ఆకర్షిస్తుండటం చైనాకు కంటగింపుగా మారింది. దీంతో భారత్‌పై అప్రకటిత వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్‌కు చైనా నుంచి ముప్పు ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. ఇది మరోమారు నిరూపితమైంది. ఇరు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దు సమస్యలను సహేతుకంగా, న్యాయంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దామని, పరస్పరం అర్థం చేసుకుని మసలుకుందామని ఆరు పాయింట్లతో ఒప్పందం చేసుకున్న చైనా మరోవైపు పన్నాగాలకు పదునుపెడుతున్నది. శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన భారత్‌ను దెబ్బకొట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నది. అందులో భాగంగా వాణిజ్య యుద్ధానికి తెరతీసింది. భారత్ దిగుమతి చేసుకునే కీలక పరికరాలు, యంత్రాలపై అప్రకటిత ఆంక్షలు విధించింది. భారత్‌లోని అనేక రంగాలు చైనా ఎగుమతులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఇప్పుడీ ఆంక్షల కారణంగా వాటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఏర్పడింది.

# డిటెక్టివ్ స్నిగ్ధ



'ఇన్‌స్పెక్టర్ రుద్ర మొబైల్ ఫోన్ రీచ్ అవ్వట్లేదు. ఆయనతో వెంటనే మాట్లాడాలి' ఫోన్ లిఫ్ట్ చేసిన హెడ్‌కానిస్టేబుల్ రామస్వామితో డిటెక్టివ్ స్నిగ్ధ కంగారుగా చెప్తూపోయింది. 'సార్ ఓ పనిమీద నర్సాపూర్ వెళ్లారు మేడమ్. ఫారెస్ట్‌లో సిగ్నల్ లేనట్టుంది. స్టేషన్‌కి రాగానే చెప్తా' బదులిచ్చాడు రామస్వామి. గంట తర్వాత..మొబైల్ సిగ్నల్ కనెక్ట్ అవ్వడంతో అప్పటికే స్నిగ్ధ పంపిన వాయిస్ మెసేజ్ రుద్రకు చేరింది. 'రుద్ర.. నేను స్నిగ్ధను. ఓ ముఖ్యమైన విషయం నీతో మాట్లాడాలి. సిటీలో టెర్రర్ ఎటాక్ జరుగబోతున్నది. నేను ఎలాగోలా డూప్లికేట్ కోడ్‌ను లాకెట్‌పై ప్రింట్ చేయించా. దాన్ని డీ-కోడ్ చేయాలి. త్వరగా ఇంటికి రా..' ఇదీ ఆ వాయిస్ మెసేజ్ సారాంశం. అది విన్న రుద్ర ఒక్కసారిగా కారుకు బ్రేకులు వేశాడు. అది వినగానే తన కాళ్ల కింద భూకంపం వచ్చినంత పనైంది. వెంటనే తేరుకున్న రుద్ర.. డీసీపీ సత్యనారాయణకు వివరాలు చెప్పాడు. స్నిగ్ధ ఇంటికి వెళ్తున్నట్టు సమాచారమిచ్చాడు. సత్యనారాయణ తాను కూడా అరగంటలో అక్కడ ఉంటానని రుద్రతో చెప్పాడు.

**మరోగంట తర్వాత..**

స్నిగ్ధ ఇంటిముందు అప్పటికే అంబులెన్స్ ఆగి ఉంది. పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతా గందరగోళంగా ఉంది. అసలేం జరుగుతున్నదో రుద్రకు అర్థం కావడంలేదు. భయంభయంగా ఇంట్లోకి వెళ్తున్న రుద్రకు సత్యనారాయణ ఎదురుపడ్డాడు. డీసీపీ అంత టెన్షన్‌గా, బాధతో ఉండటాన్ని రుద్ర ఎన్నడూ చూడలేదు. 'ఏమైంది సార్?' ఆందోళనగా ప్రశ్నించాడు రుద్ర. 'స్నిగ్ధను ఎవరో గన్‌తో కాల్చిచంపారు. ఇంతకాలం మనకు సాయపడ్డ ఆమె మనల్ని వదిలి వెళ్లినందుకు బాధపడాలో.. టెర్రర్ ఎటాక్ నుంచి నగర ప్రజలను ఎలా కాపాడుకోవాలో అర్థంకాక ఆందోళనపడాలో ఏం తోచట్లేదు' అంటూ గద్గద స్వరంతో చెప్తూ కుర్చీలో కూలబడ్డాడు డీసీపీ. రుద్రకు స్నిగ్ధ కాలేజీ స్నేహితురాలు. కేసులను సాల్వ్ చేయడంలో ఎన్నోసార్లు పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సాయపడింది. గతమంతా ఒక్కసారిగా రుద్రకు గుర్తొచ్చి కండ్లలో నీళ్లు తిరిగాయి. 'రుద్ర.. మన స్నిగ్ధను ఎవరు చంపారో ముందు కనిపెట్టాలి. అలాగే, ఆ టెర్రర్ ఎటాక్ కోడ్‌ను డీ-కోడ్ చేసి జరగబోతున్న విధ్వంసాన్ని ఆపాలి' నిశ్చయంగా చెప్పాడు డీసీపీ. అదే తన లక్ష్యంగా తలాడించాడు రుద్ర. పోస్ట్‌మార్టానికి స్నిగ్ధ డెడ్‌బాడీని పంపించారు. ఫోరెన్సిక్ టీమ్ క్లూస్ కోసం ఇల్లంతా వెతకడం ప్రారంభించింది. ఇంతలో.. 'సార్.. ఇంటి చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఏవీ పనిచేయట్లేదు' చెప్పాడు రామస్వామి. రుద్రలో అనుమానాలు పెరగసాగాయి. 'బాబాయ్.. నిఖేశ్‌కు స్నిగ్ధ మ్యాటర్ చెప్పారా?' అడిగాడు రుద్ర. 'లేదు సార్.. ఇప్పుడే చెప్తాను' అని సమాధానం ఇచ్చిన రామస్వామి ఫోన్ కలిపాడు. నిఖేశ్, స్నిగ్ధ భార్యాభర్తలు. నిఖేశ్ కూడా ఒక డిటెక్టివ్. అయితే, ఓ ప్రైవేట్ ఏజెన్సీలో పనిచేస్తున్నాడు. స్నిగ్ధ ఇండిపెండెంట్ డిటెక్టివ్‌గా కొనసాగుతున్నది. 'నిఖేశ్ గారూ నమస్తే, నేను హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి' ఫోన్‌లో అన్నాడు రామస్వామి. 'నమస్తే సార్.. చెప్పండి. చాలారోజుల తర్వాత గుర్తొచ్చాం?' ఆటపట్టించినట్టు అన్నాడు నిఖేశ్. 'సార్.. మన స్నిగ్ధ మేడమ్‌ను ఎవరో హత్య చేశారు. మీరు త్వరగా రండి' అసలు విషయం చెప్పాడు రామస్వామి. 'వాట్.. ఏంటి మీరు మాట్లాడేది?' అంటూ షాక్‌కు గురైన నిఖేశ్ విజయవాడ నుంచి వెంటనే బయల్దేరుతున్నట్టు చెప్పాడు. మరుసటిరోజు.. కేసు తీవ్రత దృష్ట్యా ప్రత్యేక అనుమతులతో స్నిగ్ధ డెడ్‌బాడీకి పోస్ట్‌మార్టం చేయించి బాడీని బంధువులకు అప్పగించారు. స్నిగ్ధ పార్థివ దేహం వద్దకు చేరిన సన్నిహితులు నివాళులు అర్పిస్తున్నారు. సాక్ష్యాలు చెదరకుండా ఇంట్లోని క్రైమ్ స్పాట్‌ను బారికేడ్లతో పోలీసులు రిస్ట్రిక్ట్ చేశారు. కాసేపటి క్రితం.. నిఖేశ్ వచ్చాడు. 'స్నిగ్ధా' అంటూ గుండెలవిసేలా ఏడ్చాడు. అతణ్ని ఆపడం ఎవరితరమూ కాలేదు. 'నిఖేశ్.. కంట్రోల్ యువర్ సెల్ఫ్. ఇప్పుడు మనం చేయాల్సింది చాలా ఉంది. యూజ్ ఏ డిటెక్టివ్.. మీ సాయం ఇప్పుడు మాకు చాలా అవసరం' అంటూ రుద్ర సముదాయిస్తూనే నిఖేశ్‌ను పక్కకు తీసుకెళ్లాడు. కాసేపటికి తనలో తాను తమాయించుకొన్న నిఖేశ్.. 'రుద్ర.. స్నిగ్ధను ఎవరు చంపారో తెలిసిందా?' అని అడిగాడు. లేదన్నట్టు తలూపాడు రుద్ర. 'గన్‌పౌడర్ శాంపిల్స్‌ని ఫోరెన్సిక్‌కి పంపించలేదా?' తిరిగి ప్రశ్నించాడు నిఖేశ్. 'అదీ ట్రై చేశాం నిఖేశ్. అయితే, హంతకుడు చాలా తెలివిగా ఆ సాక్ష్యాన్ని కూడా దొరక్కుండా జాగ్రత్తపడ్డాడు' బదులిచ్చాడు రుద్ర. 'ఒక భర్తగా ఆ హంతకుడిని పట్టుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది' నిశ్చయంగా అన్నాడు నిఖేశ్. 'అంతేకాదు నిఖేశ్.. సిటీలో టెర్రర్ ఎటాక్‌కు కొందరు ఉగ్రవాదులు కుట్రపన్నారు. ఆ విషయాన్ని కూడా ఛేదించాల్సిన బాధ్యత నీపైనే ఉంది' అన్నాడు రుద్ర. అర్థం కానట్టు కాస్త ఆశ్చర్యపడ్డ నిఖేశ్.. 'ఏంటి రుద్ర? టెర్రర్ ఎటాక్ ఏంటి?' అంటూ షాకయ్యాడు. 'అవును నిఖేశ్. సిటీలో టెర్రర్ ఎటాక్ జరుగబోతున్నదని స్నిగ్ధనే నాకు వాయిస్ మెసేజ్ పంపింది. అదేంటో తెలుసుకొందామని ఇక్కడికి వచ్చేసరికి నువ్వు ఆమెను చంపేశావ్' అన్నాడు రుద్ర. తొలుత కంగుతిన్న నిఖేశ్.. నాలుగు దెబ్బలుపడేసరికి అసలు విషయం కక్కాడు. స్నిగ్ధను తానే చంపినట్టు ఒప్పేసుకొన్నాడు. కానీ, డూప్లికేట్ కోడ్ ఉన్న స్నిగ్ధ లాకెట్ ఏమైందో తనకు తెలియదని తెగేసి చెప్పాడు. ఆ విషయం పక్కనపెడితే, స్నిగ్ధను నిఖేశ్ హత్య చేశాడని రుద్ర ఎలా కనిపెట్టాడు?

**సమాధానం:** రామస్వామి ఫోన్‌లో.. స్నిగ్ధ హత్యకు గురైనట్టు మాత్రమే చెప్పాడు. అయితే, 'గన్ పౌడర్ శాంపిల్స్‌ని ఫోరెన్సిక్‌కి పంపించలేదా?' అంటూ గన్‌తో కాల్చడంవల్లే స్నిగ్ధ చనిపోయినట్టు పోలీసులు చెప్పకముందే నిఖేశ్ చెప్పాడు. అలా దొరికిపోయాడు. కాగా, తాను పనిచేస్తున్న ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీ వ్యక్తులు.. ఉగ్రవాదులతో చేతులు కలిపారని, సిటీలో బాంబుదాడులకు కుట్రపన్నారని నిఖేశ్ పోలీసులకు చెప్పాడు. ఎక్కడెక్కడ బాంబులు పెట్టారు? అవి ఎప్పుడు పేలుతాయో మాత్రం తనకు తెలియదని, దానికి సంబంధించిన కోడ్ మాత్రం స్నిగ్ధకు తెలిసిందని పేర్కొన్నాడు. దీంతో ఆమెను చంపాలంటూ తనను పురమాయించారని, లేకపోతే తనను చంపుతామని బెదిరించారని చెప్పాడు. గత్యంతరం లేకనే స్నిగ్ధను చంపినట్టు పేర్కొన్నాడు. దీంతో ఉగ్రవాదుల స్థావరానికి బయల్దేరింది రుద్ర అండ్ టీమ్.

## మహా కుంభమేళాకు వెళ్తున్నారా మీ కోసమే ఐఆర్‌సీటీసీ స్పెషల్ ప్యాకేజీ



త్వరలోనే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా మొదలవనున్నాయి. జనవరి 13న సంక్రాంతి సందర్భంగా మొదలై.. దాదాపు 45 రోజుల పాటు సాగనున్నది. ఈ కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి త్రివేణి సంగమంలో స్నానాలు చేయనున్నారు. ఈ సారి ఉత్సవానికి ఈ సారి దాదాపు 40కోట్ల మందికిపైగా వస్తారని అంచనా. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే ఈ మహా కుంభమేళాకు మీరు కూడా వెళ్లానుకుంటున్నారా..? అయితే, మీకో గుడ్‌న్యూస్. ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు హాజరవడంతో పాటు వారణాసిలో కొలువైన కాశీ విశ్వేశ్వరుడు, అయోధ్య రామయ్య దర్శనం చేసుకునే వీలు కల్పిస్తున్నది ఐఆర్‌సీటీసీ టూరిజం. కుంభమేళా సందర్భంగా 'మహా కుంభ్ పుణ్య క్షేత్ర యాత్ర' పేరుతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. మహా కుంభ్ యాత్రలో పర్యటన ఎనిమిది రోజులు, ఏడు రాత్రులు సాగుతుంది. జనవరి 20న ప్రారంభమవుతుంది.

**యాత్ర ఇలా మొదలు..**

కుంభ్ యాత్ర టూరిజం ప్రత్యేక ప్యాకేజీలో పర్యటన సికింద్రాబాద్ నుంచి మొదలవుతుంది. 20న మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్‌లో భారత్ గౌరవ్ రైలు బయలుదేరుతుంది. ప్యాకేజీలో భాగంగా కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండి, తుని, దువ్వాడ, విజయనగరం, కుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలాసోర్, టాటానగర్ మీదుగా ప్రయాణం సాగుతుంది. మూడురోజు మధ్యాహ్నం ఒంటిగంట వరకు రైలు బెనారస్ చేరుకుంటుంది. రైల్వేస్టేషన్ నుంచి హోటల్‌కు చేరుకుంటారు. సాయంత్రం గంగాహారతిని వీక్షిస్తారు. రాత్రి వారణాసిలోనే బస ఉంటుంది. ఇక నాలుగో రోజు బ్రేక్‌ఫాస్ట్ చేసుకొని వారణాసి నుంచి రోడ్డు మార్గం ద్వారా ప్రయాగ్‌రాజ్ బయలుదేరి వెళ్తారు. ప్రయాగ్‌రాజ్ చేరుకున్న తర్వాత సొంత ఖర్చులు భరించి కుంభమేళా జరిగే స్థలానికి వెళ్తారు. రాత్రి ప్రయాగ్‌రాజ్‌లోనే బస ఉంటుంది. ఐదోరోజు మళ్లీ ప్రయాగ్‌రాజ్‌నుంచి రోడ్డు మార్గం ద్వారా వారణాసికి చేరుకుంటారు. ఆ తర్వాత కాశీ విశ్వేశ్వరుడు, అన్నపూర్ణ అమ్మవార్ల దర్శనం ఉంటుంది. ఆ రోజు వారణాసి నుంచి మధ్యాహ్నం వరకు అయోధ్యకు చేరుకుంటారు. రామ్ మందిర్, హనుమాన్ ఘర్హిలో దర్శనాలు చేసుకొని రాత్రి తిరిగి ప్రయాణం మొదలవుతుంది. డిన్నర్ రైలులోనే ఉంటుంది. ఏడోరోజు టాటానగర్, బాలాసోర్ మీదుగా రైలు ప్రయాణం ఉంటుంది. ఎనిమిదో రోజుఉదయం 8 గంటలకు విజయనగరం చేరుతుంది. సికింద్రాబాద్‌కు రాత్రి 11.30 గంటలకు రైలు చేరుకుంటుంది. దాంతో ప్యాకేజీలో పర్యటన ముగుస్తుంది.

**ప్యాకేజీ ధరలు ఇవీ..**

ఐఆర్‌సీటీసీ మహా కుంభ్ పుణ్యక్షేత్ర యాత్రలో మూడు ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. ఎకానమీ, స్టాండర్డ్ (థర్డ్ ఏసీ), కంఫర్ట్ (2ఏసీ)లో ప్రయాణం ఉంటుంది. ఎకానమీ క్లాస్ ప్యాకేజీ ధర రూ.22635, ఐదునుంచి 11ఏళ్లలోపు పిల్లలకు రూ.21,740గా ధర నిర్ణయించారు. థర్డ్ ఏసీలో ధర రూ.31,145, పిల్లలకు రూ.30,095.. సెకండ్ ఏసీలో ధర రూ.38,195.. పిల్లలకు రూ.39,935గా నిర్ణయించింది. రైలులో మొత్తం 271 సీట్లు ఉండగా.. 105 స్లీపర్, 116 థర్డ్ ఏసీ, 50 సెకండ్ ఏసీ బెర్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. ఎకానమీ క్లాస్ పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. స్టాండర్డ్ కేటగిరిలో పర్యాటకులకు ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. కంఫర్ట్ కేటగిరిలోని పర్యాటకులకు ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనాల్లోనూ ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్‌తో పాటు వసతి ఉంటుంది. పర్యాటకులకు ఇన్సూరెన్స్ సైతం వర్తిస్తుంది. వివరాలకు %ఆతీష్తిశీబతీఅంఎ.ఊశీఎ%లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది.

## వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు



పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మొటిమల సమస్యకు..**

ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.

**గాయాలు, పుండ్లకు..**

వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి.

**శిరోజాల ఆరోగ్యానికి..**

శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.

**దంతాలు, చిగుళ్లకు..**

వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్ వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం



అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు.ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

### భారీ నష్టాలతో మొదలైన

## స్టాక్ మార్కెట్లు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం ఉదయం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ వారంలో 5,6 తేదీలలో ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా ఏఫ్ఎమ్‌సీజీ, బడ్జెట్ కేటాయింపుల వల్ల వ్యవసాయ ఆధారిత స్టాక్స్ మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. శనివారం ముగింపు (77, 505)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 500 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 750 పాయింట్లు కోల్పోయి 76, 756 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 672 పాయింట్లు కోల్పోయి 76, 833 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 239 పాయింట్ల నష్టంతో 23, 243 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, నైకా, యూపీఎల్, టీవీఎస్ మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హుడ్కో, మదర్సన్, సైమన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు భారీ నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 725 పాయింట్ల నష్టాంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 479 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ ప్రస్తుతానికి 87.16గా ఉంది.

## ఎయిరిండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్

**రూ.1,499కే విమాన టికెట్**




ఎయిరిండియా "నమ స్తే వరల్డ్" పేరిట ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రకటించింది. అన్ని రకా ల క్లాస్‌లకు ఇది వర్తిస్తుంది. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన ఈ టికెట్ల విక్రయం గురువారం అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. ఈ టికెట్లపై కస్టమర్లు ఫిబ్రవరి 12వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ మధ్యలో తమకు అనుకూలమైన ఏ తేదీల్లో అయినా ప్రయాణించవచ్చు. విదేశీ గమ్యాలను ఎంచుకునే వారు విదేశీ కరెన్సీలో కూడా చెల్లింపులు చేయవచ్చు. దేశీయంగా ఎకానమీ క్లాస్ ధర రూ.1,499, ప్రీమియం ఎకానమీ ధర రూ.3,749, బిజినెస్ క్లాస్ ధర రూ.9,999గా నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ గమ్యాలకు ఎకానమీ క్లాస్ రూ.12,577, ప్రీమియం ఎకానమీ క్లాస్ రూ.16,213, బిజినెస్ క్లాస్ ధర రూ.20,870గా ప్రకటించింది.

## అనిశ్చితికి తెర!



దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది...

### అనిశ్చితికి తెర!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో మార్కెట్లలో అనిశ్చితికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇకపై జియో పొలిటకల్ పరిస్థితులు, ట్రంప్ టారిఫ్సను బట్టి మార్కెట్లు కదలాడొచ్చు. బడ్జెట్ నేపథ్యంలో ఫైనాన్స్, డిఫెన్స్, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇన్‌ఫ్రా, అగ్రి షేర్లు పుంజుకునే అవకాశం ఉంది. ఫియర్ ఇండెక్స్ విక్స్ మళ్లీ 15 శాతం దిగువకు చేరింది.

### స్టాక్ రికమండేషన్స్

**ఫీనిక్స్ మిల్స్:** ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తోంది. మంచి రివార్డు రేషియోతో దొరుకుతున్నాయి. తాజా ఆర్థిక ఫలితాలు బాగానే ఉన్నాయి. రిలేటివ్ స్ట్రెంత్ పెరుగుతోంది. చివరి ఆరు సెషన్లలో ఈ షేరు 21 శాతం మేర లాభపడటం గమనార్హం. గత శనివారం రూ.1,764 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950/ 2,000 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,650 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కావేరీ సీడ్స్:** జీవితకాల గరిష్ఠం తర్వాత ఈ కౌంటర్‌లో 32 శాతం మేర దిద్దుబాటు జరిగింది. కొన్ని నెలల సుదీర్ఘ కన్సాలిడేషన్ తర్వాత చక్కని మూమెంటమ్ ప్రదర్శిస్తోంది. నిఫ్టీతో పోలిస్తే జోరు కనబరుస్తోంది. ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో లభిస్తోంది. గత శనివారం రూ.965 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.940 శ్రేణిలో ప్రవేశించి రూ.1,050 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.910 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కార్ ట్రేడ్:** నష్టాల మార్కెట్లు ఈ షేరు పటిష్ఠతను ప్రదర్శించింది. డిసెంబరు త్రైమాసిక ఫలితాల తర్వాత మెరుగైన వాల్యూమ్‌తో పుంజుకుంది. ఐపీఓ గరిష్ఠ స్థాయిని బ్రేక్ చేసి నిలదొక్కుకుంది. ఈపీఎస్, నికర లాభం పెరగటం సానుకూల అంశాలు. గత శనివారం ఈ షేరు రూ.1,766 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,660 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**ఇమామీ లిమిటెడ్:** తృతీయ త్రైమాసిక ఫలితాలు మెరుగ్గా ఉండటంతో ఈ షేరు టర్న్ అరౌండ్ అయ్యింది. జీవిత కాల గరిష్ఠం నుంచి 40 శాతం పతనమైన ఈ షేరు చివరి ఏడు సెషన్లలో 17 శాతం మేర పెరిగింది. గత శనివారం రూ.625 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.610 వద్ద పొజిషన్ తీసుకుని రూ.740 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.575 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**హీరో మోటో:** జీవితకాల గరిష్ఠం నుంచి 35 శాతం మేర పతనమైన ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో దొరుకుతున్నాయి. కీలకమైన రూ.4,000 స్థాయిలో మద్దతు లభించటంతో టర్న్ అరౌండ్ అయ్యింది. ఆర్థిక ఫలితాల విడుదల సమీపిస్తుండటంతో చివరి ఐదు సెషన్ల నుంచి లాభాల్లోనే ముగుస్తున్నాయి. గత శనివారం రూ.4,402 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.4,375 స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.4,800 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.4,325 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

# జీవనశైలి ద్రవ్యోల్బణం



ఇన్ఫోగ్రాఫిక్

ఉద్యోగంలో చేరిన కొత్తలో వచ్చిన కొద్ది జీతంతోనే సర్దుకుపోతారు. కెరీర్‌లో, జీతాల్లో కాస్త వృద్ధి కనిపించగానే జీవనశైలిని మారిపోతుంది. ఇప్పుడు కాకపోతే మరింకెప్పుడు అని ఖర్చులకు పోతారు. అంతేతప్ప ఎక్కువగా వచ్చిన మొత్తాన్ని పొదుపుగా మార్చుకోవాలని మాత్రం అనుకోరు. కానీ, ప్రైవేటు కొలువుల్లో ఉద్యోగం ఊడిపోవడం, ఆదాయం తగ్గిపోవడం వంటి రిస్కులు ఉంటాయి. దీంతో దుబారాకు అలవాటు పడ్డవాళ్లు%ా% ఒక్కసారిగా పైసలకు కటకట ఏర్పడటంతో కష్టాలకు తట్టుకోలేరు. కాబట్టి, ఈ వాస్తవాన్ని గ్రహించి జీతాన్ని వాడుకోవాలి. అనవసరంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకూడదు. జీతం పెరిగే కొద్దీ ఖర్చులను కూడా అతిగా పెంచుకునే పద్ధతిని 'లైఫ్ స్టయిల్ క్రీప్', 'లైఫ్ స్టయిల్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. ఇదెంతవరకు సాగుతుందంటే చివరికి మన దగ్గర పొదుపు కోసం పైసలే ఉండని స్థితికి చేరుకుంటుంది. అంటే ఇదో జీవనశైలి ద్రవ్యోల్బణం అన్నమాట.

### కారణాలుజి

'ఇప్పుడు కొనండి, తర్వాత చెల్లించండి' అనే మార్కెటింగ్ వ్యూహాలు, క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండటం. దీంతో ధర ఎక్కువగా ఉన్న వస్తువులను అవసరం ఉన్నా లేకపోయినా సులువుగా కొనేస్తారు. ఆదాయం హరించుకుపోయేలా చేసుకుంటారు. విలాసవంతమైన జీవితాన్ని కోరుకోవడం కూడా దీనికి ఓ కారణం. నవతరం (జనరేషన్ జడ్, మిలీనియల్స్) సోషల్ మీడియా వేదికగా సాగే సౌందర్యం, ఫిట్‌నెస్, ఆరోగ్య సంరక్షణ చిట్కాలకు ప్రాధాన్యం ఇవ్వడం. తమకంటే మరింత మెరుగైన జీవిత విధానం ఉన్నవారితో పోల్చుకోవడం. ఇతరులు విలాసంగా, హాయిగా బతికేస్తుంటే%ా% తామెందుకు మామూలుగా ఉండిపోవాలనే తత్వం కూడా లైఫ్‌స్టయిల్ ఇన్‌ఫ్లేషన్‌కు కారణమవుతుంది.

### ఇలా తగ్గించుకోండి..

ఇంటి అద్దె, కిరాణా సరకులు, రవాణా ఖర్చులు, ఇతర ఖర్చుల కోసం ప్రాధాన్యంతో కూడిన బడ్జెట్ తయారుచేసుకోవాలి. తాత్కాలిక ఆనందాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టే కొనుగోళ్లను వాయిదా వేసుకోవాలి. ఆర్థిక సుస్థిరత్వం, దీర్ఘకాలిక సంతృప్తికి చోటివ్వాలి. మనకు తేలిగ్గా అందుబాటులో లేని సౌకర్యాల కోసం డబ్బును పొదుపుచేయండి. ఇలాచేస్తే దుబారాకు అవకాశం ఉండదు. అనవసర ఖర్చుల గురించి తెలుసుకునేందుకు మీ పర్సు ఎలా ఖాళీ అయిపోతున్నదో గమనించుకోండి.

### ఎవరిలో..

ముఖ్యంగా నవతరం ఉద్యోగుల్లో ఈ తత్వం అధికంగా కనిపిస్తుంది. దీనికి కొవిడ్- 19 మహమ్మారి తోడైంది. దీంతో ఆరోగ్యం కోసం ఆహారం, ఫిట్‌నెస్, వైద్యం ఖర్చులు పెంచుకుంటున్నారు. ఇలా ఆరోగ్యంపై శ్రద్ధతో ఖర్చులు పెంచుకోవడాన్ని 'హెల్తీ లైఫ్ స్టయిల్ క్రీప్' అంటారు.

### 84 వేలు దాటేసిన బంగారం.. ఈ రోజు

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే

బంగారం వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరవవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 3న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 84, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 77, 440కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 84, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 77, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77, 440కి చేరింది. వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 84, 480, రూ. 77, 440
విజయవాడలో రూ. 84, 480, రూ. 77, 440
ఢిల్లీలో రూ. 84, 630, రూ. 77, 590
ముంబైలో రూ. 84, 480, రూ. 77, 440
వడోదరలో రూ. 84, 530, రూ. 77, 490
కోల్‌కతాలో రూ. 84, 480, రూ. 77, 440
చెన్నైలో రూ. 84, 480, రూ. 77, 440
బెంగళూరులో రూ. 84, 480, రూ. 77, 440
కేరళలో రూ. 84, 480, రూ. 77, 440
పుణెలో రూ. 84, 480, రూ. 77, 440



ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 106, 900
విజయవాడలో రూ. 106, 900
ఢిల్లీలో రూ. 99, 400
చెన్నైలో రూ. 106, 900
కోల్‌కతాలో రూ. 99, 400
కేరళలో రూ. 106, 900
ముంబైలో రూ. 99, 400
బెంగళూరులో రూ. 99, 400
వడోదరలో రూ. 99, 400
అహ్మదాబాద్‌లో రూ. 99, 400

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# ట్రంప్.. టారిఫ్.. టెర్రర్!



### అమెరికా అధ్యక్షుడి సుంకాల మోత.. వాణిజ్య యుద్ధ భయాలతో గజగజ ఈక్విటీ మార్కెట్ సూచీలు కుదేలు సరికొత్త రికార్డు కనిష్ఠానికి రూపాయి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి బంగారం మళ్లీ ఎగబాకుతున్న ముడి చమురు

అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశాడు. చైనా, కెనడా, మెక్సికో.. ఇలా ఒక్కో దేశంపై వరుసపెట్టి సుంకాల మోత మోగించేస్తున్నాడు. దాంతో ఆ దేశాలూ ప్రతికార చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఇది అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చని మార్కెట్ వర్గాలు భయాందోళనలకు గురవుతున్నాయి. ఈక్విటీ పెట్టుబడులను వారు పెద్దఎత్తున వెనక్కి తీసుకుంటుండటంతో ప్రపంచ మార్కెట్లు నష్టాల్లో పయనిస్తున్నాయి. మరోవైపు టారిఫ్ షాక్‌తో మన కరెన్సీ మరింత బక్కచిక్కింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ సరికొత్త జీవిత కాల కనిష్ఠానికి పతనమైంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠానికి ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలూ మళ్లీ పుంజుకుంటున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రూపాయి మరింత క్షీణించవచ్చని, పసిడి పరుగు ఆపక పోవచ్చని విశ్లేషకులంటున్నారు.



### ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 750 పాయింట్లు డౌన్

ప్రామాణిక ఈక్విటీ సూచీలు సోమవారం భారీ నష్టాలతో ట్రేడింగ్ ఆరంభించాయి. సెన్సెక్స్ ఒక దశలో 749.87 పాయింట్లు కోల్పోయి 76,756.09 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి కాస్త కోలుకున్న సూచీ.. 319.22 పాయింట్ల నష్టంతో 77,186.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 121.10 పాయింట్లు కోల్పోయి 23,361.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 నష్టపోయాయి. ఎల్ అండ్ టీ షేరు 4.64 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు 2 శాతానికి పైగా విలువను కోల్పోయాయి. ప్రధాన షేర్లతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి కంపెనీల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.89 శాతం పతనమయ్యాయి. రంగాల వారీ సూచీల్లో క్యాపిటల్ గూడ్స్ అత్యధికంగా 4.29 శాతం క్షీణించగా.. ఇండస్ట్రియల్స్ 3.79 శాతం, పవర్ 3.30 శాతం నష్టపోయాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ ఇండెక్స్‌లు 2 శాతానికి పైగా నష్టపోయాయి. బీఎసఈలో మొత్తం 4,184 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 2,962 నేలచూపు చూశాయి. 1,075 లాభపడగా..147 యథాతథంగా ముగిశాయి. 117 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠానికి జారుకోగా.. 3 స్టాక్స్ లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. కాగా, మదుపరుల సంపదగా పరిగణించే బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.419.54 లక్షల కోట్లకు (4.82 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

### రూ.87 దాటిన డాలర్

భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక్కరోజే 49 పైసలు క్షీణించి రూ.87.11 వద్ద ముగిసింది. ఒక దశలో ఎక్స్ఛేంజ్ రేటు ఏకంగా 67 పైసల నష్టంతో రూ.87.29 స్థాయికి చేరినప్పటికీ.. మన కరెన్సీ మళ్లీ కాస్త కోలుకుంది. డాలర్‌తో మారకం రేటు రూ.87 స్థాయిని దాటడం ఇదే తొలిసారి. టారిఫల ప్రభావంతో అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలపడటంతోపాటు ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణమయ్యాయి. ముడి చమురు ధరల పెరుగుదల కూడా రూపాయిపై ఒత్తిడి పెంచింది. డాలర్ క్రమంగా బలపడుతుండటంతో పాటు మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోతున్న నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటే మన కరెన్సీకి కొంత మద్దతు లభించవచ్చన్నారు. కాగా, 6 అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 1.01 శాతం పెరిగి 109.46కు చేరుకుంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ రకం ముడి చమురు పీపా ధర ఒక దశలో 1.41 శాతం పెరిగి 76.74 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.

### గోల్డ్ ఏ: రూ.85,000

పసిడి మళ్లీ కొండెక్కుతోంది. దేశీయంగా ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 స్వచ్ఛత బంగారం రేటు 10 గ్రాములు మరో రూ.400 పెరుగుదలతో రూ.85,300కు చేరుకుంది. పసిడి రూ.85,000 మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. వెండి సైతం కిలోపై రూ.300 పెరుగుదలతో రూ.96,000 చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు ఎగబాకడంతో పాటు దేశీయంగా రూపాయి విలువ పతనం ఇందుకు ప్రధాన కారణమయ్యాయని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఈక్విటీల్లోని పెట్టుబడులను క్రమంగా బులియన్ వైపు మళ్లిస్తున్నారని బులియన్ నిపుణులు చెబుతున్నారు.

# రైతన్నల మృత్యుఘోష



అన్నదాత యోగక్షేమాల కోసం అహరహం తపించిన కేసీఆర్ పాలనలో బాగుపడిన సాగు నేడు తిరోగమిస్తున్నది. కయ్యూమారి కాంగ్రెస్ పాలనలో సేతనం ఆగమాగమైతున్నది. పంటసాయం, రుణమాఫీ, జలసిరి, కొనుగోళ్ల దుకుడుతో వెలిగిపోయిన రైతుల పదేండ్ల ప్రాభవం కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన ఒక్క ఏడాదిలోనే అడుగంటింది. సర్కారు చేయూత కనరాక, సాగు సరిగా సాగక సేద్యం విలవిలలాడుతున్నది. ధాన్యపు సిరులతో ధగధగలాడిన పంట పొలాలు మరు భూములుగా మారుతున్నాయి. కాంగ్రెస్ కల్లబొల్లి హామీలతో మోసపోయిన రైతు గోసపడుతున్నాడు. అన్నివైపులా సమస్యలు చుట్టుముట్టడంతో అన్నదాత మనసు చెడి ఆత్మహత్యే శరణ్యమంటున్నాడు. అన్నపూర్ణగా విశ్వవీధుల్లో వినుతికెక్కిన గడ్డ మీద రైతన్నల మృత్యుఘోష వినిపిస్తున్నది. కాంగ్రెస్ 400 పైచిలుకు రోజుల పాలనలో రోజుకో రైతు బలవన్మరణానికి బలవుతున్నాడు. మరో 'రైతు ఆత్మహత్య' అనేది పత్రికల్లో నిత్యకృత్యంగా మారింది. కాంగ్రెస్ మోసకారి పాలన అమల్లోకి వచ్చిన 2023 డిసెంబర్‌లో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటే, ఏడాది పాలన పూర్తయిన 2024 డిసెంబర్‌లో ఆ సంఖ్య 45కు పెరగడం దేన్ని సూచిస్తున్నది? అసమర్థతతో, అనాదరణతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల మరణానికి కారణమవుతున్నదనేది అక్షర సత్యం. డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు బుట్టదాఖలయ్యాయి. దేవుళ్ల మీద ఒట్టును తీసి గట్టున పెట్టారు. కౌలు రైతు సాయం అతీ గతీ లేకుండాపోయింది. రుణమాఫీ దారుణ పరిహాసమైంది. అరకొరగా అమలుచేసి చేతులు దులిపేసుకున్నారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేసినట్టు సర్కారు గొప్పలు చెప్పుకున్నది. కానీ, ఆచరణలో 40 శాతం మందికి కూడా పూర్తికాలేదనేది కఠోర సత్యం. మరోవైపు భరోసా నయవంచనైంది. పెంచుతామన్న పంట సాయం పెంచకపోగా వానాకాలం మొత్తానికే ఎగ్గొట్టడంతో రైతు రుణభారం కింద నలిగిపోయాడు. పగలతో, సెగలతో ప్రాజెక్టులను పండబెట్టి కళకళలాడిన కేసీఆర్ పాలనలో నీటివనరులు వెలవెలబోతున్నాయి. చెరువులు వట్టిపోయి భూగర్భ జలాలు లోలోతుల్లోకి జారిపోతున్నాయి. వీటన్నిటి ఫలితంగా నీళ్లందక పొలాలు గొంతుతడుపుకుంటున్నాయి. పంట కొనుగోళ్లలో జాప్యంతో పరిస్థితి మరింతగా దిగజారింది. బోనస్ బోగస్ అయ్యింది. అప్పులు కుప్పలయ్యాయి. ఆశలు అడుగంటాయి. సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న రైతు మరణమే మేలనుకునే స్థితికి చేరుకున్నాడు. ఇందుకు బాధ్యత వహించి దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన సర్కారు మాత్రం మొద్దు నిద్ర నటిస్తూ బుకాయింపులతో, అసత్య ప్రచారాలతో కాలయాపన చేస్తుండటం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. ఆరుగాలం అరిగోస పడి పంట పండించి, ఆకలి తీర్చే రైతుల ఓపిక నశిస్తున్నది. అయితే ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావనేది రైతులు గుర్తెరగాలి. మాటతప్పిన సర్కారు మెడలు వంచాలి. హామీలను సాధించాలి. ఆత్మ బలిదానాలతో హృదయం లేని సర్కారులో పరివర్తన వస్తుందని ఆశించలేం. హామీల అమలుకు అడుగడుగునా నిలదీయడం, పోరాటం చేయడం ఒక్కటే మార్గం.

# కవులకూ ఇమేజ్ సమస్య!

**తెలుగు సాహిత్యం ఏ తరహా విమర్శను కోరుకుంటున్నది?**

**పొగడ్తను మాత్రమే కోరుకుంటున్నదా?**

**సహేతుకమైన విమర్శను జీర్ణం చేసుకో లేకపోతున్నదా?**



ఒకప్పుడు ఎంత పెద్ద సాహిత్యకారుడినైనా చీల్చి చెండాడిన ప్రసేన్ ఇప్పుడు ముందుమాటలుగా సాహిత్య ప్రశంస చేస్తుంటే కొందరికి అది నచ్చడం లేదు. సూటిగానే మీరు మారారని ప్రసేన్‌తోనే అంటున్నారు. మరోవైపు నీలిమ వి.ఎస్.రావు ఈ మధ్య కొంత నెగెటివ్ విమర్శ రాస్తున్నది. ఆమె రాతలను అందరూ ఎందుకంత దూకుడు, అంత విమర్శ అవసరమా అని ఆమెతోనే అంటున్నారు. మరోవైపు తాడి ప్రకాష్ రాతలనూ అందరూ మెచ్చుకుంటున్నారు. నిజానికి ఆయన ఏది రాసినా అది కేవలం ప్రశంస. అయితే అది మంచి ట్కస్టెలింగ్‌తో ఉంటుంది కనుక మెచ్చుకుంటున్నారు. ఇంకోవైపు అదే రకం ట్కస్టెలింగ్‌తో తన వాదనను సోదాహరణంగా సమర్థించుకుంటూ రాసే నున్నా నరేష్ రాతల మీద సాహిత్య లోకానికి మహా మంట. ఇంకింకోవైపు ఎవరినీ పల్లెత్తు మాట అనని గుంటూరు లక్ష్మీనరసయ్య, సీతారాంలను గొప్ప విమర్శకులుగానే చూస్తున్నది సాహిత్య లోకం. మళ్లీ అదే ప్రశ్న తెలుగు సాహిత్య లోకం ఏం కోరుకుంటున్నది. కేవలం ప్రశంసనా, విశ్లేషణాత్మక విమర్శ అవసరం లేదనుకుంటున్నదా?'మీరు ఈ మధ్య మరీ సాఫ్ట్‌గా రాస్తున్నారు. ఇంతకుముందున్న దూకుడు తగ్గింది' అని అడిగాడొక మిత్రుడు, ఇటీవల జరిగిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో తోపుడు బండి సాదిక్ వేదిక దగ్గర. అడిగింది నన్ను కాదు, కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రసేన్‌ని. అప్పుడు ప్రసేన్ పక్కనే ఉన్నాన్నేను. 'ఆటా పాటా తానా తందానా' లాంటి విమర్శ చేసిన 'ప్రసేన్ మీరేనా అని డౌట్ కూడా వస్తుంది' అన్నాడు. దానికి ప్రసేన్ 'తెలుగు సాహిత్యం ఏమి కోరుకుంటున్నదో అదే నేను ఇస్తున్నాను' అన్నాడు. గమ్మత్తేమిటంటే అదే వ్యక్తి 'ఏంటండీ ఈ మధ్య నీలిమ గారు మరీ అంత దూకుడుగా రాస్తున్నారు కొంచెం తగ్గించమని చెప్పండి' అని నాతో అన్నాడు. అతను నాకు తెలుగు సాహిత్యం ప్రతిబింబంలా అనిపించాడు. ఆ సంభాషణ అంతటితో ముగిసిపోయింది, నాలో ఒక ప్రశ్నను వదిలి. ఈ ప్రశ్న నా ఒక్కడిదే కాదు. తెలుగు సాహిత్యాన్ని సన్నిహితంగా పరిశీలిస్తున్న వాళ్లందరిదీ. 'తెలుగున సాహిత్య విమర్శా దీపము బహు చిన్నది' అన్న కట్టమంచి రామ లింగారెడ్డి మాటల్ని మనం తరచూ ఉటంకిస్తుంటాం. ఉన్న ఆ చిన్న దీపం కూడా కొడిగట్టిపోయే స్థితి వచ్చిందేమో అనే సందే హం కలిగినట్టుంది, అందుకే అకాడమీలో బాధ్యతాయుత స్థానంలో ఉన్న ప్రసేన్‌ని ఆ ప్రశ్న వేసినట్టున్నాడు. ముందు మాటలకు, బ్లర్బ్‌లకు కొన్ని పరిమితులుంటాయి కనుక కొంత ప్రశంస తప్పిస్తే అభిశంసన ఉండటం లేదు. నిజానికి ముందుమాటలో విమర్శ చేయకూడదని ఎక్కడా లేదు. చాలా ముందు మాటలు గొప్ప విమర్శగా పేరు తెచ్చుకున్న సందర్భాలూ ఉన్నాయి. అయినా ముందు మాటల్లో అంశాలకు కొంత కుషన్ ఇచ్చినా ఇతరత్రా విమర్శలో కూడా ప్రశంస తప్పితే గుణ, దోష వివరణో, నిర్మాణ వైఫల్య సాఫల్యాలను విప్పిచెప్పడమో, దృక్పథ లోపాన్ని చెప్పడమో, భాషా పరంగా తప్పొప్పులను ఎత్తి చూపడమూ ఎక్కడా జరగడం లేదు. దానికి ప్రధానంగా బాధ్యత వహించవలసింది మాత్రం సృజనకారులు, విమర్శకులు మాత్రమే తెలుగు నాట ఉన్న విమర్శకులు కొద్దిమంది. ఆ కొద్ది మంది కూడా చాలా సేఫ్ గేమ్ ఆడుతున్నట్టు అనిపిస్తున్నది చూస్తుంటే. కవుల, రచయితల గుడ్ లుక్స్‌లో ఉండాలని విమర్శకులు ప్రయత్నం చేయడం ఎందుకు? ఇంతకుముం దు రారా, కేవీఆర్, చేరా, పురాణం, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, జయప్రభ, రంగనాయకమ్మ, వెల్చేరు ఇలా ఎవరూ సేఫ్ గేమ్ ఆడలేదు. ఉన్నది ఉన్నట్టు కుండబద్దలు కొట్టేవారు. ఇప్పుడు అలా లేదు. కానీ, ఇప్పుడలా ఉన్నదా? ఇప్పటి విమర్శకులు అందరిలోకి అగ్రగణ్యుడు లక్ష్మీనరసయ్య కవులను ప్రశంసించాల్సి వస్తే పేర్లు పెట్టి మరీ ప్రశంసిస్తారు. కానీ, విమర్శించాల్సి వచ్చినప్పుడు మాత్రం స్వీపింగ్ కామెంట్స్ చేసి వదిలేస్తారు. చాలాకాలం కిందట శేషం లక్ష్మీపతిరావు సాహిత్యంలో రిజర్వేషన్ అని ఒక వ్యాసం రాశారు. అందులో ప్రధాన అంశమేమంటే మార్జినలైజ్డ్ వర్గాల నుంచి వస్తున్న సాహిత్యాన్ని అంచనా వేసేటప్పుడు ప్రధాన స్రవంతి సాహిత్యకారుల వివేచనా పద్ధతులను, లేదా విమర్శా సూత్రాలను యథాతథంగా ఉపయోగించకూడదు. కొంత కుషన్ ఇచ్చి అంచనా వేయాలి. లేకపోతే సాహిత్య వివేచనలో అసమతుల్యత పెరిగిపోతుంది. కొత్తగా గొంతు విప్పుతున్నారు కనుక వాళ్ల పట్ల విమర్శ మరింత కఠినంగా ఉండకూడదు. ఈ వ్యాసాన్ని లక్ష్మీపతిరావు అస్తిత్వ ఉద్యమాలు పురులు విప్పుకొంటున్న దశలో అంటే 20వ శతాబ్దపు చివరి దశకంలో రాశారు. 21వ శతాబ్దం వచ్చి రెండున్నర దశాబ్దాలు గడిచినా ఇంకా కుషన్ ఇవ్వాలని లక్షీనరసయ్య ఇప్పటికీ అనుకుంటున్నట్టుంది. స్త్రీవాద, దళిత, ముస్లిం మైనారిటీ, ఆదివాసీ కవిత్వం తెలుగులో చాలా బలంగా వేళ్లూనుకున్నది. ఇప్పటికైనా సరైన విమర్శ చేయకపోతే అది తెలుగు సాహిత్యానికి నష్టం. దళిత కవిత్వం రాస్తున్న కవులను లక్ష్మీనరసయ్య పొగడటం తప్పిస్తే వాళ్ల లోపాలు చెప్పరు. కవులకు కూడా అదే కావాలి కనుక లక్ష్మీ నరసయ్య వెనుక కోడిపిల్లల్లా తిరుగుతూ ఉంటారు. అలా తిరగటం పట్ల నాకేమీ అభ్యంతరం లేదు. ఇంతకుముందు చేరా చుట్టూ కూడా అలాగే కవులు తిరిగేవారు. అయినా చేరా మొహమాటపడలేదు. త్రిపురనేని శ్రీనివాస్ రహస్యోద్యమం మీద చేరా విమర్శ, త్రిపురనేని జవాబులు కొంచెం వెనక్కి వెళ్తే ఎవరైనా చదువుకోవచ్చు. చివరికి దాశరథి కూడా 'చేరాతలు, తల రాతలు మారుస్తాయా' అన్నారు. రా రా మీద విరుచుకుపడ్డ కవులకు లేక్కే లేదు. అయినా వాళ్లెవరూ విమర్శను దేనికోసమో డైల్యూట్ చేసి ప్రశంస మాత్రమే విమర్శ అనలేదు తెలుగు నాట తాజా సంచలనం తాడి ప్రకాష్ కూడా వాక్య విన్యాసంతో మెస్మరైజ్ చేస్తారు. మోహన్ గురించి రాసినా, ఇతర సాహిత్యకారుల గురించి రాసినా, సినిమా గురించి రాసినా, ఎక్కడా ఒక్క నెగిటివ్ మాట రాయరు. సుంకర గోపాల్, రాధేయ, కవి సంగమంలో వ్యాసాలు రాసే లెక్కకు మిక్కిలి కవులు ఎవరూ ఒక నెగిటివ్ మాట రాయరు. ఫణి మాధవి, రాజేశ్వరీ రామాయణం, బిల్లా మహేందర్, మెట్టా నాగేశ్వరరావ్ తదితర కాలమిస్టులు కూడా ఎవ్వరినైనా పొగడటమే తప్ప పల్లెత్తు మాట అనరు. కానీ, ఒక సాహిత్య మిత్రుడు వచ్చి మీరెందుకు మరీ అంత సాఫ్ట్‌గా రాస్తున్నారు అని పాఠకుడు అడుగుతున్నాడు. మనమేం జవాబు చెప్తాం. అసలైన అర్థంలో విమర్శ చేస్తే ఏం జరుగుతున్నది?: ఇటీవల నీలిమ వీఎస్ రావు రాస్తున్న వ్యాసాలకు వస్తున్న స్పందన ఏం జరుగుతున్నదో స్పష్టంగా చెప్తున్నది. గాంధారి వానలో దళిత కవిత్వం ఉండవలసిన ఇంటెన్సిటీ, డెన్సిటీ ఉండవలసిన రీతిలో లేదన్నందుకు ఆమె మీద వెర్బల్‌గా దాడి చేసినంత పనిచేశారు. వాక్యాన్ని ఎక్కువ మెటఫరైజ్ చేయడం ఎలా లోపమైందో నీలిమ చెప్పినందుకు ఆమెను కవిత్వం చదివి రాయండన్నారు. అంటే విమర్శకుడు పుస్తకం చదువకుండానే రాస్తాడా? ఒక కథ బాగాలేదని ఎవరైనా అంటే ఆ బాగా లేదని అన్నవాళ్లకు కథ అర్థం కాలేదు అనటం, కథ చదవటం నేర్చుకోమని సుద్దులు చెప్పటం, ఆ రచయిత బలవంతుడైతే తన అనుయాయులతో దాడి చేయించడం, ఫోన్‌చేసి తూలనాడటం ఇవాళ కొత్తగా మొదలైన పద్ధతులు. సాహిత్యానికి ఇవి మంచివి కావు. సినిమా హీరోలని తెలుగు కవులు, రచయితలు అనుసరిస్తున్నారనుకుంటాను. వాళ్లలాగే వీళ్లకీ ఇమేజ్ ప్రాబ్లమ్ ఏమైనా ఉందా?

# ఎవుసానికి ఏదీ భరోసా?



సుమారు ఏడాదిన్నర కిందట ఏసీ రూముల్లో కూర్చున్న కొందరు కాంగ్రెస్ నాయకులు ఎంతో మేధోమథనం చేసినట్టుగా హంగామా చేశారు. నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలనే కాపీ చేస్తూ, వాటికి అదనంగా 2 నుంచి 5 వరకు అంకెలు జతచేస్తూ ఓ మ్యానిఫెస్టోను రూపొందించారు. ఉదాహరణకు ఆసరా పింఛన్ రూ.2 వేలుంటే, వాళ్లు రూ.4 వేలు ఇస్తామన్నరు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు రూ.10 లక్షలు ఇస్తే, తాము రూ.12 లక్షలు ఇస్తామని ప్రగల్భాలు పలికారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హడావుడి చేశారు. ఇట్లా చెప్తూ పోతే ఈ పత్రికలో స్థలం సరిపోదేమో! ఇగొచ్చె.. అగొచ్చె.. అంటూ అసలు ప్రజలకు ఆలోచించడానికి కూడా సమయం ఇవ్వకుండా హామీలిస్తూ పోయారు. ఇక డిక్లరేషన్లకైతే అంతే లేదు. ఆ ఊళ్లో ఒక డిక్లరేషన్. ఈ ఊళ్లో ఒక డిక్లరేషన్. వాటి పేరుతో వందల కొద్దీ హామీలు. ఫైనల్‌గా ఆరు గ్యారెంటీలు అనబడే 13 హామీలు గుదిగుచ్చి అందరి మెడల్లో వేశారు. అన్నింటికీ మించి ఏ రంగం స్థిరీకరణ కోసం, ఏ రంగం అభివృద్ధి కోసం, ఏ రంగాన్ని ఉన్నతీకరించడం కోసం దశాబ్ద కాలం రేయింబవళ్లు గత ప్రభుత్వం పనిచేసిందో, ఆ వ్యవసాయ రంగంపైనా, దాని అనుబంధ రంగాలపైనా కల్లాలలో కుప్పలు తెచ్చి పోసినట్టే హామీలు గుప్పించారు. రుణమాఫీ రూ.2 లక్షలన్నరు. రైతు భరోసా రూ.15 వేలన్నరు. ఇది కౌలు రైతులకూ ఇస్తమన్నరు. రైతు, ఉపాధిహామీ కూలీలకూ రూ.12 వేలు ఇస్తమన్నరు. రాష్ట్రంలో పండే ప్రతి పంటకూ ఓ ఐదొందల బోనస్ ఇస్తమన్నరు. ఇవన్నీ విన్నప్పుడు సంభ్రమాశ్చర్యాలకు గురి కాని వారు బహుశా లేరేమో. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కానీ, తత్త్వం బోధపడలేదు. ఎన్నికల ముందు రైతుబంధు వేస్తుంటే ఎన్నికల సంఘానికి ఉత్తరాల మీద ఉత్తరాలు రాసి ఆపించారు. వచ్చాకైనా వేశారా అంటే.. వాటిని వేయడానికి నాలుగు నెలల ప్రహసనాన్ని నడిపించారు. ఇక రుణమాఫీ అయితే ఒట్టుల బుట్టలా మారింది. ప్రభుత్వాధినేత పెట్టిన ఒట్లకు దేవుళ్లు సైతం ఆశ్చర్యపోయారేమో. ఇక్కడినుంచి గందరగోళం మొదలైంది. రాష్ట్ర ఆర్థిక వనరులను అభివృద్ధి, సంక్షేమం కోసం ఏ విధంగా వికేంద్రీకరించాలి? దేనికి ఏ మేరకు ప్రాధాన్యం ఇవ్వాలో తెలియని ప్రభుత్వాధినేతలు అయోమయంలో పడిపోవడంతో రాష్ట్రంలో ఎవుసానికి భరోసా లేకుండాపోయింది. 2023, డిసెంబర్ 9న రుణమాఫీ హామీ అమలు చేస్తామన్న ప్రభుత్వం అలాంటి తేదీలెన్నింటినో దాటవేసింది. ఆఖరికి రుణమాఫీ అమలు కోసం సవాలక్ష ఆంక్షలు పెట్టింది. ఇదంతా కొంతకాలం సాగదీసే యత్నమే తప్ప మరేం కాదు. రుణమాఫీ మూడు దశల్లో చేసినప్పటికీ ఇంకా నూరు శాతం పూర్తి కాలేదు. పాలమూరులో పెద్ద సభ పెట్టి రూ.2,750 కోట్ల చెక్కునిచ్చి ఇక దీంతో నూరు శాతం రుణమాఫీ పూర్తయిందని సీఎం స్వయంగా ప్రకటించారు. వాస్తవానికి ఆ రూ.2,750 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ కానే లేదు. రైతు భరోసా నిధులను రుణమాఫీకి బదలాయించి దానిని మమ అనిపించారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సమయం వచ్చింది. కాబట్టి తప్పనిసరిగా రైతు భరోసాను ఇస్తమన్నరు. రైతు కూలీలకు 12 వేల లెక్కన నగదు ఇస్తమన్నరు. మళ్లీ ఇక్కడ రాజకీయ విన్యాసాలు మొదలయ్యాయి. రైతు భరోసాను గత ప్రభుత్వం రాళ్లు రప్పలకు ఇచ్చి దుబారా చేసింది. తాము, రైతులకే ఇస్తమని ఊదరగొట్టారు. దీనిపై ఓ కమిటీ వేసి నివేదిక తెప్పించుకున్నారు. కానీ, ఆ నివేదిక మాటెట్లా ఉన్నా.. అసెంబ్లీలో దానిపై ఒక చర్చ పెట్టి మమ అనిపించారు. తర్వాత క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించి తీసుకున్న నిర్ణయం ఏమిటయ్యా అంటే.. రైతు భరోసా రూ.15 వేలు కాదు, రూ.12 వేలేనని. రైతులకు ఇంత ద్రోహం చేసిన ప్రభుత్వం దేశంలో ఇదేనేమో మరి. నాడు మూడు పంటలకూ రైతుబంధు ఇవ్వాలని గొంతెత్తిన వాళ్లే.. ఇప్పుడు తామిచ్చిన హామీని సైతం తుంగలో తొక్కుతున్నారు. విచిత్రం ఏమంటే.. దీనికీ ఒక ప్రధాన నియమం పెట్టారు. సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామని. ఇందుకోసం జనవరి 16 నుంచి మూడు రోజుల పాటు దరఖాస్తులు తీసుకొని, ఆ వెంటనే ఓ ఉపగ్రహం ద్వారా సర్వే చేసి, జనవరి 26న రైతు భరోసా వేస్తారంట. ఈ దరఖాస్తుల తంతు ప్రభుత్వం వచ్చిన నాటినుంచి జరుగుతూనే ఉన్నది. ఈ ప్రహసనం అంతా తిరిగి అధికారుల చుట్టూ రైతులు తిరగడానికి, వాళ్లకు లంచాలు సమర్పించుకోవడానికి దారితీస్తుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రైతూ కష్టపడలేదు. దఫ్తర్‌కు పోకుండా, దరఖాస్తు చేయకుండా వ్యవసాయ పథకాలు అందుకున్నాడు. చివరికి ప్రభుత్వమే కల్లాల దగ్గరికి పోయి పంటను కొనుగోలు చేసింది. ఇప్పుడు రైతులు మళ్లీ క్యూలు కట్టాల్సిన పరిస్థితి రాష్ట్రంల దాపురించింది. ఇక ఇందిరమ్మ ఆత్మీయ భరోసాది మరో అంశం. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని కూడా జనవరి 26న శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో దాదాపు కోటీ రెండు లక్షల మంది వ్యవసాయ కూలీలున్నారు. ప్రభుత్వం పెడుతున్న మొదటి ఆంక్ష ఏమంటే గుంట భూమి ఉన్నా వ్యవసాయ కూలీ కింద పరిగణించేది లేదట. వారికి రైతు భరోసా వస్తుంది కాబట్టి, ఇందిరమ్మ భరోసా అవసరం లేదన్నది ప్రభుత్వ సూత్రీకరణ. వాస్తవానికి ఎకరం కంటే తక్కువ భూమి ఉన్నవారు రాష్ట్రంలో 24 లక్షల మందికి పైగా ఉన్నారు. ఉదాహరణకు ఒక వ్యవసాయ కూలీకి ఐదు గుంటల భూమి ఉంటే అతనికి వచ్చే రైతు భరోసా కేవలం రూ.1500. అంటే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.10,500 నష్టపోవాల్సి వస్తున్నది. 10 గుంటల భూమి ఉన్న కూలీకి రూ.3 వేలుంటే, నష్టపోయే ఆత్మీయ భరోసా రూ.9 వేలు. అంతేకాకుండా రాష్ట్రంలో 50 లక్షల వరకు ఉపాధి హామీ కా ర్డులున్నాయి. ఈ కార్డులున్న కూలీలు 20 రోజులు పనులకు పోకపోతే.. వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయమని మరో నిబంధన విధిస్తున్నారు. ఈ రకమైన నిబంధనలతో దాదాపు 90% మంది వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించదు. అలాంటప్పుడు ఈ ఆత్మీయ భరోసా ఎవరికో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. ఇలాంటి గుంట చిక్కులతో వ్యవసాయ రంగంలో మళ్లీ కల్లోల పరిస్థితులు తీసుకురావద్దు. రైతుల పట్ల, వ్యవసాయం పట్ల సానుభూతితో వ్యవహరించి ప్రభుత్వం రైతులకు గట్టి భరోసాను అందివ్వాలి. అప్పుడే వ్యవసాయ, దాని అనుబంధ రంగాలు వర్ధిల్లుతాయి.

# సీఎం రేవంత్ సాహస యాత్రలు!

ఒక విషయం ముందే చెప్పాలి. ఇక్కడ రాస్తున్నది సింద్‌బాద్ సాహసయాత్రల గురించి కాదు. బాగ్దాద్‌కు చెందిన సింద్‌బాద్ అనే నావికుని సాహస యాత్రలు, ఆయన ఆ క్రమంలో చూసిన అద్భుతాలు, సాధించిన విజయాల గురించిన కథలు అందరికీ తెలిసినవే. అవి ఎంతోకాలం క్రితంవి అయినా నేటికీ ప్రపంచం అంతటా పాఠకులను చిన్నా పెద్దా తేడా లేకుండా అలరిస్తూనే ఉంటాయి. ఇప్పుడు మనం తెలుసుకునేది తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సాహసయాత్రల గురించి. ఆ కథలు కూడా అందరినీ అలరించదగినవే. అయితే అవి మామూలు అర్థంలో సింద్‌బాద్ వంటి సాహస యాత్రలు కాదు. ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలంటే, అవి అసత్య యాత్రలు. లేదా అసత్య ప్రచార యాత్రలు. అసత్య ప్రచారాలు కూడా సాహసంతో కూడుకున్నవేనని, కనుక వాటిని సాహసయాత్రలని ఎందుకు అనకూడదని ఎవరైనా ప్రశ్నించవచ్చు. అందుకు మన వద్ద సమాధానం లేదు. ఇప్పుడు విషయంలోకి వెళ్దాం. రేవంత్‌రెడ్డి ఈ నెల 16న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అయిన కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశారు. అందులో భాగంగా, అక్కడి అధికారపక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేగలమని ప్రకటించారు. ఆ మాట విని ఆనందం కలిగింది. ఎందుకంటే, దేశానికి స్వాతంత్ర్యం సాధించిన పార్టీ దేశ రాజధానిలో అధికారాన్ని కూడా సాధించటమంటే అంతకన్న వేరే భావన ఎందుకు కలుగుతుంది. అయితే, అక్కడ కాంగ్రెస్ ప్రస్తుతం అధికారంలో లేని మాట అకస్మాత్తుగా గుర్తుకువచ్చింది. అయినప్పటికీ, గత ఎన్నికల్లో ఏదో కొద్ది సీట్ల తేడాతో అధికారాన్ని కోల్పోయి ఉంటుందనిపించింది. కచ్చితమైన సీట్ల అంకెలు వెంటనే గుర్తుకురాలేదు. కనుక అట్లా అనిపించటం సహజమే కదా. పైగా, స్వయంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి వంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న నాయకుడు ఆ మాట అంత భరోసాగా ప్రకటించినప్పుడు, అందుకు తగిన విలువ ఇవ్వకుండా ఎట్లా ఉండగలం? ఈ విధమైన సద్బుద్ధి కలగటంతో ఎందుకైనా మంచిదని ఒకసారి గత ఎన్నికల ఫలితాలను చూడగా కనిపించింది ఈ విధంగా ఉంది. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం స్థానాలు 70. అందులో ఆమ్ ఆద్మీకి లభించినవి 62. బీజేపీ గెలుచుకున్నవి 8. కాంగ్రెస్ పక్కన '0' కనిపించి ఉలిక్కిపడ్డాను. నమ్మలేక ఎన్నిసార్లు తనిఖీ చేసినా మార్పు లేదు. ఇక ఏమి చేయాలో తోచక అంతకన్న ముందటి 2015 ఎన్నికల ఫలితాలను గమనించగా అక్కడ కూడా ఎటువంటి మార్పు లేకుండా సున్నాయే కనిపించింది. దానితో హతాశుడిని కాగా ఇక తక్కిన పార్టీల సంగతి తెలుసుకోవాలనిపించలేదు. అందువల్ల ప్రయోజనం మాత్రం ఏమున్నది గనుక? ఇంత జరిగినా ఒక చిరు ఆశ మాత్రం మిణుకు మిణుకుమంటూ, నదికి ఆవలి గట్టున దీపం వలె తోచింది. అది ఏమంటే, రేవంత్ రెడ్డి వంటి నాయకుడు ఒక మాటను ఉబుసుపోకకు అనరు. అది కూడా నలుగురు మిత్రులతో డ్రాయింగ్ రూములో కూర్చుని కబుర్లాడుకుంటున్నప్పుడు తప్ప, బహిరంగ సభలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడతారు. ఒక్కొక్క మాటను ఆచితూచి. అటువంటి స్థితిలో గత రెండు ఎన్నికల ఫలితాలు తెలిసి కూడా (తనకు స్వయంగా గుర్తు లేకున్నా స్పీచ్ రైటర్లు గాని మరొకరు గాని చెప్పే ఉంటారని భావించాలి) ఈసారి కాంగ్రెస్‌కు అధికారం ఖాయమని బల్ల గుద్దారంటే, అటువంటి ఆత్మ విశ్వాసం లేనిదే ఆ పనిచేయరు గదా. ఈ ఆలోచనతో ఆ నాటి తన ప్రసంగాన్ని జాగ్రత్తగా శోధించినప్పుడు కొన్ని అంశాలు దృష్టికి వచ్చాయి. అది కూడాఆయనకు అనుకూలమని పేరుబడిన పత్రికలలో. ఆ విధంగా కనిపించినవి ఈ విధంగా ఉన్నాయి. తమ ప్రభు త్వం తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసింది. అదే ప్రకారం తమ పార్టీ ఢిల్లీలోనూ అమలుచేస్తుంది. అది కూడా తెలంగాణ స్ఫూర్తితో. ఢిల్లీ హామీల అమలుకు భరోసా తనదే. ఈ మాటలు అంటూ, తెలంగాణలో ఆరు గ్యారెంటీల డాక్యుమెంట్ తరహాలో ఢిల్లీ ప్రజల కోసం కూడా గ్యారెంటీల పోస్టర్ ఒకటి ఆవిష్కరించారు. వాటిని తర్వాత తెలంగాణలో వలెనే బాండ్ పేపర్‌గా మార్చి ఇంటింటికి తిరిగి పంచుతారేమో తెలియదు. ఇది తప్పక



తెలుసుకోవలసిన ఒక్క ముఖ్య విషయం. అన్నట్టు ఆయన తెలంగాణ యువతకు తాము అధికారానికి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కొత్తగా సృష్టించి, వాటికి నోటిఫికేషన్లు కూడా తామే జారీచేసి, నిరుద్యోగులకు నియామక పత్రాలు ఇచ్చి వేసినట్టు కూడా నూటా ఒకటవ సారి చెప్పినట్టున్నారు. అదేవిధంగా, తమ మ్యానిఫెస్టో హామీ ప్రకారం మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలన్న లెక్కలో ఇప్పుడు ఏడాది పూర్తయ్యాక ఇక మిగిలింది లక్షా నలభై అయిదు వేలు మాత్రమేనని కూడా అన్నట్టున్నారు. ఇదింకా పత్రికల్లో చెక్ చేయాల్సి ఉన్నది. ఇవన్నీ ఎట్లున్నప్పటికీ, అంతమాత్రాన కాంగ్రెస్ బలాన్ని 0/70 నుంచి 36/70కి పెంచి అధికారాన్ని అప్పగించేందుకు ఢిల్లీ వాసులు అమాయకులా? కారని రేవంత్‌రెడ్డికి బాగా తెలుసు. భోజనం ఎంత షడ్రసోపేతమైనా ఆఖరున 'మాల్ మసాలా' తప్పదని అనుభవంతో తెలుసుకున్న విషయం. కనుక, 'ఆప్' ఒక లిక్కర్ పార్టీ అని, దానిని ఓడించగలమని ఘాటైన ప్రకటన చేశారు. అందువల్ల, ఫిబ్రవరి 8న ఎన్నికల ఫలితాలు వెలువడినప్పుడు, కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించి, 15 ఏండ్ల సుదీర్ఘ వ్యవధి తర్వాత తిరిగి అధికారానికి రాగలదని, ఆ విధంగా రేవంత్‌రెడ్డి ప్రతినను ఢిల్లీ ఓటర్లు మన్నించగలరని తప్పకుండా నమ్మవచ్చు. అంతకన్న మార్గాంతరం లేదు కూడా. ఎందుకంటే, రేవంత్ రెడ్డి ఇదే విధమైన సాహసయాత్ర ఒక్కటి చేసి తమ పార్టీ కోసం ఘన విజయం సాధించిన ఉదాహరణ ఒకటి ఇటీవలి మహారాష్ట్ర ఎన్నికలు. అక్కడ ఆయన పత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్లు, మీడియా సమావేశాలు బహిరంగ సభల ప్రసంగాల ద్వారా, తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలుచేసినట్టు, 55 వేల ఉద్యోగాలు సృష్టించి ఇచ్చినట్టు బాగా ప్రచారం చేశారు. అక్కడ కాంగ్రెస్ ఇచ్చిన ఏడు గ్యారెంటీల అమలు బాధ్యత తనదన్నారు. అదంతా ఓటర్లు నమ్మే ఉంటారు. దానితో, ఇక తమకు అధికారం గ్యారెంటీ అని 'ఇండియా' కూటమి కూడా గాఢంగా నమ్మింది. చివరికి తక్కిన ఫలితాల మాట అట్లుంచితే, కాంగ్రెస్ సీట్లు 2019 నాటి 44 నుంచి 16కు పడిపోయాయి. తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సుమారు 10 స్థానాలలో ఆయన ప్రచారం చేయగా, అందులోని సున్నా శూన్యంలో కలిసిపోయి ఒకటింట మాత్రం గెలిచినట్లున్నారు. ఆ ఒక్కటైనా రావటానికి మాత్రం రేవంత్ బలమైన ప్రచారం, తెలంగాణలో హామీల అమలు కారణాలని నమ్మకంగా చెప్పవచ్చు. ఈ విధమైన సాహస యాత్రల ద్వారా మహారాష్ట్రలో అధికారం పట్ల ఆశలు కల్పించి, ప్రస్తుతం ఢిల్లీలోనూ కల్పిస్తున్న రేవంత్ రెడ్డి, ఇక భవిష్యత్తులోకి దీర్ఘదృష్టిని సారిస్తూ జరుపవలసిన బృహత్కార్యం ఒకటున్నది. అది, ఎందువల్లనైతేనేమి కకావికలమవుతున్న 'ఇండియా' కూటమిని పటిష్ఠపరిచి, దాని నాయకత్వ స్థానంలో ప్రమాదకరంగా ఊగిసలాడుతున్న తమ పార్టీ ఆధిపత్యాన్ని సుస్థిరం చేయటం. ఆ తర్వాత, రానున్న మాసాలు, సంవత్సరాలలో జరుగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం కూడా ఇదే విధంగా సాహస యాత్రలు చేసి కాంగ్రెస్ విజయానికి మూలకారణం కావటం. ఇంకా తర్వాత, 2029 లోక్‌సభ ఎన్నికలలో, ఆ పార్టీని (ఢిల్లీ వలెనే) 15 ఏండ్ల పిదప తిరిగి కేంద్రంలో అధికారానికి తేవటం. అప్పు డుగాని ఆయన సాహసయాత్రల అంతిమ ఫలి తం సిద్ధించదు. అప్పుడు, సింద్‌బాద్ వలెనే త న యాత్రా కథనాలను కూడా రచయితలు వర్ణించగా, గాయకులు కీర్తించగా, చిత్రకారులు రంగులలో చిత్రించగా, అవి రాజకీయ జానపద సాహిత్యంగా శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన కీర్తి ఆచంద్రతారా ర్కమవుతుంది. 2029 లోక్‌సభ ఎన్నికలలో, ఆ పార్టీని (ఢిల్లీ వలెనే) 15 ఏండ్ల పిదప తిరిగి కేంద్రంలో అధికారానికి తేవటం.అప్పు డుగాని ఆయన సాహసయాత్రల అంతిమ ఫలి తం సిద్ధించదు. అప్పుడు, సింద్‌బాద్ వలెనే త న యాత్రా కథనాలను కూడా రచయితలు వర్ణించగా, గాయకులు కీర్తించగా, చిత్రకారులు రంగులలో చిత్రించగా, అవి రాజకీయ జానపద సాహిత్యంగా శాశ్వతంగా నిలిచిపోతాయి. ఆయన కీర్తి ఆచంద్రతారార్కమవుతుంది.

# అధ్యక్షుడి చేతిలో పవర్‌ఫుల్ ఆయుధం.. ఇంతకీ ఏమిటీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్



అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టారు. శ్వేత సౌధంలోకి అడుగుపెట్టగానే తనదైన స్టైల్లో పాలనను మొదలు పెట్టారు. తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేస్తానని ట్రంప్ గతంలోనే చెప్పిన విషయం తెలిసిందే. గత బైడెన్ ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్‌లో జారీ చేసిన విధ్వంసక, రాడికల్ ఆర్డర్లను కూడా రద్దు చేస్తానని ప్రకటించారు. అందుకు తగ్గట్లుగానే అనేక కీలక అంశాలకు సంబంధించి తీసుకునే నిర్ణయాలు తక్షణమే అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తొలిరోజే ఏకంగా వందకు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల పై సంతకాలు చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరణ, క్యాపిటల్ హిల్‌పై దాడి కేసులో 1600 మంది మద్దతుదారులకు క్షమాభిక్ష, జన్మతః పౌరసత్వంపై వేటు వంటి వందకు పైగా అంశాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇప్పుడు అధ్యక్షుడి చేతిలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఓ పవర్‌ఫుల్ ఆయుధంలా మారింది. ఇంతకీ ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అంటే ఏమిటి..? దానికున్న ప్రాధాన్యం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అధ్యక్షుడు ఏకపక్షంగా తనకు సంక్రమించిన అధికారాలతో జారీ చేసే ఉత్తర్వులను ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లుగా వ్యవహరిస్తారు. ఇవి చట్టాల వలే చాలా ప్రభావవంతంగా ఉంటాయి. గత అధ్యక్షులు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసేందుకు కూడా కొత్త అధ్యక్షులు ఈ ఎగ్జిక్యూటివ్‌ను ఉపయోగించుకుంటుంటారు. ఈ ఆదేశాలకు చట్టబద్ధత ఉంటుంది. ఇందులో ప్రభుత్వ విధానాలకు సంబంధించి అధ్యక్షుడు తీసుకునే కీలక నిర్ణయాలు ఉంటాయి. ఇక వీటి అమలుకు ఎవరి ఆమోదం అవసరం ఉండదు. దీనికి అమెరికన్ పార్లమెంట్ ఆమోదం కూడా అవసరం లేదు. చట్ట సభ ఆమోదం లేకుండా జారీ చేసే అధికారం అధ్యక్షుడికి ఉంటుంది. అధ్యక్షుడి ఆదేశాలను వ్యతిరేకించలేనప్పటికీ.. నిధుల విషయంలో వీటి అమలుకు అడ్డంకులు సృష్టించొచ్చు. ఎగ్జిక్యూటివ్ ఆదేశాలను తిరస్కరించేందుకు చట్టాన్ని తీసుకొచ్చే అవకాశం కాంగ్రెస్‌కు ఉన్నప్పటికీ.. దానిపై వీటో అధికారం మాత్రం అధ్యక్షుడికే ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ఆమోదించలేని అంశాలను తమ అజెండాలో అధ్యక్షుడు పెట్టుకుంటారు. అమెరికా చరిత్రలో వేల కొద్దీ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ అయ్యాయి. జార్జ్ వాషింగ్టన్ ఎనిమిది ఆర్డర్లపై సంతకాలు చేస్తే.. ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ అత్యధిక ఆర్డర్లపై సంతకాలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ తొలిసారి అధ్యక్ష బాధ్యతల్లో 220 ఆర్డర్లపై సంతకాలు చేయగా, జో బైడెన్ తన హయాంలో 160 ఆర్డర్లపై (డిసెంబర్ 20 నాటికి) సంతకాలు చేశారు. అయితే అధ్యక్షుడు చట్టపరిధిని దాటి ఏదైనా నిర్ణయం తీసుకుంటే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ




హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

### విప్రో కన్జ్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్జ్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

**పరిచయం చేసే యోచనలో సెబీ**

**గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే**



గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### సెబీ ఏం చేప్తున్నదంటే..

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త డెలివరీ సెంటర్ ప్రారంభం..!




ప్రముఖ ఐటీ దిగ్గజం హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లోని తన గ్లోబల్ డెలివరీ ఫుట్ ప్రింట్ ను విస్తరిస్తున్నట్లు తెలిపింది. హైటెక్ సిటీలో 5000 మంది ఉద్యోగులు పని చేయగల సామర్థ్యం గల కొత్త సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్సియల్ సర్వీసెస్‌కతీతంగా ప్రపంచవ్యాప్తంగా పలు పారిశ్రామిక క్లయింట్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్ సొల్యూషన్స్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించడానికి ఈ కొత్త సెంటర్ ఉపకరిస్తుంది. హైటెక్ సిటీలో 3.20లక్షల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ న్యూ సెంటర్ ప్రారంభించింది. సుస్థిర వ్యాపార పద్దతులకు కట్టుబడి సేవలందిస్తున్నట్లు తెలిపింది. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, అత్యంత నాణ్యతతో కూడిన ప్రతిభావంతులకు వేదిక హైదరాబాద్. లోకల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌కు అనుగుణంగా గ్లోబల్ క్లయింట్ బేస్‌కు సేవలందు అందుబాటులోకి తెస్తుందీ న్యూ సెంటర్' అని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ కం మేనేజింగ్ డైరెక్టర్ సీ విజయ్ కుమార్ తెలిపారు. 2007 నుంచి హెచ్‌సీఎల్ టెక్నాలజీ హైదరాబాద్‌లో సేవలందిస్తున్నది. కొత్త సెంటర్‌తోపాటు 8,500 మంది కూర్చుని పని చేసే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఉస్మానియా యూనివర్సిటీల నుంచి వచ్చే ప్రతిభావంతులను నియమించుకుంటూ ఐటీ సేవలందిస్తోంది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.

## స్వల్పంగా పెరిగిన బంగారం ఫ్లాట్‌గా ముగిసిన వెండి



దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర స్వల్పంగా రూ.100 వృద్ధి చెంది రూ.82,100లకు పెరిగింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.100 వృద్ధితో రూ.81,700లకు చేరుకుంది. సోమవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,600 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర ఫ్లాట్‌గా రూ.93,000 వద్ద కొనసాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.426 వృద్ధితో రూ.78,970లకు చేరుకుంది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది స్పందిస్తూ 'ఎంసీఎక్స్‌లో తులం బంగారం ధర లాభ పడి రూ.79 వేలకు చేరుకుంది. మెక్సికో, కెనడాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన నేపథ్యంలో ఎంసీఎక్స్‌లో బంగారం ధర పెరిగింది' అని వ్యాఖ్యానించారు. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.188 (0.21 శాతం) పెరిగి రూ.91,630లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.20 డాలర్లు (0.66 శాతం) పెరిగి 2,730.50 అమెరికా డాలర్లకు చేరుకుంది. బులియన్ మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం మంగళవారం ట్రేడింగ్‌లో గతేడాది నవంబర్ ఆరో తేదీన జీవిత కాల గరిష్టాన్ని తాకి ప్రస్తుతం 2,725 డాలర్ల వద్ద నిలిచింది. తాజాగా సుంకాలు పెంచుతామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన అంతర్జాతీయంగా ట్రేడ్ వార్‌కు దారి తీస్తుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఈ ఏడాది రెండు సార్లు వడ్డీరేట్లను యూఎస్ ఫెడ్ రిజర్వ్ తగ్గిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవల పెరిగిన యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరలతో బులియన్ మార్కెట్ ధరల్లోనూ కరెక్షన్ నమోదవుతుందని తెలుస్తోంది. సిల్వర్ కామెక్స్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 31.10 డాలర్లు పలికింది. తాజాగా అమెరికాలో ఎటువంటి ఆర్థిక డేటా వెలువడలేదు. కానీ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విధానాల నిర్ణయాలపై వ్యాపారులు, ఇన్వెస్టర్లు దృష్టిని కేంద్రీకరించారని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. ట్రంప్ విధాన నిర్ణయాలను బట్టే బులియన్ మార్కెట్లో ఒడిదొడుకులు నెలకొంటాయని చెప్పారు.

# మార్కెట్‌కు ట్రంప్ సెగ

**మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు**

**భారీ నష్టాల్లో దేశీయ సూచీలు**

**సెన్సెక్స్ 1,235, నిఫ్టీ 320 పాయింట్లు డౌన్**



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలోనైతే 367.90 పాయింట్లు పతనమైంది.

### ఇదీ సంగతి..

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. మున్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

### మార్కెట్ విలువ డౌన్

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520. 34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 2 శాతం, స్మాల్‌క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

### నష్టాలకు ప్రధాన కారణాలు

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లలో

# రూ.7.52 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి..!




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు భారీగా విక్రయానికి దిగడంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో ఇన్వెస్టర్ల సంపద రూ.7.52లక్షల కోట్లు హరించుకుపోయింది. మంగళవారం బీఎస్ఈ ఇండెక్స్ సెనెక్స్ 1,235 పాయింట్లకు పైగా నష్టపోయింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7,52,520.34 కోట్లు పతనమై రూ.4,24,07,205.81 కోట్ల (4.90 లక్షల కోట్ల అమెరికా డాలర్ల)కు చేరుకుంది. బీఎస్ఈలోని 4,088 షేర్లలో 2,881 స్టాక్స్ పతనం అయ్యాయి. కేవలం 1,106 షేర్లు లాభ పడితే, 101 స్టాక్స్ యథాతథంగా ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెనెక్స్ 1,235.08 పాయింట్లు (1.60 శాతం) నష్టంతో 75,838.36 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,431.57 పాయింట్లు నష్టపోయి 75,641.87 పాయింట్ల కనిష్ట స్థాయికి పడిపోగా, తిరిగి 77,337.36 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. "దేశీయ స్టాక్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ సాగినా నష్టాలతోనే ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించే సుంకాలపై అనిశ్చితితో విదేశీ ఇన్వెస్ట్మెంట్ సంస్థలు, ఇన్వెస్టర్లు షేర్ల అమ్మకానికి దిగారు. దీనికి తోడు దేశీయ కార్పొరేట్ సంస్థల తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు నిరాశ పరిచాయని స్టోక్‌బాక్స్ సీనియర్ టెక్నికల్ అనలిస్ట్ అమేయ రణదివే చెప్పారు. తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉంటడంతో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జోమాటో షేర్లు 10.92 శాతం పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ తదితర స్టాక్స్ భారీగా నష్టపోయాయి. కేవలం అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు మాత్రమే లాభ పడ్డాయి. బ్రాడర్ మార్కెట్‌లో బీఎస్ఈ మిడ్ క్యాప్ రెండుశాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో రియాల్టీ 4.22 శాతం నష్టపోగా, తర్వాతి స్థానాల్లో కన్జూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, కన్జూమర్ డిస్క్రిషనరీ 2.90 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికమ్యూనికేషన్స్ 2.52 శాతం, యుటిలిటీస్ 2.35 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలోని 13 సెక్టార్లు నష్టాలతోనే ముగిశాయి. రియాల్టీ, కన్జూమర్ డ్యూరబుల్ సెక్టార్లు అధిక ఒత్తిడికి గురయ్యాయి. ఇదిలా ఉంటే మంగళవారం కల్లా విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.5,920 కోట్ల విలువైన పెట్టుబడులు ఉపసంహరించారు.

# నా మొదటి సంపాదన రూ.10,000



ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ తన వ్యాపార, పారిశ్రామిక ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జీవిత అనుభవాలతోనే ఎవరికైనా వివేకం వస్తుందన్నారు. విజ్ఞానం మాత్రం బాగా చదివితేనే వస్తుందన్నారు. అహ్మదాబాద్‌లో అదానీ గ్రూప్ ఏర్పాటు చేసిన అదానీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ జీవిత సత్యాలు చెప్పారు. కాలేజీ మానేసి 16 ఏళ్ల వయసులో కేవలం రైలు టిక్కెట్‌కు సరిపడా డబ్బులతో ముంబై చేరిన తాను ఎన్ని కష్టాలు పడిందీ వివరించారు. చిన్న వయసులోనే బతుకుదెరువు కోసం ముంబై చేరడం, అక్కడ ఒక వజ్రాల ట్రేడింగ్ కంపెనీలో చేరి మూడేళ్లలోనే ఆ వ్యాపారంలోని మెళకువలు ఆకళింపు చేసుకుని వజ్రాల ట్రేడింగ్ కోసం సొంత బ్రోకరేజీ సంస్థను ఏర్పాటు చేసిన విధానాన్ని వివరించారు. ఈ బ్రోకరేజీ వ్యాపారంలో 1981లో 19 ఏళ్ల వయసులో తొలి ట్రేడింగ్‌లోనే రూ.10,000 కమీషన్ సంపాదించిన విషయాన్నీ ఆయన వెల్లడించారు. 'ఒక జపాన్ కొనుగోలుదారుడితో నేను జరిపిన మొదటి ట్రేడింగ్ నాకు ఇంకా గుర్తుంది. ఆ తొలి ట్రేడింగ్‌లోనే నాకు రూ.10,000 కమీషన్ లభించింది. అప్పుడు నా వయసు 19 సంవత్సరాలు. ఒక ఔత్సాహిక వ్యాపారవేత్తగా అది నా తొలి ప్రయాణం' అన్నారు. అంచెలంచెలుగా ఎదిగా: ఆ తరువాత అహ్మదాబాద్‌కు తిరిగి వచ్చి తన అన్న కొనుగోలు చేసిన ఒక చిన్న పీవీసీ ఫిల్మ్ ఫ్యాక్టరీ నడపడంలో సహాయ పడడం, 1988లో సొంతంగా అదానీ ఎక్స్‌పోర్ట్స్ పేరుతో కమోడిటీస్ ట్రేడింగ్ సంస్థను ఏర్పాటు చేసి, అంచెలంచెలుగా ఎలా వివిధ వ్యాపారాల్లో ఎదిగిందీ అదానీ విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎన్ని అపజయాలు, ఎదురుదెబ్బలు తగిలినా ఎదగాలనే లక్ష్యం నుంచి నీరుగారి పోవద్దని విద్యార్థులను కోరారు. జీవితంలో ఎదగాలని కలలు కనడం సంపన్నులకు మాత్రమే పరిమితమైన సొత్తు కాదన్నారు.

## భారత్ నుంచి బ్రిటన్ దోచుకున్న సొమ్ము రూ.5,607 లక్షల కోట్లు

**అందులో సగం 10 శాతం సంపన్నుల చేతుల్లోకే..**

**జూఅ డబ్బుతో లండన్ ఉపరితల భాగాన్ని**

**50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయొచ్చు..**




శతాబ్దకాలానికి పైగా భారత్‌ను పాలించిన బ్రిటన్ మన దేశ సంపదను భారీగా కొల్లగొట్టిన విషయం అందరికీ తెలిసిందే. భారత్ నుంచి బ్రిటన్ ఎంత మేర దోచుకుందనే విషయంపై ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ బయటపెట్టింది. 1765 నుంచి 1900 మధ్య కాలంలో జరిగిన వలస పాలనలో బ్రిటన్ మన దేశం నుంచి ప్రస్తుత విలువ ప్రకారం 64.82 లక్షల కోట్లు డాలర్లు (సుమారు రూ.5,607 లక్షల కోట్లు) దోచుకుందని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక అంచనా వేసింది. అందులో 52 శాతం.. అంటే 33.8 లక్షల కోట్ల డాలర్లు (రూ.2,924 లక్షల కోట్లు) 10 శాతం సంపన్నుల జేబుల్లోకే వెళ్లిందని నివేదిక పేర్కొంది. ఆ డబ్బుతో బ్రిటన్ రాజధాని లండన్ ఉపరితల భాగాన్ని 50 పౌండ్ల నోట్లతో నాలుగు సార్లు కప్పేయవచ్చని అంటోంది. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని చాలావరకు కుబేర కుటుంబాల సంపద వలసపాలన సమయంలో ఆర్జించిందేనని రిపోర్టు పేర్కొంది. 1750లో ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో దాదాపు 25 శాతం వాటా భారత ఉపఖండానిదేనని, 1900 నాటికది 2 శాతానికి పడిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com